మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :188 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 10-10-2026 పేజీలు 15 వేల 5/-

ఎల్‌నినోపై సీఎం ఫోకస్

12న మంత్రులతో ప్రత్యేక సమావేశం

ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చ

ఇప్పటికే కేంద్రాన్ని రూ.20 వేల కోట్ల..

సాయం కోరిన రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్, అక్టోబరు 9: మీడియా టుడే

రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కరువు ఛాయలు, చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. దీనిపై ఈ నెల 12న మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై వారితో చర్చించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్తు డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనూ వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించడంతోపాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం ద్వారా విజ్ఞప్తి చేసింది. రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరింది. మంత్రులతో నిర్వహించే సమావేశంలో వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు, సూచనలపై చర్చించే అవకాశముంది.

ఢిల్లీ దిగ్బంధం

సీజేపీ ఆందోళన నేపథ్యంలో అడుగడుగునా ఆంక్షలు

జంతర్‌మంతర్ పరిసరాల్లో జనం గుమిగూడటంపై నిషేధం

చుట్టూ 4 కిలోమీటర్ల పరిధిలో ఇంటర్నెట్ నిలిపివేత

57 మెట్రోస్టేషన్ల మూత.. ఢిల్లీకి వచ్చి, వెళ్లే 245 రైళ్లు రద్దు

35వేల మంది పోలీసు, పారామిలటరీ బలగాల మోహరింపు

ముఖ గుర్తింపు వ్యవస్థలు, డ్రోన్లతో నిఘా

శుక్రవారం రాత్రి నుంచే ఢిల్లీ శివార్లలో తనిఖీలు

వాహనాలు ఇవ్వవద్దని ట్రావెల్స్ సంస్థలకు ఆదేశాలు



న్యూఢిల్లీ, అక్టోబరు 9: మీడియా టుడే

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) తలపెట్టిన ఆందోళనతో ఢిల్లీలో తీవ్ర ఉద్విగ్న పరిస్థితి నెలకొంది. ఇటు సీజేపీ ఆందోళన, అటు ప్రతిపక్ష ఇండి కూటమి నిరసనల నేపథ్యంలో.. పోలీసు యంత్రాంగం నగరంలో కీలక ప్రాంతాలను దిగ్బంధించింది. బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలపై ఆంక్షలు విధించింది. 35వేల మందికిపైగా పోలీసు, సాయుధ బలగాలు, ప్రత్యేక మహిళా బలగాలతో భద్రతా వలయాన్ని సిద్ధం చేసింది. 57మెట్రోస్టేషన్లను మూసివేసింది. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కీలక రైల్వేస్టేషన్లకు దూరప్రాంతాల నుంచి వచ్చే రైళ్లను రద్దు చేసింది. జంతర్‌మంతర్ పరిసర ప్రాంతాల్లో జనం గుమిగూడకుండా నిషేధం విధించింది. 4కిలోమీటర్ల పరిధిలో ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే నిరసనకారులను అడ్డుకుని, నిర్బంధించేందుకు శుక్రవారం రాత్రి నుంచే ఢిల్లీ శివార్లలో ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టింది. మరోవైపు తాము శాంతియుతంగా నిరసన తెలిపి తీరుతామని సీజేపీ ప్రకటించింది. మెట్రోస్టేషన్ల మూసివేత, దిగ్బంధం సరికాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసినా కూడా.. ప్రభుత్వం వెనక్కి తగ్గకపోవడం గమనార్హం.శనివారం జంతర్‌మంతర్ వద్ద తలపెట్టిన నిరసన ప్రదర్శనకు ఢిల్లీ పోలీసులు శుక్రవారం అనుమతి నిరాకరించారు. పది రోజుల ముందే నోటీసు ఇవ్వాల్సి ఉండగా, ఆలస్యంగా ఇచ్చారని, దీనితో సీజేపీ కో-కన్వీనర్ సౌరవ్‌దాస్ సమర్పించిన దరఖాస్తును తిరస్కరిస్తు న్నామని ప్రకటించారు. గత నిరసన ప్రదర్శనల్లో చట్టబద్ధమైన ఆదేశాలను ఉల్లంఘించిన నేపథ్యంలో అనుమతి ఇవ్వడం కష్టమని కూడా పేర్కొన్నారు.

నవనీతం పిళ్లైకు శాంతి నోబెల్

అంతర్జాతీయ చట్టాల పరిధి పెంచి బాధితుల స్వరమైన నవనీతం

తల్లిదండ్రులు నారాయణసామి నాయుడు, శాంతమ్మ నాయుడు

బ్రిటిషర్ల హయాంలో వారి కుటుంబం దక్షిణాఫ్రికాకు వలస

జాతి వివక్ష వాతావరణంలో పెరిగిన నవీ.. అవమానాల మధ్యనే ఉన్నత విద్య

రువాండా, శ్రీలంక, గాజాలకు వెళ్లిన మిషన్లకు నేతృత్వం

ప్రపంచ న్యాయ సూత్రాలకు వన్నె తెచ్చారు.. కొనియాడిన నార్వే నోబెల్ కమిటీ



ఓస్లో, అక్టోబరు 9: మీడియా టుడే

భారతీయ మూలాలు కలిగిన దక్షిణాఫ్రికాకు చెందిన న్యాయ కోవిదురాలు నవనీతం పిళ్లైను (నవీ పిళ్లై) ప్రతిష్ఠాత్మక శాంతి నోబెల్ వరించింది. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రచారం, పరిరక్షణకు అందించిన విశేష సేవలకుగాను 2026 సంవత్సరానికి ఆమెను ఈ అవార్డుకు నార్వే నోబెల్ కమిటీ ఎంపిక చేసింది. అప్పటివరకు దేశాలకే పరిమితమైన జాతుల హననం, మహిళలపై లైంగిక హింసకు సంబంధించిన అంశాలపై అంతర్జాతీయ చట్టాలు దృష్టి పెట్టి, వాటికి ఒక రూపం ఇవ్వడంలోఆమె కృషిని కమిటీ శ్లాఘించింది. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలిగా, ఇంటర్నేషనల్ కోర్టు ఆఫ్ జస్టిస్ (రువాండా) న్యాయమూర్తి హోదాలో మానవ హక్కుల భావన విస్తరణకు, శాంతి సాధనకు తోడ్పాటు అందించారని తెలిపింది. హింస, యుద్ధాలకు బాధితులైన వారి పక్షాన, అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు కట్టుబడి నవీ పిళ్లై పనిచేశారని పేర్కొంది. శాంతి ప్రపంచం చట్టాలు సరిగ్గా పనిచేసినప్పుడే సాధ్యమని ఆమె బలంగా నమ్మారని నోబెల్ కమిటీ కొనియాడింది. నవీ పిళ్లై 1941 సెప్టెంబరు 23న దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో జన్మించారు. తల్లిదండ్రులు నారాయణసామి నాయుడు, శాంతమ్మ. నవీ జన్మించడానికి ముందే ఆమె తాతయ్య నిర్బంధ కూలీగా తమిళనాడు నుంచి దక్షిణాఫ్రికాకు వలస వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. తండ్రి బస్ డ్రైవరు సహా అనేక వృత్తులు చేశారు. దారిద్ర్యం, వర్ణ వివక్ష వాతావరణంలో నవీ పిళ్లై పెరిగి పెద్దయ్యారు. ఆమెతో కలిపి మొత్తం 8మంది పిల్లల పోషణ ఆ పేద కుటుంబానికి కష్టంగా ఉండేది. కానీ, నవీ కష్టపడి చదివి నల్ల జాతికి చెందిన తొలి న్యాయవాదిగా ఎదిగారు. హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి లా పట్టా తీసుకుని దక్షిణాఫ్రికాలో అడుగుపెట్టిన ఆమెకు అడుగడుగునా అవమానాలు ఎదురయ్యాయి. వాటన్నింటినీ తట్టుకుంటూ, నాతల్ ప్రావిన్స్‌లో న్యాయవాదిగా 1967లో వృత్తి జీవితం ప్రారంభించారు. జాతి వివక్షకు వ్యతిరేకంగా దక్షిణాఫ్రికాలో జరుగుతున్న పోరాటాలకు న్యాయ గొంతుకగా మారారు. న్యాయవాదిని పెట్టుకునే హక్కు ఆమె చేసిన పోరాటం వల్లే అక్కడి రాజకీయ ఖైదీలకు లభించింది. జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నవారి కేసులను ఆమె వాదించారు. జాతీయ మహిళా సంకీర్ణ సమితి సభ్యురాలిగా, వివక్షను నిషేధిస్తూ, రాజ్యాంగంలో కొత్తగా సమానత్వ నిబంధనను పొందుపరచడంలో కీలక పాత్ర పోషించారు.

34 శాతం కన్నా ఎక్కువే ఇస్తాం..

స్థానిక ఎన్నికల్లో పార్టీ తరఫున బీసీలకు సీట్లు

ఒంగోలు, అక్టోబరు 9: మీడియా టుడే

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం కన్నా అధికంగానే సీట్లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వారందరినీ గెలిపించుకుని తీరుతామని ఉద్ఘాటించారు. గొడ్డలి పార్టీ కోర్టుకు వెళ్లి అడ్డుకున్నా సరే బీసీల ప్రాతినిధ్యం పెంచేందుకు టీడీపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని జరుగుమల్లి మండలం నర్సింగోలు గ్రామంలో మీభూమి-మీహక్కు కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన రైతులు, మహిళలు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తాజా తీర్పుపై సభలో చంద్రబాబు స్పందించారు. సామాజికంగా, ఆర్థికంగా బీసీలను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. ఎన్టీఆర్ పాలనలో బీసీలకు 24 శాతం రిజర్వేషన్లు ఇస్తే, తాను వచ్చాక 34 శాతం చేశానని, గత వైసీపీ ప్రభుత్వం దానిని 24 శాతానికి తగ్గించిందని విమర్శించారు. వైసీపీ నిర్వాకంతో 16,800 పదవులు బీసీలు కోల్పోయారన్నారు. తిరిగి కూటమి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లను నిర్ణయిస్తే, దానిని వ్యతిరేకిస్తూ గొడ్డలి పార్టీ వాళ్లు కోర్టుకు వెళ్లారని అన్నారు. తొలి నుంచి గొడ్డలి పార్టీకి బీసీలంటే వ్యతిరేకత, చిన్నచూపే ఉందని విమర్శించారు. హైకోర్టు, సుప్రీంకోర్టు 34 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చాయని, అయితే అంతకన్నా అధికంగానే పార్టీ పరంగా బీసీలకు సీట్లుఇచ్చి గెలిపిస్తామని చెప్పారు. స్థానిక ఎన్నికలంటే గొడ్డలి పార్టీకి వెన్నులో వణుకు పుడుతోందని, ఎన్నికల్లో ఓటమి చెందాక గ్రామాల్లో వారి కార్యకర్తలు బయటకురారని భయపడుతూ ఎలాగోలా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 'సర్'ను ఒకవైపు వ్యతిరేకిస్తూ మరోవైపు అది పూర్తయ్యాక ఎన్నికలు పెట్టాలని కోర్టుకు వెళ్లి రెండు నాల్కల ధోరణి ప్రదర్శించారని చంద్రబాబు విమర్శించారు.



స్థానిక ఎన్నికల్లోనూ ఆశీర్వదించండి:

నీటి సౌకర్యంతో అభివృద్ధి సాధ్యమన్న చంద్రబాబు.. పట్టిసీమతో కృష్ణా డెల్టాకు గోదావరి నీరు తీసుకురావడం వల్ల శ్రీశైలం నుంచి వెలిగొండకు నీరివ్వగలిగామని వివరించారు. గోదావరి-కావేరి అనుసంధానర చేస్తే ఐదు రాష్ట్రాలు, ఐదు జీవనదులు అనుసంధానమై అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. ప్రధాని మోదీతోనూ ఈ విషయంపై చర్చించానని చెప్పారు. వెలిగొండ రెండోదశను కూడా రెండేళ్లలో పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు, సంపద వృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న మంచి ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. 'మంచి పని చేసేవారిని గుర్తిస్తే మంచి జరుగుతుంది. ఓసారి గత వైసీపీ పాలనను గుర్తుచేసుకోండి. అప్పట్లో ఎవరి మొహంలో నవ్వు అన్నది లేదు. ఇంట్లో, బయట కూడా భద్రత లేదు. ఎటుచూసిన విధ్వంసమే సాగింది. అలాంటి పరిస్థితి మళ్లీ రాష్ట్రానికి రాకూడదు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి అపూర్వ విజయం అందించినట్లు స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు ఆశీర్వదించండి' అని కోరారు.'గత ప్రభుత్వ హయాంలో ఎటుచూసినా భూవివాదాలు, ఆక్రమణలు, దందాలు సాగాయి. రీసర్వే పేరుతో అస్తవ్యస్తం చేశారు. రైతుల భూములపై నాయకుడి ఫొటో వేసుకొని పాసుపుస్తకాలు ఇచ్చారు. పొలంలో సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకొని రైతులకు అభద్రత కలిగేలా చేశారు. గిట్టనివారివి, తమకు డబ్బులివ్వనివారికి చెందిన భూములను 22(ఏ)లో పెట్టించి వేధించారు.

జెన్ జీకి భయపడి ఢిల్లీలో ఎమర్జెన్సీ: సీజేపీ



న్యూఢిల్లీ, అక్టోబరు 9:

జెన్ జీ యువతకు భయపడి కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ఎమర్జెన్సీ విధించిందని సీజేపీ నేతలు సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్ అషుతోష్ రాణా ప్రకటించారు. దేశంలో ప్రజాస్వా మ్యాన్ని కాపాడేందుకు పోరాడుతున్నామని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. ఢిల్లీ ఏమైనా మోదీ, అమిత్ షాల జాగీరా అని ప్రశ్నించారు. పోలీసులు ఎక్కడ అడ్డుకుంటే అక్కడే నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. రైళ్లను రద్దు చేయడం, మెట్రోస్టేషన్లను మూసేయడం హాస్యాస్పదమని అభిజీత్ దీప్కే అన్నారు. యువతను చూసి అంతగా భయంగా ఉంటే ఈ దేశం మొత్తాన్ని మూసేయండి అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు శుక్రవారం అర్ధరాత్రి 'ఎక్స్'లో ఒక వీడియో విడుదల చేశారు. అరెస్టులకు భయపడబోమని, ఏం జరిగినా చరిత్ర సృష్టిస్తామని సీజేపీ నేత ఆశుతోష్ పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సీజేపీ కార్యకర్తలను మద్దతుదారులను నిర్బంధిస్తున్నారని.. దేశంలో ఎమర్జెన్సీ విధించారని సౌరవ్‌దాస్ ఆరోపించారు.

అనుకూలంగా ఉంటే ప్రజాస్వామ్యం.. లేకపోతే దుష్ప్రచారమా?

రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేందుకు కుట్రలు: కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, అక్టోబరు 9 : మీడియా టుడే

రాహుల్ గాంధీ వ్యవహారశైలిలో విచిత్రమైన, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజ్యాంగ సంస్థలు, ప్రభుత్వ వ్యవస్థలు కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరించినప్పుడు అవి ప్రజాస్వామ్య బద్ధమైనవని ప్రశంసించడం.. ఆ పార్టీకి ప్రజల్లో వ్యతిరేకత వచ్చినపుడు అవే సంస్థలకు విశ్వసనీయత లేదని ఆరోపించడం రాహుల్‌గాంధీకి అలవాటుగా మారిందన్నారు. తమ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించడం లేదనే కారణంతో.. ఎన్నికల సంఘాన్ని, కాగ్‌ను, న్యాయవ్యవస్థ, పార్లమెంట్‌ల విశ్వసనీయతను దెబ్బతీసేలా దుష్ప్రచారం చేయడం కాంగ్రెస్ దివాళాకోరుతనమేనని శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ చేస్తున్న ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమేనని అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను పదేపదే అనేక ఎన్నికల్లో తిరస్కరిస్తుంటే అది ఎన్నికల సంఘం తప్పు కాదన్నారు.



సుప్రీంకోర్టు తీర్పులు తమకు అనుకూలంగా లేనప్పుడు వాటిని తప్పుపట్టడం, అత్యున్నత న్యాయస్థానం విశ్వసనీయతను ప్రశ్నించడం కూడా ఆ పార్టీకి అలవాటైందని ఆరోపించారు. అనుకూల రాజకీయ కథనాలను ప్రచారం చేసుకునేందుకు అంతర్జాతీయ వేదికలను, విదేశీ మీడియాను వాడుకునేందుకు సైతం రాహుల్ వెనుకాడలేదన్నారు. దేశవ్యాప్తంగా 6 స్థానాల్లో ఉప ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌కు సున్నా సీట్లు వచ్చాయని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ రాద్ధాంత రాజకీయాలను ప్రజలు తిరస్కరించారన్నారు. భారత్‌లో 'ఓట్ చోరీ' లేదని, 'ఓట్ దూరీ' మాత్రమే ఉందని విమర్శించారు.

కేరళం మాజీ సీఎం విజయన్‌పై ఎఫ్ఐఆర్




కొచ్చి, అక్టోబరు 9: మీడియా టుడే

కేరళం మాజీ సీఎం విజయన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) లంచం ఆరోపణల కేసులో విజయన్‌తో పాటు ఆయన కుమార్తె వీణ టి, ఆమె భర్త, ప్రస్తుత సీపీఎం ఎమ్మెల్యే పి.ఎ. మహమ్మద్ రియాస్‌పై అనినీతి నిరోధక చట్టం కింద తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని విజిలెన్స్ విభాగాన్ని ఆ రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. ఐటీ కన్సల్టెన్సీ సేవల ముసుగులో సీఎంఆర్ఎల్ నుంచి వీణా విజయన్‌కు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ సంస్థకు రూ.2.78 కోట్ల అక్రమ చెల్లింపులు జరిగినట్టు ఆరోపిస్తూ ఈడీ సమర్పించిన నివేదికలో స్పష్టమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో తదుపరి ప్రాథమిక విచారణ అనవసరమని ధర్మాసనం తేల్చిచెప్పింది.

ట్యాంక్‌బండ్‌పై బర్త్‌డే సెలబ్రేషన్స్, కేక్ కటింగ్స్ వద్దు!

అర్ధరాత్రి రోడ్లపైకొచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు - హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఐపిఎస్



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 09:

ట్యాంక్‌బండ్‌తో పాటు నగరం లోని ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి వేళల్లో పుట్టినరోజు వేడుకలు, కేక్ కటిం గ్‌లు చేయవద్దని నగర ప్రజలకు, ముఖ్యంగా యువతకు, తల్లిద ండ్రులకు విజ్ఞప్తి చేసిన హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ వి. సజ్జనార్ ఐపీఎస్.సంతోషంగా జరుపుకోవాల్సిన పుట్టినరోజు వేడుకలు క్షణికావేశం, నిర్లక్ష్యం వల్ల కుటుంబాలకు తీరని శోకాన్ని మిగులుస్తుండటం బాధాకరం అని సజ్జనార్ అన్నారు .రెండు రోజుల క్రితం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల చిన్నారి పుట్టినరోజు నాడే ఆ పాపతో పాటు కుటుంబసభ్యుడు దుర్మరణం చెందడం ఎంతో కలిచివేసింది అని అన్నారు .ప్రమాదం జరిగిన వెంటనే మా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ ప్రాణాలు నిలపలేకపోయాం .భవిష్యత్తులోఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట ముందస్తు చర్యలు చేపట్టేందుకు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ట్యాంక్ బండ్ పై ప్రమాద స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అక్కడ జరుగుతున్న ప్రమాదాలపై వివిధ ప్రభుత్వ విభాగాలలో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించాం.పుట్టినరోజు అనేది కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత వేడుక అని, దానిని ఇళ్ల వద్ద లేదా ఏదైనా సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే జరుపుకోవాలని స్పష్టం చేస్తున్నాం.అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై జనసంచారం ఉండకపోవడంతో వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకొస్తుంటాయి. అలాంటి సమయంలో చిన్నఎ ³ల్లలను వెంటేసుకుని నడిరోడ్డుపైకి రావడం ఎంతమాత్రం వివేకం కాదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.అసలు ట్యాంక్‌బండ్‌పై ఇలాంటి వేడుకలు నిర్వహించడం నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధం. గతంలోనే జీహెచ్ఎంసీ దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.మా పోలీసులు నిరంతరం పహారా కాస్తూ అక్కడికి వచ్చేవారిని పంపిస్తున్నప్పటికీ, అర్ధరాత్రి పూట మళ్లీ వచ్చి వేడుకలు చేసుకోవడం వల్లే ఇలాంటి విషాదాలు పునరావృతమవుతున్నాయి.కేవలం క్షణికానందం కోసం చేసే పొరపాట్ల వల్ల అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకోవద్దు. ఇకపై ఎవరూ కూడా అర్ధరాత్రి వేళల్లో ట్యాంక్‌బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల వద్దకు వచ్చి సంబరాలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించని అధికారులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ఫిర్యాదు చేసిన మహమ్మద్ షహాబుద్దీన్, కరీంనగర్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 09:



ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించకుండా, నిర్దిష్ట గడువు దాటినా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచుతున్న రాష్ట్ర, ప్రాంతీయ, జిల్లా, మండల స్థాయి అధికారులపై సమీక్ష నిర్వహించి, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి, బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి మరియు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఐఏఎస్ కు కరీంనగర్ కు చెందిన మహమ్మద్ షహాబుద్దీన్ ఫిర్యాదు సమర్పించడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు Prajavani -- A Platform for Every Citizenµs Voice అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది. జీ.ఓ.ఎమ్ఎస్.నెంబర్ .3, తేదీ 30.04.2026 లోని అంశం 2.4 ప్రకారం, అందిన ఫిర్యాదులను 30 రోజులలోపు పరిష్కరించి, ఆన్‌లైన్‌లో యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (యూ=) అప్‌లోడ్ చేయాలి లేదా అవసరమైన సందర్భంలో ఇంటీరిమ్ రిప్లై నమోదు చేయాలి. అయితే, ఈ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, క్రింది ప్రజావాణి ఫిర్యాదులు నిర్దిష్ట గడువు దాటినా సంబంధిత అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు ప్రజావాణి పోర్టల్‌లో కనిపిస్తున్నాయి.

పెండింగ్‌లో ఉన్న కొన్ని ప్రజావాణి ఫిర్యాదులు

(1): ఫిర్యాదు నం. +MUNI28082600002 తేదీ: 28.08.2026. రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదు 40 రోజులకు పైగా గడిచినా Municipal Administration & Urban Development Department వద్ద పెండింగ్‌లో ఉంది.(2): ఫిర్యాదు నం. GMUNI28082600005 --- తేదీ: 28.08.2026. రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదు 40 రోజులకు పైగా గడిచినా RDMA, Warangal వద్ద పెండింగ్‌లో ఉంది.(3): ఫిర్యాదు నం. +MUNI28082600006 --- తేదీ: 28.08.2026. రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదు 40 రోజులకు పైగా గడిచినా Municipal Administration & Urban Development Department వద్ద పెండింగ్‌లో ఉంది.(4): ఫిర్యాదు నం. DKARM17082600438 --- తేదీ: 17.08.2026. మండల స్థాయి ప్రజావాణి ఫిర్యాదు 50 రోజులకు పైగా గడిచినా Mandal Panchayat Officer, Karimnagar Rural e<ŠÝ ™|+&□+>´ýË ఉంది.

కావున, ముఖ్యమంత్రి ని వినమ్రంగా కోరేది ఏమనగా:


పై నాలుగు ఫిర్యాదులతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా నిర్దిష్ట 30 రోజుల గడువు దాటినా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులన్నింటిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలి. సంబంధిత శాఖలు, ప్రాంతీయ కార్యాలయాలు, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల వారీగా పెండింగ్ ఫిర్యాదుల వివరాలను సేకరించి, వాటి పరిష్కార స్థితిని పరిశీలించాలి. ప్రతి ఫిర్యాదును పరిశీలించి, తగిన చర్యలు తీసుకొని, +.వీ.వీ.శీ.3లో నిర్దేశించిన విధానానికి అనుగుణంగా Action Taken Report లేదా అవసరమైన Interim Replyను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయించేలా ఆదేశించాలి. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యానికి బాధ్యులైన అధికారుల నుంచి వివరణ కోరించి, నిర్లక్ష్యం నిర్ధారణ అయిన పక్షంలో నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ప్రజావాణి ఫిర్యాదులు నిర్దిష్ట గడువులో పరిష్కారమయ్యేలా నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేసి, పెండింగ్ ఫిర్యాదులపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలి.ప్రజలకు సకాలంలో న్యాయం అందేలా ఈ విషయంపై తక్షణ చర్యలు తీసుకొని, తీసుకున్న చర్యల వివరాలను తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అని మహమ్మద్ షహాబుద్దీన్ తెలిపారు.శ్రీమతి గద్వాల విజయ లక్ష్మి, వైస్ చైర్మన్, తెలంగాణ ప్లానింగ్ బోర్డు మరియు ఇంచార్జీ ప్రజావాణి,నోడల్ ఆఫీసర్, తెలంగాణ ప్రజావాణి కార్యక్రమం కార్యాలయ అధికారులకు మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ టు గవర్నమెంట్, హీూఉఖణ, తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ కార్యాలయ అధికారులకు మరియు RDMA, Warangal అధికారులకు కాపీలు జతపరచడం జరిగింది అని షహాబుద్దీన్ తెలిపారు.

కెపాసిటర్ బ్యాంకులతో వోల్టేజ్ మెరుగుదల, విద్యుత్ నష్టాల తగ్గింపు

అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు అవసరాన్ని తగ్గిస్తున్న కెపాసిటర్ బ్యాంకులు

టీజీఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెల్లడి

ములుగు జిల్లా అక్టోబర్09(మీడియా టుడే)



విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడంతో పాటు వోల్టేజ్ స్థాయిలను నియంత్రించేందుకు 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో 2 ఎంవీఏఆర్, 1 ఎంవీఏఆర్ కెపాసిటర్ బ్యాంకులతో పాటు 11 కేవీ ఫీడర్ల వద్ద కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి తెలిపారు. ఇప్పటి వరకు క్షేత్ర స్థాయిలో 2 ఎంవీఏఆర్ 21 చీశం, 1 ఎంవీఏఆర్ 21చీశం కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ీడర్లపై ఇండక్టివ్ లోడ్ అధికంగా ఉండటం వల్ల పవర్ ఫ్యాక్టర్ తగ్గే అవకాశం ఉంటుందని, కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటు ద్వారా పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడటంతో పాటు విద్యుత్ ప్రవాహంలో నష్టాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని ఎస్ఈ తెలిపారు. కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటుతో స్థిరమైన వోల్టేజ్‌తో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు సాంకేతిక విద్యుత్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కెపాసిటర్ బ్యాంకుల ద్వారా పవర్ ట్రాన్స్‌ఫార్మర్లపై పడే భారం తగ్గి, వాటి సామర్థ్యాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.దీంతో అనేక ప్రాంతాల్లో పెరుగుతున్న లోడ్‌కు అనుగుణంగా వెంటనే అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని తగ్గించవచ్చనిఎస్ఈ తెలిపారు.ముఖ్యంగా ఫీడర్ చివరి ప్రాంతాల్లో వోల్టేజ్ ప్రొఫైల్ మెరుగుపడటంతో వినియోగదారులకు మరింత స్థిరమైన వోల్టేజ్ అందుతుందని వివరిం చారు. దీని ద్వారా విద్యుత్ పరికరాల పనితీరు మెరుగుపడటంతో పాటు సరఫరా నాణ్యత కూడా పెరుగుతుందని తెలిపారు.ఫీడర్లపై లోడ్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో కెపాసిటర్ బ్యాంకులు, వోల్టేజ్ బూస్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా వోల్టేజ్ సమస్యలను తగ్గించి వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఈ తెలిపారు.

కూలీలందరికీతక్షణమేఉపాధి హామీపనులనుకల్పించాలి

వ్యవసాయకార్మికసంఘం ఖమ్మంజిల్లాఉపాధ్యక్షుడు - కేవీ రామిరెడ్డి డిమాండ్



నేలకొండపల్లి అక్టోబర్9 మీడియా టుడే ప్రతినిధి

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కూలీలందరికీ ప్రభుత్వం తక్షణమే ఉపాధి హామీ పనులు కల్పించి ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రామిరెడ్డి డిమాండ్ చేశారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా కేవీ రామిరెడ్డి మాట్లాడుతూ, ఎలినినో ప్రభావంతో వర్షాలు సకాలంలో సరిపడా కురవక అతి తక్కువ విస్తీర్ణంలో రైతులు వరి, పత్తి, మిరప, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేశారన్నారు. తక్కువ సాగు విస్తీర్ణం వలన కూలీలకు అవసరమైన కూలి పనులు సరిపడా లేక కుటుంబం గడవక కూలీలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. అరకొరగా వేసిన ప్రత్తి పంట కూడా చీడపీడలతో దిగుబడులు పూర్తిగా తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అరకొరగా వేసిన పత్తి తీత పనులు మరో వారం రోజుల్లో పూర్తయితే కూలీలకు వ్యవసాయ కూలి పనులు లేక ఇతర పనుల కోసం సుదూర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసర ధరల భారం, పిల్లల చదువులు వంటి సమస్యలతో అవస్థలు పడుతున్న కూలీలకు పనులు లేకపోతే కుటుంబ పోషణ భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి పనులు లేక అవస్థలు పడుతున్న కూలీలందరికీ ఏడాదికి 200 రోజులపాటు ఉపాధి హామీ పనులు కల్పించి రోజువారి కూలి 600 రూపాయలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేక అవస్థలు పడుతున్న కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.గతంలో చేసిన పనులకు పెండింగ్ లో ఉన్న బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, కొత్త కుటుంబాలకు ఉపాధి హామీ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రెండు లక్షల కోట్ల రూపాయలు ప్రత్యేక గ్రాంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి నరసింహారావు, పెదపాక మల్లేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి రచ్చ నరసింహారావు, సిఐటియు మండల కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు, నాయకులు షేక్ మైమద్, కాలువ కోటేశ్వరరావు, గాదె వెంకటేశ్వరరావు, మందడపు మురళి, డి నాగేశ్వరరావు, మల్లికార్జున, పెద్దిరాజు నరసయ్య, వాసంశెట్టి నరసయ్య, బషీరుద్దీన్, కొత్తూరు వెంకటాచారి, మల్లికార్జున్, లక్ష్మధి, జి మధు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో చేనేత కార్మికులను ఆదుకునేందుకు అన్ని విధాలుగా సహకరిస్తాం

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 9

అమరచింతలోని హ్యాండ్లూమ్ వీవర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ సందర్శించి చేనేత మగ్గంపై స్వయంగా చీర నేసిన జిల్లా కలెక్టర్ జిల్లాలో చేనేత రంగ అభివృద్ధికి, చేనేత కార్మికుల సంక్షేమానికి అన్ని విధాలుగా సహకరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని చేనేత హ్యాండ్లూమ్ వీవర్స్ ప్రొడ్యూసర్ కంపెనీని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ చీరలు తయారు చేసే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం మగ్గంపై కూర్చొని చీర నేసే విధానాన్ని ప్రయత్నించి చూశారు. అక్కడి చేనేత కార్మికులతో మాట్లాడి చీరల తయారీ ప్రక్రియ, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాల గురించి తెలుసుకున్నారు. అమరచింత చీరల ప్రత్యేకతను, చేనేత రంగానికి సంబంధించిన ఇతర వివరాలను పరిశ్రమల శాఖ అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చేనేత కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణాలు పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించి, సులభంగా రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, చేనేత యూనిట్‌లో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. చేనేత కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణాలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేస్తామని పేర్కొన్నారు. అమరచింత చేనేత ప్రొడ్యూసర్ కంపెనీ యూనిట్‌లో ఎండ వేడిమి నుంచి కార్మికులకు ఉపశమనం కల్పించేందుకు సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసే దిశగా అవకాశాలను పరిగణలోకి తీసుకోవాలని పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. చేనేత రంగాన్ని ప్రోత్సహిస్తూ, కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. చేనేత శాఖ ఏడి ఇందిర, ఇక్కడ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోగినేనిపుండరీకాక్షయ్యమృతికినివాళు

లర్పించినకాంగ్రెస్.పార్టీమహిళానాయకురాలుశ్రీలత

నేలకొండపల్లిటిడిపిసీనియర్



నాయకుడుగోగినేనిసీతారాంబాబుతండ్రిగోగినేనిపుండరీకాక్షయ్య వృద్ధాప్యంతో గురువారం మృతి చెందారు.ఆయన మృతదేహన్ని నేలకొండపల్లి కాంగ్రెస్.పార్టీమహిళానాయకురాలు పసుపులేటి శ్రీలత. ఉపసర్పంచ్ మద్దనేని మహేష్, వార్డు మెంబర్ లు కొడిరెక్క వినోద్,తోట వాసు.కాసాని వెంకటమ్మ.మన్నె నరేష్.కూరాకుల నాగేశ్వరరావు.చిట్టెంశేట్టి రాంబాబు. నాగరాజు ,వాకావె ంకటేశ్వర్లు. భౌతికకాయాన్ని సందర్శించి పుండరీకాక్షయ్య పార్థివ దేహానికి నివాళుల అర్పించారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నేలకొండపల్లిలోఆర్య వైశ్య సంఘనాయకుడుపెరుమల్ల పుల్లయ్య మృతి


నివాళులర్పించినరాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రీ పోతుల అంజని



నేలకొండపల్లి అక్టోబర్ 9 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లి పట్టణానికి చెందిన తిరుమల పుల్లయ్య మృతిచెందారు. ఆయనభౌతిక కాయాన్నితెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు దోసపాటి చంద్ర శేఖర్,యువజనకాంగ్రెస్ మండలనా యకుడు కాసాని సీతారాములు సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతినితెలియజేశారు.

రామాలయం కమిటీ చైర్మన్‌గా ధన్నపునేని కిరణ్‌కుమార్



ములుగు జిల్లా ఏటూరునాగారం అక్టోబర్09(మీడియా టుడే)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా ధన్నపునేని కిరణ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక రామాలయంలో మాజీ చైర్మన్ అలువాల శ్రీనివాస్ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా పెండ్యాల సంతోష్, బాల్య ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా తాడూరి దీనబాంధవస్వామి, కోశాధికారిగా కత్తెర శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శులుగా వెలకంటి శ్రీనివాస్, దాసరి కృష్ణ, సిసింద్రి, బాల్య రాజేష్ బాధ్యతలు చేపట్టనున్నారు. కార్యనిర్వాహక కార్యదర్శులుగా బాలోజు బ్రహ్మం, చిత్తుబొత్తుల సదానందం ఎన్నికయ్యారు.గౌరవ సలహాదారులుగా పర్వతాల లాలయ్య, ఇర్రవర్ల వెంకన్న, చిప్ప అశోక్, ఎగ్గడి వెంకటేశ్వర్లు, అలువాల శ్రీనివాస్, పెండ్యాల ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు.నూతన చైర్మన్‌గా ఎన్నికైన ధన్నపునేని కిరణ్‌కుమార్‌ను గ్రామస్తులు, భక్తులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వసతి గృహాల్లో విద్యార్థినుల ఆరోగ్యం, ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 9

పెబ్బేరు ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాల ఆవరణలోని బీసీ బాలికల వసతి గృహంలో బుధవారం రాత్రి విద్యార్థినులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం వసతి గృహాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, తాగునీరు, వసతి గృహంలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడానికి గల కారణాలపై సంబంధిత అధికారులు, విద్యార్థినులను విచారించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులు స్పందిస్తూ మొత్తం 22 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు, వారందరినీ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహంలో బుధవారం రాత్రి చికెన్ తో భోజనం చేసిన అనంతరం కొందరు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఈ ఘటనకు ఆహారం కలుషితం కావడం కారణమై ఉండవచ్చని తెలిపారు. అనారోగ్యానికి గురైన విద్యార్థినులకు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వసతి గృహంలో తాగునీటి శుద్ధి యంత్రానికి సంబంధించిన ఫిల్టర్‌ను వెంటనే మార్చించాలని, పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రతను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థినులకు భోజనం వడ్డించే ముందు సంబంధిత అధికారులు తప్పనిసరిగా ఆహారాన్ని రుచి చూసి, నాణ్యతపై పూర్తి నమ్మకం కలిగిన తర్వాతే వడ్డించాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాల్లో విద్యార్థినుల ఆరోగ్యం, ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు సురక్షితమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ అధికారిని ప్రమీల, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.


పోషకాహార ఉత్సవాలు



అక్టోబర్ 9.అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు(మీడియా టుడే)

అశ్వారావుపేట ప్రాజెక్టు పరిధిలోని జమ్మిగూడెం సెక్టార్ చెందిన ఉల్లిపల్లి గ్రామంలో శుక్రవారం పోషకాహార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై పోషకాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.విషము లేని ఆహారం, పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్థానికంగా లభించే పోషకాహార పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వవచ్చని తెలిపారు.అనంతరం గర్భిణీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మీకుమారి,×జూ జణూా ముత్తమ్మ ,సెక్టార్ సూపర్ వైజర్ వరలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ ూా ఉషారాణి,ా మంగ దీ కోటేశ్వరి సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ అందరు పాల్గొన్నారు.

వాసవి స్కూల్ ఉపాధ్యాయురాలు పెద్దం పుష్పశ్రీకి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు



తానూర్ (న్యూస్ టుడే)

అనుసాయ పవర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాసవి స్కూల్ ఉపాధ్యాయురాలు పెద్దం పుష్పశ్రీ ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును అందుకున్నారు. ఎమ్మెల్యే రామారావు పటేల్, డీఈఓ దర్శనం భోజన్న, ఎంఈఓ బి. నరేందర్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు.విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ప్రోత్సహించే ఉద్దేశంతో అందించిన ఈ పురస్కారం పుష్పశ్రీకి దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆమెకు మరింత ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు, భవిష్యత్తులో విద్యార్థుల అభ్యున్నతికి మరింత కృషి చేసేందుకు స్ఫూర్తినిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఉపాధ్యాయురాలు పెద్దం పుష్పశ్రీకు అవార్డు లభించడం పట్ల వాసవి స్కూల్ డైరెక్టర్ ముక్కెరవర్ నర్సయ్య ,ప్రిన్సిపల్ అవదూత్ వార్ లక్ష్మణ్, ఉపాధ్యాయ, సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.

జీతాలు అడిగితే డ్యూటీలకు ఎసరు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు9/మీడియా టుడే:

ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన యాదగిరిగుట్ట పుష్కరిణి ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరం! యాదగిరిగుట్ట పుష్కరిణిలో పుష్కరిని ఎఎంసి టెండర్ ఉద్యోగులు పరిస్థితి చాలా దారుణంగా ఉంది.మూడు నెలల నుండి జీతాలు రాక ఇబ్బంది పాలవుతున్న ఉద్యోగులు , అటు టెండర్ వాళ్లు జీతాలు ఇవ్వక, ఇటు టెంపుల్ వారు జీతాలు ఇవ్వక ఎటుగాని పరిస్థితిలో పుష్కరిణి ఎఎంసి ఉద్యోగులు!జీతల గురించి అడిగితే పట్టించుకునే నాధుడే లేని పరిస్థితి,సైగా మీరు కాకపోతే వేరే వాళ్ళని పెట్టుకుంటామని దబాయింపు ! ఈ పరిస్థితి నుంచి బయటపడ వేయాలని పుష్కరిణి ఉద్యోగులు ప్రాధేయ పడుతున్నారు !


మల్లాపురం గ్రామపంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం- కరసేవక్ సభ్యులు కంకల సిద్ధులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు9/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి కర సేవకు ఆధ్వర్యంలో నిరంతరం గ్రామ సేవలో నిమగ్నమై ఉన్న గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానించి వారి సేవకు కృతజ్ఞతగా వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన కరసేవ సభ్యులు ముఖ్యంగా గ్రామకి ఒక మంచి నిస్వార్థ సేవకుడు ఒక సైనికుడిలా గ్రామ పంచాయితీ కార్యదర్శి ఈక్కిరి ఉపేష్ కి సన్మాన కార్యక్రమం చేశారు. తదనంతరం సిద్ధులు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పరిపాలన విధానాలలో నిమగ్నుడై గ్రామాన్ని ఎలాంటి సమస్యలు రాకుండా నిస్వార్థంగా వారి చేసిన సేవలను మేము గుర్తు చేస్తూ గౌరవించడం జరిగింది. అలాగే నిత్యం తమ పనులు పక్కనపెట్టి గ్రామంలో ఉన్నటువంటి చెత్తాచెదారంను పరిశుభ్రపరుస్తూ గ్రామంలో ఉన్న ప్రజలందరికీ ఎలాంటి రోగాలు రాకుండా పారిశుద్ధ కార్యక్రమం నిర్వర్తిస్తూ వారు జబ్బు పడుతూ మన గ్రామానికి ఎలాంటి జబ్బులు రాకుండా చేస్తున్నందుకుగాను వారి సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమానికి నిర్వహించాము అని కరసేవక్ సభ్యులు కంకర సిద్ధులు అన్నారు.ఈ కార్యక్రమంలో భజన భక్తమండలి అధ్యక్షులు ఎర్ర నరసయ్య , అంకం ఉపేందర్, కంకల శ్రీధర్ , గడసంతల తుకారం, కర్రె చిన్నోళ్ల జహంగీర్, ఓరుగంటి వెంకటాచారి,గ్రామపంచాయతీ సిబ్బంది పిట్టల శ్రీకాంత్, శిఖ రాజు, కీసర దశరథ, మోటే ఐలయ్య, నిమ్మల శంకర్, లక్ష్మీ నరసయ్య, చల్లూరి ఎల్లయ్య, వగ్గ హేమలత, గోపి లక్ష్మి , గోపి రామచంద్రు, గోపి భిక్షపతి, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


బీజేవైఎం మండల అధ్యక్షులుగా నియామాక పత్రం అందుకున్న భాషబోయిన లింగయ్య యాదవ్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు9/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ , బీజేవైఎం మండల అధ్యక్షునిగా భాషబోయిన లింగయ్య యాదవ్ కు అందరి సమక్షంలో నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోరే లక్ష్మణ్,పుల్లయిగూడెం సర్పంచ్ సర్రాముల రామలింగయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షులు పరకాల రాంబాబు , కిసాన్ మోర్చా అధ్యక్షులు అంబోజు అంజయ్య , భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య , యాస వెంకట్ రెడ్డి , బిజెపి నాయకులు బండారు సత్యనారాయణ, బండి ఉప్పలయ్య, యాస శ్రీనివాస్ రెడ్డి , బబ్బూరి శివలింగం , బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్ , పొన్నగాని సూర్య, బండారు సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురం రిజర్వాయర్ వల్ల భూములు కోల్పోయిన వారికి పునరావాసం కల్పనలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, అక్టోబరు9/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బస్వాపూర్ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన లప్ప నాయక్ తండా నిర్వాసితులకు పునరావాసం కల్పనలో భాగంగా యాదగిరిగుట్ట మండలం దాతర్‌పల్లి గ్రామ సమీపంలో ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

ప్రజలతో మమేకమై స్వయంగా మిర్చి బజ్జీలు వేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య!



ఆలేరు ఆర్సీ, అక్టోబరు9 /మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతరుపల్లి గ్రామ సమీపంలో బస్వాపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితులైన లప్ప నాయక్ తండా వాసులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి వెళ్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్గమధ్యలో ఓ చిన్న హోటల్ వద్ద ఆగారు. అక్కడ హోటల్ నిర్వాహకులను, స్థానికులను ఆప్యాయంగా పలకరించి వారితో కొద్దిసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా హోటల్‌లో స్వయంగా మిర్చి బజ్జీలు వేస్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రజాప్రతినిధిగా ప్రజల మధ్య కలిసిమెలిసి ఉంటూ, సామాన్యులతో ఆత్మీయంగా మాట్లాడిన ఆయన తీరు స్థానికులను ఆకట్టుకుంది. పదవిలో ఉన్నా సామాన్యుడిలా ప్రజలతో మమేకమవుతూ ఆప్యాయతను పంచుతూ ముందుకు సాగిన బీర్ల ఐలయ్య సరళమైన వ్యవహారశైలి అక్కడి వారిలో ఆనందాన్ని నింపింది.

దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు9/ మీడియా టుడే:



నూతన గ్రామపంచాయతీలు, మండలాలు, జిల్లాల ఏర్పాటు జరిగి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు శుక్రవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని, ఉత్సవాల నిర్వహణపై పలు సలహాలు, సూచనలు అందించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.ఈ సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్రఉపాధ్యక్షులు తుంగ బాలు,గాదె నరేందర్ రెడ్డి,కొలుపుల అమరేందర్ మరియు బీఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

ఎస్ వి ఎన్ పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబురాలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, అక్టోబరు 9/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్ వి ఎన్ పాఠశాలలో శుక్రవారం రోజు నిర్వహించిన బతుకమ్మ సంబురాలు కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులుతో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం



ఆలేరు ఆర్సీ, అక్టోబరు9/మీడియా టుడే:

వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది. పట్టభద్రుల సమస్యలు, వారి ఆకాంక్షలు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయి. కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, తోటి పట్టభద్రులకు కూడా ఈ విషయాన్ని తెలియజేసి, వారిని నమోదు చేసుకునేలా ప్రోత్సహించగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.ప్రతి పట్టభద్రుడి నమోదు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యాన్ని పెంపొందిస్తుంది.కావున ఆలస్యం చేయకుండా అధికారిక మార్గదర్శకాల ప్రకారం ఓటరు నమోదు చేసుకోండి.అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా మన వంతు బాధ్యతగా కృషి చేద్దాం అంటున్న సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ మరియు పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు నేత.

స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకార్థం పాఠశాలకు సింహద్వారం నిర్మాణం

ఆచార్యులగూడెం పాఠశాల అభివృద్ధికి కుటుంబ సభ్యుల సహకారం

చిలుకూరు,అక్టోబర్ 09 మీడియా టుడే

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, స్వాతంత్ర్య సమరయోధులు మూసి కనకయ్య,ఆయన ధర్మపత్ని అంతమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చిలుకూరు మండలం ఆచార్యులగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)కు సింహద్వారం (ఆర్చి) నిర్మాణ పనులు చేపట్టారు. కుటుంబ సభ్యుల సహకారంతో పాఠశాల ప్రధాన ద్వారం నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతున్నాయి.స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తింపు పొందిన మూసి కనకయ్య, అంతమ్మల జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేందుకు వారి కుమారులు మూసి రామయ్య--పద్మ, మూసి కృష్ణయ్య--సుజాత, మూసి శ్రీనివాస్--రేణుక, కుమార్తెలు సాకి చంద్రమ్మ, తమ్మనబోయిన నాగేంద్రమ్మ తమ వంతు సహకారం అందిస్తున్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ నిర్మాణ పనులు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉండటంతో పాటు పాఠశాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బజ్జురి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు దొంగరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్మాణ పనులు ముందుకు సాగుతున్నాయి. విద్యాసంస్థల అభివృద్ధికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం చేపట్టిన ఈ కార్యక్రమం భావితరాలకు స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రిన్సిపాల్ రాక్షసత్వం! ప్రిన్సిపాల్ వెంటనే రాజీనామా చేయాలి తల్లితండ్రులు డిమాండ్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 9

కరీంనగర్ తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ గురుకులాల్లో భవితను తీర్చిదిద్దుకోవాల్సిన వంశ భం తెలియన్ విద్యార్థిపై ఓ ప్రిన్సిపాజ్ కర్కశ త్వాన్ని ప్రదర్శించాడు. తోటి విద్యార్థుల ర్యాగింగ్, వేధింపులు తాళలేక న్యాయం చేయాలని వేడుకున్న పాపానికి బాధితుడిపైనే రాక్షసంగా విరుచుకుపడ్డాడు. కథలతో, చేతులతో విచక్షణారహితంగా చితకబాదడంతో జ దెబ్బలకు తాళలేక సదరు విద్యార్థి అక్కడికక్కడే స్పృహతప్పి కుప్పకూలిపోయాడు. కరీంనగర్ పట్టణం లోని హౌసింగ్ బోర్డు కాలనీ పరిధిలో గల తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న ఈ అమానుష ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. తీవ్ర గాయాలపాలైన విద్యార్థి ప్రస్తుతం స్థానిక ఆస్పత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండడంతో బాధితుడి బందువులు, విద్యార్థి సంఘాలు పాఠశాల ఎదుట ఆందో ళనకు దిగాయి.

ర్యాగింగ్ పై మొరపెట్టుకుంటే చితకబాదాడు

బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సదరు మైనార్టీ గురుకుల పాఠశాలలో కింద అక్షిత్ అదే విద్యార్థి 9వ తరగతి చదువుతున్నాడు. కొద్ది రోజులుగా పాఠశాలలోని కొందరు తోటి విద్యార్థులు అతడిపై రాగింగ్ పేరుతో తీవ్ర మానసిక శారీరక వేదంవడంతో పాల్పడుతున్నారు. ఆగడాలు మితిమీరిపోవడంతో తట్టుకోలేకపోయిన అక్షిత్ రక్షణ కల్పించాలని కోరుతూ ప్రిన్సిపాల్ వీర్ల మహేష్ వద్దకు వెళ్లి గోడు వెళ్లబోసుడు న్నాడు. అయితే ర్యాగింగ్కు “పాల్పడుతున్న నిందితులకు హెచ్చరించాల్సిన ప్రిన్సిపాల్, బాధితుడిపైనే కక్షకట్టాడు. ‘నా స్కూల్లోనే పిర్యాదు చేస్తావా? ఎంత ధైర్యం నీకు? అంటూ తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయాడు. కర్ర పట్టుకునిబాలుడిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రంగా కొట్టడంతో అక్షిత్ ఒళ్లంతా కమిలిపోయి, స్పృహతప్పి వేలపై పడిపోయాడు. గమనించిన కోటి ఉపాధ్యాయులు, సిబ్బంది హుటాహుటిన బాధితుడిని ఇస్పతికి తరలిం వారు ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో ఐసీయూలో అత్యవసర చికిత్స లు అందిస్తు న్నారు.

స్కూల్ గేటు ఎదుట బైఠాయింపు....

రక్షకుడిగా ఉండాల్సిన ప్రిన్సిపాలే కర్కోటకుడిలా మారి విద్యార్థిని కొట్టి అప్పతి పాలు చేయడంతో దళిత, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. సమాచారం తెలుసుకున్న పలు ప్రజా సంఘాల నాయకులు, బాధితుడి గురుకులంలో న్యాయం చేయాలని అడిగితే కర్కశత్వంర్యాగింగ్ పై ఫిర్యాదు చేసినందుకు విద్యార్థిపై విచక్షణారహిత దాడిస్పృహతప్పి పడిపోయేలా కర్రతో చితకబాదిన ప్రిన్సిపాల్ మహేష్గాయాలతో ఆస్పత్రిపాలైన అక్షిత్..ఐసీయూలో కొనసాగుతున్న చికిత్సకరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీలోని మైనార్టీ గురుకులంలో తీవ్ర కలకలంబంధువులు పెద్ద సంఖ్యలో గురుకుల పాఠశాల వద్దకు చేరుకుని మెయిన్ గేటు ఎదుట బైకాయించారు. ప్రిన్సిపాలు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు వేస్తూ దర్శాకు దిగడంతో పాఠశాల ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్తత వెంకొన్నది. పేద విద్యార్థులు చదువుకునే గురుకులాల్లో ఇలాంటి సైకో అధికారుల వల్ల పిల్లల ప్రాణాలకు భద్రత లేకుండా పోతోందని నేతలు దుండిపడ్డారు.కేసు నమోదు చేయాలని డిమాండ్..విద్యార్థి ప్రాణాలతో చెలగాటమాడిన ప్రిన్సిపాల్ వీర్ల మహేదు తక్షణమే ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయాలని, హత్యాయత్నం (సెక్షన్ 109 బీఎస్ఎస్) సహా అతడిపై పోశారు న్యం క వెంటనే అరస్ట్ చేయాలని సం నమోదు చేసి చేశారు. ఉన్నతాధికారులు జోక్యం చేసురుని పాఠశాలలో జరుగుతున్న వేదింపులపై శాఖాపరమైన సమ్మగ్ర విచారణ జరిపించాలని, బాధితుడికి మెరుగైన కార్పొరేట్ వైద్యాన్ని ప్రభుత్వ ఖర్చులతో అందించాలని కోరారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా గురుకులాలను స్తంభింపజేస్తామని హెచ్చ చించారు.

జానకినగర్‌లో అంగన్‌వాడీ సిబ్బందికి ఘన సన్మానం, మానవ సేవే మాధవసేవ



చిలుకూరు, అక్టోబర్ 9 మీడియా టుడే

ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవా ప్రస్థానంలో 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా, మండల పార్టీల అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి, పారెల్లి మహేష్ ఆదేశాలతో నిర్వహిస్తున్న ‘సేవా సంకల్ప్ అభియాన్’లో భాగంగా, చిలుకూరు మండలం జానకినగర్ గ్రామంలో అంగన్‌వాడీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. బీజేపీ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ సిబ్బంది సేవలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ కమిటీ గ్రామశాఖ అధ్యక్షులు,భట్టు ఠాగూర్ నాయక్, పార్టీ నాయకులు బి. నాగేశ్వరరావు, బి. విజయ బాలాజీ, బి. శ్రీకాంత్, బి. రాఘవేంద్రరావు, స్థానిక ఉపసర్పంచ్, , సాయి కృష్ణ ప్రసాద్, రాజకుమార్, సాయి, సుబ్రమణ్యం, పండుతో పాటు అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడుఖమ్మంలోజరిగేగ్రాడ్యుయేట్ఎన్నికల విస్తృతస్థాయిసమావేశాన్నిజయప్రదంచేయండి

నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడుకొడాలిగోవిందరావు



నేలకొండపల్లి అక్టోబర్ 9 మీడియా టుడే ప్రతినిధి

శనివారంఉదయం11:00 గంటలకు ఎస్ ఆర్ కన్వెన్షన్, హాల్లో జరిగే గ్రాడ్యుయేట్ ఎన్నికల విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు చెప్పారు. ఈ సమావేశానికిముఖ్య అతిథులురాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. హాజరవుతారని ఆయన చెప్పారు. ఈ సమావేశానికి నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీనాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని గోవిందరావు కోరారు.

ప్రిన్సిపాల్ రాక్షసత్వం! ప్రిన్సిపాల్ వెంటనే సస్పెండ్ చేయాలి తల్లితండ్రులు డిమాండ్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 9



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని వెంకపల్లి గ్రామం కేంద మహేందర్,తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ గురుకులాల్లో భవితను తీర్చిదిద్దుకోవాల్సిన వంశుభం తెలియన్ విద్యార్థిపై ఓ ప్రిన్సిపాజ్ కర్కత త్వాన్ని ప్రదర్శించాడు. తోటి విద్యార్థుల ర్యాగింగ్, వేధింపులు తాళలేక న్యాయం చేయాలని వేడుకున్న పాపానికి బాధితుడిపైనే రాక్షసంగా విరుచుకుపడ్డాడు. కథలతో, చేతులతో విచక్షణారహితంగా చితకబాదడంతో జ దెబ్బలకు తాళలేక సదరు విద్యార్థి అక్కడికక్కడే స్పృహతప్పి కుప్పకూలిపోయాడు. కరీంనగర్ పట్టణం లోని హౌసింగ్ బోర్డు కాలనీ పరిధిలో గల తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న ఈ అమానుష ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. తీవ్ర గాయాలపాలైన విద్యార్థి ప్రస్తుతం స్థానిక ఆస్పతిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండడంతో బాధితుడి బందువులు, విద్యార్థి సంఘాలు పాఠశాల ఎదుట ఆందో ళనకు దిగాయి.

ర్యాగింగ్ పై మొరపెట్టుకుంటే చితకబాదాడు

బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సదరు మైనార్టీ గురుకుల పాఠశాలలో కింద అక్షిత్ అదే విద్యార్థి 9వ తరగతి చదువుతున్నాడు. కొద్ది రోజులుగా పాఠశాలలోని కొందరు తోటి విద్యార్థులు అతడిపై రాగింగ్ పేరుతో తీవ్ర మానసిక శారీరక వేదంవడంతో పాల్పడు తున్నారు. ఆగడాలు మితిమీరి పోవడంతో తట్టుకోలేకపోయిన అక్షిత్ రక్షణ కల్పించాలని కోరుతూ ప్రిన్సిపాల్ వీర్ల మహేష్ వద్దకు వెళ్లి గోడు వెళ్లబోసుడు న్నాడు. అయితే ర్యాగింగ్కు "పాల్పడుతున్న నిందితులకు హెచ్చరించాల్సిన ప్రిన్సిపాల్, బాధితుడిపైనే కక్షకట్టాడు. 'నా స్కూల్లోనే పిర్యాదు చేస్తావా? ఎంత ధైర్యం నీకు? అంటూ తీవ్ర ఆగ్రహంతో ఊగి పోయాడు. కర్ర పట్టుకునిబాలుడిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రంగా కొట్టడంతో అక్షిత్ ఒళ్లంతా కమిలిపోయి, స్పృహతప్పి వేలపై పడిపోయాడు. గమనించిన కోటి ఉపాధ్యాయులు, సిబ్బంది హుటాహుటిన బాధితుడిని ఇస్పతికి తరలిం వారు ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో ఐసీయూలో అత్యవసర చికిత్స అందిస్తు న్నారు.

స్కూల్ గేటు ఎదుట బైఠాయింపు.

రక్షకుడిగా ఉండాల్సిన ప్రిన్సిపాలే కర్కోటకుడిలా మారి విద్యార్థిని కొట్టి అప్పతి పాలు చేయడంతో దళిత, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. సమాచారం తెలుసుకున్న పలు ప్రజా సంఘాల నాయకులు, బాధితుడి గురుకులంలో న్యాయం చేయాలని అడిగితే కర్కశత్వం

ర్యాగింగ్ పై ఫిర్యాదు చేసినందుకు విద్యార్థిపై విచక్షణారహిత

దాడి

స్పృహతప్పి పడిపోయేలా కర్రతో చితకబాదిన ప్రిన్సిపాల్ మహేష్

గాయాలతో ఆస్పత్రిపాలైన అక్షిత్..

ఐసీయూలో కొనసాగుతున్న చికిత్స

కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీలోని మైనార్టీ గురుకులంలో తీవ్ర కలకలం

బంధువులు పెద్ద సంఖ్యలో గురుకుల పాఠశాల వద్దకు చేరుకుని మెయిన్ గేటు ఎదుట బైకాయించారు. ప్రిన్సిపాలు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు వేస్తూ దర్నాకు దిగడంతో పాఠశాల ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్తత వెంకొన్నది. పేద విద్యార్థులు చదువుకునే గురుకులాల్లో ఇలాంటి సైకో అధికారుల వల్ల పిల్లల ప్రాణాలకు భద్రత లేకుండా పోతోందని నేతలు దుండివడ్డారు.

కేసు నమోదు చేయాలని డిమాండ్..

విద్యార్థి ప్రాణాలతో చెలగాటమాడిన ప్రిన్సిపాల్ వీర్ల మహేదు తక్షణమే ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయాలని, హత్యాయత్నం (సెక్షన్ 109 బీఎస్ఎస్) సహా అతడిపై పోశారు న్యం క వెంటనే ఆరస్ట్ చేయాలని సం నమోదు చేసి చేశారు. ఉన్నతాధికారులు జోక్యం చేసురుని పాఠశాలలో జరుగుతున్న వేదింపులపై శాఖాపరమైన సమ్మగ్ర విచారణ జరిపించాలని, బాధితుడికి మెరుగైన కార్పొరేట్ వైద్యాన్ని ప్రభుత్వ ఖర్చులతో అందించాలని కోరారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా గురుకులాలను స్తంభింపజేస్తామని హెచ్చ చించారు.

అడ్డగూడూరులో వ్యవసాయ విద్యుత్ కోతలపై రైతులతో కలిసి ధర్నా నిర్వహించిన

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు9/మీడియా టుడే:

వ్యవసాయానికి విద్యుత్ కోతలు విధించడాన్ని నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు నేడు రైతులతో,బిఆర్ఎస్ మండల నాయకులతో వివిధ గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు అధ్యక్షకార్యదర్శులతో నిర్వహించిన ధర్నాలో వారు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన అడ్డగూడూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ లు.అడ్డగూడూరు మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలని తహసీల్దార్ శేషగిరిరావుకు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ అడ్డగూడూర్ మండల శాఖ.రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందక, విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.తుంగతుర్తి నియోజకవర్గానికి గతంలో కాళేశ్వరం ద్వారా అందించిన నీళ్లు ప్రస్తుతం కనిపించడం లేదని, రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పంటలు అన్ని పొట్ట దశలో ఉన్నయని ఈ సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అందిస్తే పంటలు గట్టెక్కే అవకాశం ఉంది. కానీ ఈ ప్రభుత్వం కనీస మానవత్వం లేకుండా వ్యవహరిస్తూ విద్యుత్ సరఫరా చేయడం లేదు. దీంతో పంటలు కళ్ల ముందే ఎండిపోతున్నాయి అని అన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎండిపోయిన పంట పొలాలు, నెర్రలు వారిన నేలలు, రైతుల కన్నీళ్లే కనిపిస్తున్నాయని అన్నారు. ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయినా వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదు. అడ్డగూడూర్ మండల కేంద్రాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తహసీల్దార్ శేషగిరిరావుకు బిఆర్ఎస్ అడ్డగూడూర్ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.యాదాద్రి పవర్ ప్లాంట్లో విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ కావాలనే ఉత్పత్తి చేయడం లేదని అన్నారు.సాగునీరు, విద్యుత్ కొరతతో వ్యవసాయ రంగం అస్తవ్యస్తంగా మారిందన్నారు.రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి,స్థానిక సర్పంచ్ పూజారి వనజ సైదులు గౌడ్,మాజీ ఎంపిటీసి పూలపెల్లి జనార్దన్ రెడ్డి,మాజీ



సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు,మాజీ యంపిపి దర్శనాల అంజయ్య,ఆయా గ్రామాల సర్పంచ్లు, పాశం విష్ణువర్ధన్ రావు, చుక్క బాబు, మందుల రేణుక కిరణ్, వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు, వివిధ గ్రామాల అధ్యక్షకార్యదర్శులు, మాజీ సర్పంచ్లు,ఉప సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, యువకులు,బిఆర్ఎస్ కార్యకర్తలు,పార్టీ అభిమానులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 09 :

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా నూతనకార్యవర్గం ఎన్నికల ద్వారా ఎంపికైంది. డిప్యూటీ కోఆపరేటివ్ ఆఫీసర్ సమక్షంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు గౌరవ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి గారు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని సూచించారు. మానవతా దృక్పథంతో, సేవాభావంతో ప్రజలకు అండగా నిలవాలని అలాగే నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి, ప్రజాసేవలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.నూతన కార్యవర్గ వివరాలుచైర్మన్: సంగెం లక్ష్మణరావు,వైస్ చైర్మన్: ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి, చీఫ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్: పెండ్యాల కేశవరెడ్డి , స్టేట్ ఈసీ మెంబర్: కుందారపు మహేశ్వర్, కోశాధికారి: గోనె శ్రీనివాస్, యూత్ కోఆర్డినేటర్: మొగలోజు రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులుకోల అన్నారెడ్డి, పెద్ది విద్యాసాగర్, చిదుర సురేష్, పి. శ్రీహరి రెడ్డి, రాగి శ్రీనివాస్, సాయిని నరేందర్, హనుమాండ్ల రాజిరెడ్డి, కానపర్తి మనోహర్ రావు, ఎలుగందల మునీందర్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, టీఎన్జీవోల సంఘం కరీంనగర్ టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు పాల్గొన్నారు.

రసాయన శాస్త్రంలో ముదిరెడ్డి రామిరెడ్డికి పీహెచ్.డీ

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 9 :

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి రామిరెడ్డి ముదిరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కొత్త ఆల్ఫా గ్లూకోసిడేస్ నిరోధకాలుగా బెంజిసోక్సాజోల్, సిన్నమోహైడ్రాజైడ్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవసంబంధ మూల్యాంకనం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రామిరెడ్డి డాక్టరేట్ పరిశోధన, సంభావ్య మధుమేహ నిరోధక ఏజెంట్లుగా కొత్త బెంజిసోక్సజోల్-ట్రైజోల్, సిన్నమోహైడ్రజైడ్ ఉత్పన్నాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. సంశ్లేషణ చేసిన సమ్మేళనాలు ఆశాజనకమైన ఆల్ఫా-గ్లూకోసిడేస్ నిరోధక క్రియాశీలతను ప్రదర్శించాయని, వీటిలో అనేక అభ్యర్థులు ప్రామాణిక ఔషధమైన అకార్బోస్ కంటే గణనీయంగా బలమైన క్రియాశీలతను కనబరిచాయన్నారు. మాలిక్యులర్ డాకింగ్, ఇన్-సిలికో ూణవీజు ßశీఱ అధ్యయనాలు వాటి అనుకూలమైన బంధన పరస్పర చర్యలు, ఫార్మకోకైనటిక్ లక్షణాలు, ఔషధ వంటి లక్షణాలను మరింత బలపరిచినట్టు తెలిపారు. ఈ పరిశోధన ఫలితాలు, మధుమేహ నిర్వహణకు చికిత్సా అభ్యర్థులుగా ఈ నూతన మాలిక్యులర్ స్కాఫోల్డ్ లను మరింత అభివృద్ధి చేసే సామర్థ్యాన్ని నొక్కి చెబుతున్నాయని వివరించారు. డాక్టర్ రామిరెడ్డి సిద్ధాంత



వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు తెలిపారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు ప్రొఫెసర్ రాంబాబును కూడా ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాళేశ్వర ముక్తేశ్వర బ్రాహ్మణులకు ఒకనీతి

దళిత బహుజనులకు ఒక న్యాయమా

కాళేశ్వర ముక్తేశ్వర మంత్రి ఇలాకా లో బ్రాహ్మణ వర్గాల కట్టడేమిటి దేవా

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే అక్టోబర్ 9:

జిల్లాలోదళిత బహుజన ప్రజలు త్రివేణి సంగమంలోస్నానం మాచరించి తమపితృదేవతలకు కుటుంబసభ్యులు మృతి చెందినప్పుడు పిండ ప్రదానం చేయడం ఆచారంగా వస్తోంది ఆప్పుడు బ్రాహ్మణ వర్గాలు రెండు మూడు మంత్రాలు శ్లోకాలు చదివి కర్మకాండలు జరిపిస్తారు. 3వేలనుండి 5వేలు రూపాయలు వసూలు చేస్తున్నారు.ఆచారం పేరుతో ఇదేమీనిలువుదోపిడి అని ప్రశ్నించలేక పోతున్నారు. ఇక్కడ కర్మ కాండలు చేయించు కునేది దళిత బహుజన ప్రజలే ఇది కాటారండివిజన్ క్రిందకు వస్తుంది ఇక్కడ పాలకులు బ్రాహ్మణులే పాలనాధికారులు బ్రాహ్మణులే కావడం బ్రాహ్మణ వర్గాలను కట్టడి చేసేది ఎవరు? అనేదే ప్రశ్న అంతే కాదు ఈ డివిజన్ లో దళిత బహుజన పేద వర్గాలు తమకున్న కొద్ది పాటి భూమిని నమ్ముకొని బ్రతుకు తున్నారు. అనారోగ్య కారణాల తో కాని తమ పిల్లల వివాహాల కోసం వాటిని అమ్ముకోవడంమండలస్థాయి అధికారులకు శాపంగా పరిణ నిస్తోంది.అవి రెడ్ బ్లూ జోన్ లో ఉన్నాయనివాటిని అమ్ముకోవడానికి అధికారులు ఎలా సఫోర్ట్ చేస్తారని మండల స్థాయి అధికారులకు నోటీసులు వార్నింగ్ సస్పెండ్ అంటూ బెదిరించడం బ్రాహ్మణ అధికారికి అలవాటు గా మారింది.ఇలా ఐతే మేము ఉద్యోగాలు చేయలేం అని దళిత బహుజన అధికారులు బయాందోళనలకుగురి అవుతున్నారని జిల్లా పాలనాధికారికిచెప్పుకోవాలన్న అతను బ్రాహ్మణుడే కావడం వారికి బ్రాహ్మణ మంత్రి అండదండలు పుష్కలంగా ఉన్నాయి అని ప్రజలు అధికారులు విచారం వ్యక్తం చేస్తున్నారు.అని గాయత్రి మాత ఉపాసకులు నాగ సాధువు శ్రీమాన్ మధు స్వామి కి దళిత బహుజన అధికారులు చెప్పుకొని బాధ పడుచున్నారనివారి ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారు ఆందోళనలు చెంద కుండా వారికి స్వాంతనని కల్పించేవిధంగాచూడాలని మధు స్వామి ఆదేవ దేవుడిని వేడుకున్నారు.గౌరవ

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూభారతీ చట్టం ద్వారా అర్హులైన రైతులను కోర్టులచుట్టూతిప్పకుండా లంటూ తిప్పకుండా అధికారులు చూడాలని పత్రికల ద్వారా మీటింగ్ ల ద్వారా పిలుపునిస్తున్నపటికి బ్రాహ్మణ మంత్రి ఇలాకాలో బ్రాహ్మణ అధికారులకు రెవెన్యూ మంత్రి సూచనలు చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం బాధాకరం అని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అంటే కాటారం డివిజన్ లో మాత్రం బ్రాహ్మణ పాలన కొనసాగుతుందని,దళిత బహుజన వర్గాలు కొంత కాలం బాధలు అనుభవించక తప్పదు అని మధు స్వామి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మంత్రి అధికారుల మనస్సును ఆ దేవ దేవుడే మార్చాలని దళిత బహుజన అధికారులు ఆందోళన చెందకుండా వారికి అండగా నిలువాలని మధు స్వామి ప్రార్థించారు.

కోదాడ రూరల్ సీఐ రామకృష్ణారెడ్డికి అభినందనలు

శాంతిభద్రతల పరిరక్షణకు, మత్తు పదార్థాల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి



కోదాడ అక్టోబర్ 09(మీడియా టుడే):-

కోదాడ రూరల్ సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డి. రామకృష్ణారెడ్డిని శుక్రవారం సీఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో, పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు సేకు శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యుడు గోపి రాథోడ్తో పాటు పలువురు శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనేక గ్రామాలు ఉన్నందున ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు

పీసరి వెంకట్ రెడ్డి పార్థివదేహానీకి నివాళులు అర్పించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు9/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం గిరిబోయిన గూడెం గ్రామం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పీసరి వెంకట్ రెడ్డి మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో "బాలికా విద్యా కార్యక్రమం -- ముందస్తు బతుకమ్మ సంబరాలు"




కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 09 :

కరీంనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో బాలికా విద్యా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల విద్య ప్రాముఖ్యత, మహిళా సాధికారత, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ గురించి వివరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా శ్రీమతి బోడ్ల గీతారాణి, శ్రీమతి అప్పిడి వకుల దేవి పాల్గొని బాలికల విద్య, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం గురించి ప్రసంగించారు. బాలికలు విద్యలో రాణిస్తూ అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించాలని వారు సూచించారు. అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థినులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, ప్రకృతి ప్రేమ, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విద్యార్థినులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో విద్య పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవభావాన్ని పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం కృషి చేసింది. కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్, ఎలగందుల సత్యనారాయణ, ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, బొడ్ల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, కొత్తూరు ముకుందం, కోట లక్ష్మారెడ్డి, డా. పోరండ్ల కిషన్, ఆచార్యులు, మాతాజీలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానచార్యులు మోర రణధీర్ తెలియచేసారు


రైతులు పంటలతో పాటు పశుపోషణపైదృష్టి పెట్టాలి

పశుసంవర్ధకశాఖడిప్యూటీ డైరెక్టర్.కోడిరెక్కరవికుమార్



నేలకొండపల్లి అక్టోబర్ 9 మీడియా టుడే ప్రతినిధి

ఖమ్మంజిల్లాపశుగణాభివృద్ధి సంస్థమరియుపశువర్ధన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కోడి రెక్క రవికుమార్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నరైతులు పంటలతో పాటు పాడి మీద దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందవచ్చని ఆయన చెప్పారు. అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు దెబ్బతిన్న పశుపోషణ వల్ల నష్టం ఉండదని రైతులకు మంచి లాభాలు పంట పండుతుందని ఆయన చెప్పారు. రైతులు తమకున్న పొలంలో కొంతమేరకు పశువుల గడ్డిని పెంచుకోవడం వలన పశువులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయితీ సర్పంచ్ కమ్మదనపు ప్రవీణ్ ప్రారంభించారు.ఈ శిబిరంలో చెరువుమాదారంపశువైద్యాధికారి సాహిత్య. నేలకొండపల్లి పశు వైద్యాధికారి శ్రీనివాసరావు. రాజేశ్వరపురం పశువైద్యాధికారి సిహెచ్ భువనేశ్వర్ కుమార్. పశువైద్య శిబిరంలో వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులు నివారణ వెలుగుదల పశువులను గుర్తించడం లేత దూడలకు నట్టల మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కృత్తిమ గర్భధారణ మందులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ మోతుర్ వెంకటేశ్వర్లు ఏ ఈ ఓ రామారావు. స్థానిక గోపాల్ మిత్ర.ఆంజనేయులు. నాగేశ్వరావు. పాండురంగయ్య. గ్రామ పెద్దలు పాల్గొన్నారు



యువత చదువుతోపాటు నైపుణ్యాలనుపెంపొందించుకొని

ఉన్నతవేత్తనాలతో కూడిన ఉద్యోగాలు సాధించాలి

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే అక్టోబర్ 9:

యువత చదువుతో పాటునైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత వేతనాలతో కూడిన ఉద్యోగాలు సాధించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు.నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో శుక్రవారం టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై న మంత్రి అన్ని స్టాళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 142కి పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రారంభంలో రూ.10 వేల నుంచి రూ.20 వేల వేతనంతో ఉద్యోగంలో చేరినా, అనుభవం, నైపుణ్యాలను పెంచుకుంటే రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు వేతనం పొందే అవకాశాలు ఉంటాయన్నారు. వ్యవసాయం, కూలీపనులు,చిన్నవ్యాపారాలు చేస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారని, వారి కష్టాన్ని గుర్తించి యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి తెలిపారు .అర్హతలతో పాటు నైపుణ్యాలు ఉన్నప్పుడే మెరుగైనఉద్యోగాలు,పదోన్నతులుసాధ్యమవుతాయనిపేర్కొన్నారు. కంపెనీల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించి మరింత మందికి ఉపాధి కల్పించేలా ప్రైవేటు సంస్థలతో సమన్వయం చేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసినట్లు మంత్రి వివరించారు.గ్రూప్-1, 2, 3, 4 పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.పదో తరగతి, ఇంటర్మీడియట్,ఐటీఐ, డిప్లొమా,డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ తదితర విద్యార్హతలు కలిగిన యువత ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాలు సాధించేలా జాబ్‌మేళాలు దోహదపడతాయని పేర్కొన్నారు.జాబ్‌మేళా ప్రారంభమైన రెండు గంటల్లోనే 600 మందికి పైగా యువత ప్రాథమికంగా ఎంపికైనట్లు మంత్రి వెల్లడించారు.కొన్ని కంపెనీలు ఒక్కొక్కటి 100 నుంచి 400 మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఆసక్తి చూపినట్లు తెలిపారు.యువత ఉద్యోగాల కోసం ప్రాంతీయ పరిమితులు విధించుకోకుండా ,ఎక్కడఅవకాశంవచ్చినాఅందిపుచ్చుకోవాలని సూచించారు. నిరంతరం నైపుణ్యాలను పెంచుకుంటూ కష్టపడి పనిచేస్తే మెరుగైన భవిష్యత్తుసొంతమవుతుందని భరోసా ఇచ్చారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యేగండ్రసత్యనారాయణరావు కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు.నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి, పట్టణంలో రోడ్ల విస్తరణ, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి ద్వారా స్థానికంగా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.శాసనసభ్యులుగండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ భూపాలపల్లి నిరుద్యోగ యువతకు మెగా జాబ్‌మేళా గొప్ప అవకాశమన్నారు.సుమారు 10 వేల నుంచి 12 వేల వరకు ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.టాస్క్ ద్వారా జిల్లాలో నైపుణ్యాభివృద్ధి శిక్షణను మరింత విస్తరించనున్నట్లు చెప్పారు. సింగరేణి సంస్థ సహకారంతో శిక్షణ కేంద్రానికి విశాలమైన హాలు,ఏసీ వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.గాంధీనగర్ పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నామని తెలిపారు.యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. గత సంవత్సరం నిర్వహించిన మెగా జాబ్ మేళా లో 2700 మందికి ఉద్యోగ అవకాశాలు. కల్పించినట్లు తెలిపారు.లిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ" మాట్లాడుతూ మెగా జాబ్‌మేళాకు 142కు పైగా కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. స్థానికంగానే కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నందున యువత తమ అర్హతలకు తగిన ఉద్యోగాలు సాధించాలని సూచించారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు పత్రాలు అందజేశారు భూపాలపల్లి జిల్లా కేంద్రాలు జాబ్ మేళా నిర్వాహనలు విశేష కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంకీర్త్, టాస్క్ సీఈఓ ప్రదీప్ రెడ్డి,. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధి హామీ పథకం డైరెక్టర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, .మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ ఉదయ్ కుమార్,కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ యోజన సద్వినియోగం చేసుకోవాలి

సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 9 :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మక పథకమైన 'పీఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ యోజన' ద్వారా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులను బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ప్రత్యక్షంగా కలిశారు. ఈ సందర్భంగా సోలార్ విద్యుత్ ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలను, విద్యుత్ బిల్లుల భారం ఎలా పూర్తిగా తగ్గుతుందో వివరంగా చర్చించారు. ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రతినెలా కరెంట్ బిల్లుల బాధ నుంచి పూర్తి విముక్తి పొందడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వం ద్వారా నేరుగా వినియోగదారుల ఖాతాల్లోకి సబ్సిడీ అందుతుంది. అంతేకాకుండా, అవసరానికి మించి ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. పర్యావరణ పరిరక్షణకు, హరిత ఇంధన వినియోగానికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. గృహ వినియోగదారులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సోలార్ శక్తి వైపు అడుగులు వేయాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీ ప్రవీణ్ , బీజేపీ నాయకులు నందరెడ్డి , రఘు, రాజేశ్వరీ తదితరులు ఉన్నారు.



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని నిరంతరం కృషి చేయాలి

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ..రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 09


సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన 100 రోజుల త్రివర్ణ పతాక కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రతి విద్యా సంవత్సరంలో 100 రోజుల పాటు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే కార్యక్రమం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించడంతో పాటు దేశం పట్ల గౌరవం, బాధ్యతను పెంచుతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులని ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడే బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించి మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలన్నారు. ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, ఇతరులకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ సోషల్ మీడియాని జాగ్రత్తగా వాడాలని, ముఖ్యంగా సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం ఎవరితో కూడా పంచుకోవద్దని సూచించారు.సోషల్ మీడియా ద్వారా నకిలీ అకౌంట్లు, ఫేక్ లింకులు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, గిఫ్ట్ ఆఫర్లు, లక్కీ డ్రా పేర్లతో మోసాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ సాయి కిరణ్, కళశాల ప్రిన్సిపాల్ విజేయ్ రగునందన్ , కళశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గద్వాల జిల్లా కేంద్రంలో నాణ్యత లేని డ్రై ఫ్రూట్స్ విక్రయం

పురుగులు రావడంతో వినియోగదారుల ఆగ్రహం

గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 09)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మోర్ సూపర్ మార్కెట్ పక్కన ఉన్న ఒక డ్రై ఫ్రూట్స్ దుకాణంలో నాణ్యత లేని వస్తువులను విక్రయిస్తున్నారంటూ వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణంలో విక్రయిస్తున్న బాదం, పిస్తా పప్పులలో పురుగులు ఉండటాన్ని గమనించిన ప్రజలు దుకాణ యజమాన్యంతో తీవ్రంగా గొడవకు దిగారు.వివరాల్లోకి వెళ్తే.. మోర్ మార్కెట్ పక్కన గల సదరు షాపులో వినియోగదారులు డ్రై ఫ్రూట్స్ కొనుగోలు చేయడానికి పరిశీలించినప్పుడు, అక్కడ ఉన్న బాదం గింజలను పగలగొట్టి చూడగా లోపల పురుగులు, నల్లటి బూజు వ్యర్థాలు, కనిపించాయి. ఖరీదైన డ్రై ఫ్రూట్స్‌ను అధిక ధరలకు విక్రయిస్తూ, ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారని వినియోగదారులు దుకాణదారులను నిలదీశారు.ఈ క్రమంలో వినియోగదారులు దుకాణ యజమాన్యానికి మధ్య పెద్ద ఎత్తున వాగ్వాదం చోటుచేసుకోవడంతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇలాంటి నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయించే దుకాణాలపై ఆహార భద్రతా అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు చేపట్టాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేలా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా గద్వాల జిల్లా ఏర్పాటు అయిన తర్వాత పట్టణంలోని రోజు రోజుకు విస్తరిస్తున్న సూపర్ మార్కెట్లు హోటల్లు కిరాణా వ్యాపార సముదాయాలను ఆహార భద్రత తనిఖీ అధికారులు సందర్శించి తనిఖీలు చేపట్టకపోవడం వల్ల కల్తీ విక్రయాలు జోరుగా కొనసాగుతున్నట్లు జిల్లా ప్రజలు.చర్చించుకుంటున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఆరోగ్యం పై చెలగాటమాడుతూ కల్తీ నకిలీ తినుబండరలను విక్రయిస్తున్న దుకాణాలను ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు



ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

కోదాడ, అక్టోబర్ 09 (మీడియా టుడే)-:



గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ప్రతి ఒక్కరు పట్టభద్రులఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం ఓటు నమోదు చేసుకోవాలని కౌండిన్య గౌడ సంఘం ప్రతినిధులు కారింగుల శ్రీనివాస్ గౌడ్ మద్దికుంట్ల సైదులు పేర్కొన్నారు.. శుక్రవారం కోదాడ పరిసర ప్రాంతాలలోని విద్యాసంస్థల లోని ఉపాధ్యాయులను నిరుద్యోగులను కలిసి స్వయంగా ఫారాలు నింపి ఆవ్లైన్ కార్యక్రమం నిర్వహించారు.... ఆ సంఘ జాతీయ అధ్యక్షులు కే ఎల్ఎన్ ప్రసాద్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు పేర్కొన్నారు.. ఇప్పటికే తాము తమ సంఘ ఆధ్వర్యంలో హైదరాబాదు రంగారెడ్డి మహబూబ్నగర్ జిల్లాలకు సంబంధించి ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.. ఈ నమోదు కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు బత్తిని సాయి బచ్చలకూరి గురవయ్య వట్టికూటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ చన్ను పాషాకు ఘన సన్మానం

కూకట్‌పల్లి, అక్టోబర్ 09 (మీడియా టుడే ప్రతినిధి):



కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్‌గా నియమితులైన మొహమ్మద్ చన్ను పాషాను ప్రాజజ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హేమ దుర్గా భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చన్ను పాషాకు శాలువా కప్పి, స్వీట్లు అందించి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మైనారిటీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బండి రమేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నవాజ్, పాషా, అక్బర్, సచిన్, బర్మత్ అలీ, ప్రసన్న కుమార్, అస్లాం, పర్వేజ్, రమణ, ఖాజా, రమాదేవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు
అక్టోబర్ 09

తుంగభద్ర నదికి ఇండెంట్ పెట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా జూరాల ప్రాజెక్టుకు సంబంధించిన 99, 100 ప్యాకేజీల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రిని కోరారు.ఈ ప్రాజెక్టులకు సంబంధించిన పనులు వేగవంతమైతే నియోజకవర్గంలోని రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరడంతో పాటు, సాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి మరింత అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి, సాగునీటి సమస్యల పరిష్కారం, రైతులకు మేలు చేకూర్చే అంశాలపై ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తుల పట్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగిందనీ తెలిపారు

కేశవేణి అన్విత, ఎండ్ర సంజన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ఇల్లంతకుంట మండల్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 09





గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ, తరగతి చదువుతున్న కేశవేణి అన్విత ఎండ్ర సంజన రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు గత నెల 29 న వేములవాడలో జల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనరని తెలిపారు. ఈనెల 10 నుండి 12 వరకు యాదాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఉపాధ్యాయ బృందం సీనియర్ క్రీడాకారులు , గ్రామస్తులు అభినందించారు.

గద్వాల వీధుల్లో వీధి కుక్కల బెడద - భయాందోళనలో ప్రజలు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు అక్టోబర్ 09

గద్వాల పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. గద్వాల పట్టణం నల్లకుంటలోని 21వ వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ కుక్కలను నేడు చూశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రధాన రహదారులు, కాలనీలలో గుంపులు గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు వాహనదారులను, చిన్నారులను,వృద్ధులను,భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్డుపైకి వచ్చే కుక్కలు వాహనాల వెంట పడటం, మొరగడం, కరవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే పిల్లలు, ఉద్యోగులకు వెళ్లేవారు భయంతో రోడ్లపై నడవలేక పోతు న్నారు మున్సిపల్ అధికారులు తక్షణ మే స్పందించి వీధి కుక్కల నియం త్రణకు చర్యలు తీసుకోవాలని, యాంటీ రేబిస్ డ్రైవ్, స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రజలు స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 09:రామన్నపేట,ప్రతినిధి

ఈ రోజు అనగా శుక్రవారం రోజున శ్రీ హిందూ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. బతుకమ్మ పండుగ ప్రత్యేకత బతుకమ్మ పూల యొక్క విషయాలను ఎన్నో రకాలుగా పూలను తీసుకొచ్చి పేర్చి ఉత్సవాలను నిర్వహించారు. తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ బతుకమ్మ పండుగ ప్రత్యేకత గూర్చి ఉత్సవాల గురించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరరావు పనస కంటి, వైస్ ప్రిన్సిపాల్ బండారు శ్రీదేవి, వివరించారు.ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, లింగస్వామి,సునీల్, కళ్యాణి,వెన్నెల,శ్వేత విద్యాధి విద్యార్థులు పాల్గొన్నారు

మీర్‌పేట్ 60వ డివిజన్‌లో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ



బాలాపూర్ (మీడియా టుడే ప్రతినిధి,) అక్టోబర్ 09 న్యూస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచనల మేరకు మీర్‌పేట్ నగరంలోని 60వ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్, ఆఫీసర్స్ కాలనీలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బసిగూడెం బల్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జల రామచందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ నగర్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మంద బలరాం, కళావతి, సమరీన్ సుల్తానా, జహీర్, ఆర్‌పీ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బతుకమ్మ దసరా పండగ నిర్వహించుకోవడానికి స్వచ్ఛ వాగు కార్యక్రమం

ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు9 /మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఈ నెలలో రాబోయే బతుకమ్మ,దసరా పండుగలను దృష్టిలో పెట్టుకుని పెద్దవాగులో ఉన్న కంప చెట్లను తొలగించి ఆలేరు ప్రజలకు, భక్తులకు అసౌకర్యం లేకుండా పెద్దవాగులో బతుకమ్మ ఆడుకోవడానికి దసరా పండుగ జరుపుకోవడానికి వీలుగా జెసిబితో స్వచ్ఛవాగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమని భాస్కర్.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు,కౌన్సిలర్ జూకంటి సంపత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల శ్రీకాంత్, వానరాశి మార్కుతాళ్లపల్లి మహేష్,మాజీ కౌన్సిలర్ బీతి రాములు,ఆలేరు పట్టణ శ్రీ కనకదుర్గ దేవాలయ కమిటీ అధ్యక్షుడు కొలుపుల హరినాథ్,ఎలగందుల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

ఘన సన్మానం



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 9:

రాయికల్ పట్టణంలోని ప్రగతి పాఠశాల యాజమాన్యాన్ని శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ బాలే శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ బాలే నిఖిల్‌లను శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి అభినందించారు. విద్యారంగంలో ఉత్తమ నిర్వహణ విధానాలతో బెస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అవార్డు--2026 వరించిందని... విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని లయన్స్ క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్ క్రిస్ట్ ప్రోగ్రాం చైర్మన్ పోతాని ప్రవీణ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, కోశాధికారి సుధావేణి మురళి గౌడ్, బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, దాసరి గంగాధర్, మచ్చ శేఖర్, ఆడెపు రాంప్రసాద్, సామల్ల సత్యనారాయణ, బెక్కం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రదాత రతన్ టాటాకు నివాళులు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 9:

భారతదేశ ప్రజల ఆరోగ్యం కొరకు క్యాన్సర్ వ్యాధిని నిర్మూలించేందుకు 2500 కోట్ల సాయాన్ని అందించి ఆరోగ్య ప్రదాతగా రతన్ టాటా నిలిచారని జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. రాయికల్ పట్టణంలో భరతమాత విగ్రహం వద్ద శుక్రవారం రతన్ టాటా రెండవ వర్ధంతి సందర్భంగాక్రొవ్వొత్తులతో నివాళులు అర్పించి మౌనం పాటించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కరోనా విపత్తర పరిస్థితుల్లో భారత దేశ ప్రజలకు 1500 కోట్ల ఆర్థిక సాయం అందించి దేశానికి వెన్నుముకగా నిలిచారని.... దేశ పారిశ్రామిక రంగ అభివృద్ధికి రతన్ టాటా అందించిన సేవలు ఎంతో గొప్పవని, వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మహేష్, లీడర్లు గట్టు అనిల్, మ్యాకల రమేష్, ఏద్దండి దివాకర్, వీరవత్తిని గంగాధర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, రాం రెడ్డి, అడ్వైజర్లు కళ్యాణ్, శ్రీకాంత్, రంజిత్, శ్రీనివాస్, గంగాధర్, అర్జున్, రాజు, సాయికుమార్, శ్రీధర్, మహేందర్, వసంత్, రాంప్రసాద్, శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీగా జెల్ల శివకుమార్

కూకట్‌పల్లి, అక్టోబర్ 09 (మీడియా టుడే ప్రతినిధి):



మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీగా నియమితులైన జెల్ల శివకుమార్, కూకట్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్‌లోనియామక పత్రాన్ని అందుకున్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ సమక్షంలో ఆయన అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ప్రసన్నకుమార్, రమణ, బర్కత్ అలీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం డివిజన్‌లో వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, పుష్పనగేష్ యాదవ్ లు పర్యటన

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 9 :



రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ వినతి మేరకు రామచంద్రాపురం డివిజన్ లో వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. పదవి తదనంతరం కూడా ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అని తెలుపుతూ, రామచంద్రపురం డివిజన్ లో ఉన్న కాకతీయ నగర్ కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ లో జోనల్ కమీషనర్,డిప్యూటీ కమీషనర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ విభాగ అధికారులు ఈఈ వెంకటరమణ, ఏఈ శివ అన్ని విభాగాల అధికారులలో కలిసి కాలనీలో ఉన్న పలు సమస్యల గురించి పర్యటించి, వెంటనే సమస్యలు అన్ని పరిష్కారానికి నిధులు మంజూరు చేసి, ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి తాజా మాజీ కార్పొరేటర్ పుష్పనగేష్ యాదవ్ కోరారు. అలాగే కాకతీయ నగర్ కాలనీ లో నూతనంగా హెచ్ఎండీఏ ద్వారా నిర్మించిన కాకతీయ నగర్ థీమ్ పార్క్ లో పర్యటించి, అనంతరం ఇప్పటి నుంచి హెచ్ఎండిఏ నుంచి సీఎంసీ కి పార్క్ ను హ్యాండ్ ఓవర్ చేయడంతో, అక్కడ జరిగిన అభివృద్ధి, ఇతర ఇతర పనులను వారు పరిశీలించారు. పార్క్ ను ఎక్కడ లేని విధంగా ఎంతో సుందరంగా తాజా మాజీ కార్పొరేటర్ ఆలోచనలతో అభివృద్ధి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమస్యలు అన్ని పరిష్కారం కొరకు నిధులు మంజూరు చెయ్యాలని వినతిపత్రం ఇచ్చిన తర్వాత పరిశీలించి జెడ్సీ సమస్యలు పరిష్కరిస్తామని తాజా మాజీ కార్పొరేటర్ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...

రోళ్ళ వాగు కట్ట కూడా జీవన్ రెడ్డి ఎనాడు ఎక్కలేదు..

రేవంత్ ముఖ్యమంత్రి అయ్యాక జీవన్ రెడ్డి మెడికల్ కాలేజీకి ఎందుకు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదు..

ఆయన లొల్లి కే కాంట్రాక్టర్లు భయపడుతున్నారు..-2008లో ఇందిరమ్మ ఇండ్ల కోసం స్థలం కొనుగోలు చేశారు..


2018 లో డబల్ బెడ్ రూమ్ నిర్మాణం ప్రారంభించాం..-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్..




జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 9

జగిత్యాల పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన్ రెడ్డి ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారు.. స్థానికంగా ఉన్న ఏదో ఒక సమస్యను భూతద్దంలో చూపుతూ నన్ను, మంత్రి అ లక్ష్మణ్ కుమార్ ను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీవ్రస్థాయిలో పరుష పదాల తో విమర్శిస్తున్నారు..ఇవి ఆయన స్థాయికి తగవు. నూక పెల్లిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం స్థలాన్ని కొనుగోలు చేసింది జీవన్ రెడ్డి రోడ్డు , భవనాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రోడ్డుకు దాదాపు కిలోమీటర్ దూరంలో ఎందుకు కొనుగోలు చేశారు.. పోనీ ఇండ్ల నిర్మాణమైన చేశారు అంటే అది లేదు..2014 ఎన్నికలలో కెసిఆర్ తన మిత్రుడైన జీవన్ రెడ్డి పై నన్ను ఒక్క వ్యూహంతో పోటీకి నిలబెట్టారు.. వారిద్దరి ఎత్తుగడలలో నేను బలి అయ్యాను.. ఎన్నికల్లో ఓడిపోయిన కూడా 2017లో అప్పటి నిజామాబాద్ ఎంపీ కవితమ్మ వద్దకు వెళ్లి నూకపల్లిలో ఉన్న స్థలం గురించి చెప్పడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి అడుగు ముందుకు పడింది.. 2018 లో కేటీఆర్ వచ్చేవరకు ఒక్క నాయకుడు కూడా అక్కడికి రాలేదు అప్పుడు స్థానిక ఎమ్మెల్యేగా జీవన్ రెడ్డి ఉన్నా కూడా డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం ప్రయత్నించలేదు.. 2018లో నేను ఒక కొత్త కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు మొదలు పెట్టించా..ప్రస్తుతం జగిత్యాల లో కడుతున్న మెడికల్ కళాశాల మరియు వసపర్తి నిర్మించిన మెడికల్ కళాశాల కూడా గౌరీ శంకర్ కన్స్ట్రక్షన్ కు సంబంధించినవి వసపర్తిలో పూర్తయింది కానీ ఇక్కడ పూర్తి కాలేదు కాంట్రాక్టర్లు పనులు చేయాలంటే జీవన్ రెడ్డిని చూసి భయపడుతున్నారు..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు నెలలు జీవన్ రెడ్డి చెప్పింది వేదం గా నడిచింది.... ఎందుకు మెడికల్ కళాశాల కోసం రేవంత్ తో మాట్లాడి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయించలేదు. ఈ డిసెంబర్లో మెడికల్ కళాశాల ప్రారంభమవుతుంది.. విద్యార్థులతో మాట్లాడడం జరిగింది.. వారు అర్థం చేసుకున్నారు గాని స్థానిక సీనియర్ నాయకులు అర్థం చేసుకోవడం లేదు.. బోర్నపల్లి బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడం వలన డబ్బులు వాపసుపోయాయి.. జగిత్యాల నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించా.. విద్యార్థులకు లాభం చేకూరుతుంది. త్వరలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా ప్రారంభమవుతుంది.రోళ్ళా వాగు ప్రాజెక్టు ఆయా కట్ట కూడా జీవన్ రెడ్డి ఒక్కసారి అయినా ఎక్కరా..?అభివృద్ధి గురించి జీవన్ రెడ్డి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది..కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య..నియర్ నాయకులు జీవన్ రెడ్డి అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య దుయ్యబట్టారు.. అభివృద్ధి గురించి ఎక్కడైనా బి ఆర్ ఎస్ నాయకులతో చర్చకు సిద్ధంగత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెడికల్ . కళాశాలకు మొత్తం 120 కోట్ల అనవసరం ఉండగా కేవలం 14 కోట్ల రూపాయలు మాత్రమే మంజూరయ్యాయి.. డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం పాత బకాయిలు విడుదల చేయించాం.. సౌకర్యాల కొరకు 32 కోట్ల నిధుల మంజూరు కోసం కృషి చేస్తున్నాం.. నియోజకవర్గం లో జరిగిన ప్రతి అభివృద్ధి పని కాంగ్రెస్ హయాంలోనే జరిగింది.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ 200 కోట్లతో నిర్మిస్తుంటే అందులో ఆరు కోట్ల రూపాయల మట్టి ఎమ్మెల్యే అమ్ముకుంటున్నాడు అనడం ఎంతవరకు సమంజసం.. మీ హయాంలో రాజారాం గుట్ట నిర్వీర్యమైంది, నల్లగుట్ట క్రషర్ మీదే కదా..?మహిళలు పక్కన ఉన్నప్పుడు మాట్లాడే భాష సరిగ్గా ఉండాలి.. దేశం మొత్తం కేసీఆర్ అంత అవినీతిపరుడు లేడు అంటుంటే మీరు మాత్రం కెసిఆర్ తెల్ల కాగితం అంటున్నారు..

ముందస్తు దసరా బతుకమ్మ వేడుకలు





రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 9:

రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి, విశ్వశాంతి పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలైన ముందస్తు దసరా బతుకమ్మ పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మ పాటలతో, దాండియా, కోలాటాల నృత్యలతో పాఠశాల ఆవరణంలో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా పండగ నిర్వహిస్తారని....దసరా బతుకమ్మ రెండు పండుగలు మనకు ఐక్యతను, సోదరభావాన్ని నేర్పుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జూపల్లి వేణుగోపాల్, మచ్చ గంగాధర్, జూపల్లి తిరుపతి రావు, మచ్చ లలిత, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మైతాపూర్, కుర్మపల్లి పాఠశాలలో....

మండలంలోని మైతాపూర్ ఉన్నత పాఠశాలలో, కుర్మపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు రాజకిశోర్, ఇంచార్జ్ హెచ్ఎం వేముల మధు, కల్వకోట కార్తీక్ వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగరాజం, సిద్ధ గంగరాజం, రాపర్తి నర్సయ్య, వోడ్నాల ప్రియాంక తదితరులు పాల్గొన్నారు





ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల సాకారం



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 9:

ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం కానుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో సయ్యద్ హసీనా బేగం అహ్మద్ దంపతుల ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం అవుతోందని...ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగు గంగు అంజయ్య, ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మెన్లు తంగెళ్ల రమేష్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఏనుగు మల్లారెడ్డి, ఉపసర్పంచ్ రంజిత్, మందుల శ్రీనివాస్, కరీం, రమేష్, కోల శ్రీనివాస్, సురేందర్ నాయక్, ముకీద్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లో ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం

మండలంలోని సింగరావుపేట గ్రామంలో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి గాను 100కెవి ట్రాన్స్ఫార్మర్ ను శుక్రవారం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచ్ కృష్ణ మూర్తి, పాక్స్ చైర్మెన్లు తంగెళ్ల రమేష్, ఏనుగు మల్లారెడ్డి, ఎంపిడిఓ చిరంజీవి, ఏడిఈ సింధుర్ శర్మ, కోల శ్రీనివాస్, ఏఈ నవీన్, మాజీ సర్పంచ్ రాము, రవి గౌడ్, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టిన విద్యార్థినీ విద్యార్థులు





నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ చందన్ూచీవీ నర్సింగ్ కాలేజీ, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు మరియు ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను తమ ఆటపాటల ద్వారా చాటిచెప్పారు.విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, మన పండుగల ప్రాముఖ్యతను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనడం అభినందనీయమని ఈ సంద ర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు.కళాశాల ప్రాంగణమంతా పూల పరిమళం, బతుకమ్మ పాటలు, విద్యార్థుల కేరింతలతో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో బతుకమ్మ సంబరాలు కన్నుల పండువగా సాగాయి.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్లు కామిశెట్టి రామకృష్ణ, ఇంద్రసేన రెడ్డి, శ్రీనాథ్‌తో పాటు అధ్యాపకులు రవి, రాంబాబు, సత్యం, సతీష్, సత్యం, రజిత తదితరులు పాల్గొన్నారు.

రైతులు సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలు. -మేకలు, గొర్రెల బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలి.

జిల్లాలోని రిజర్వాయర్ల సామర్థ్యాల పెంపుతో నీటి వసతులు.-రైతులకు మేలు జరిగేలా శాస్త్రవేత్తలు కృషి చేయాలి.

ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు తగు చర్యలు అవసరం.-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.

గద్వాలలో ఘనంగా కిసాన్ మేళా.

గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 09)

రైతులు ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ ప్రకృతి వ్యవసాయంపై ఎక్కువగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ఆత్మ చైర్మన్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో గద్వాలలోని కెఎస్ ఫంక్షన్ హాల్ లో 'కిసాన్ మేళా' పేరుతో వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, రైతులు, శాస్త్రవేత్తలతో సమావేశ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథులు, ఇతర అతిథిలతో కలిసి వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక, ఉద్యాన, తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్టాల్స్ లో ఏర్పాటు చేసిన ఆయా యంత్రాలను, ఇతర ఉత్పత్తులను రైతులతో కలిసి తిలకించి ప్రశంసించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రైతులు ప్రతిభావంతులని, ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినప్పటికీ ఎంతో కష్టపడి వివిధ పంటలు సాగు చేయడం అభినందనీయమన్నారు. రైతులు డ్రోన్స్ ను వినియోగించుకోవాలని, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. యూరియా యాప్ ద్వారా రైతులకు యూరియా వాడకంపై అవగాహన కలిగించడం జరిగిందన్నారు. దాంతో హెక్టార్ కు సగటున 500 కేజీల వరకు యూరియా వినియోగాన్ని తగ్గించడంతో జిల్లా వ్యాప్తంగా సుమారుగా 2330 టన్నుల యూరియాను తగ్గించడం జరిగిందన్నారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో జిల్లా రైతుల సంక్షేమానికి అధికార యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. జిల్లాలోని పలు రిజర్వాయర్ల సామర్థ్యాన్ని ప్రభుత్వం పెంచడంతో రానున్న రోజుల్లో సాగు, తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ పంటకు మంచి డిమాండ్ ఉన్నందున ఉమ్మడి జిల్లాలోనే జోగులాంబ గద్వాల జిల్లా రైతులు అత్యధిక ఎకరాల్లో సాగు చేశారని కొనియాడారు. జిల్లాలో పాల ఉత్పత్తి పెరిగేలా ఆవులు, గేదెల పెంపకం చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు, మేకలు పెంచే వారికి ప్రయోజనం చేకూరేలా బీమా పథకాన్ని ప్రవేశపెట్టినందున సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో 80 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నందున ప్రభుత్వాలు రైతులకు ఎంతో ప్రాధాన్యత నివ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఏ పార్టీలు అధికారంలోకి వచ్చినా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పథకాలను పకడ్బందీగా అమలు చేస్తే అన్నదాతలకు మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్తు సరఫరా ఉండాలని, కనీసం 18 గంటలైన ఇవ్వాలన్నారు. రైతుల కష్టానికి తగిన ఫలితం రావాలంటే వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, రైతులు బాగుంటేనే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తాయని, ఆయా రంగాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.ఎల్ నినో వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందు చూపు అవసరమని, అధికారులు సకాలంలో సరైన అవగాహన కల్పించడం వలన అన్నదాతలు నష్టపోకుండా ఆరుతడి పంటలు సాగు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. శాస్త్రవేత్తలు కూడా రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని పరిశోధనలు చేయాలని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ సమస్త మానవాళి జీవనాధారానికి మూలం రైతులేనని కొనియాడారు. అన్నదాతలు ఒకప్పుడు పంటలతో పాటు పాడికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, రైతులు పాడి పరిశ్రమపై కూడా దృష్టి సారించేలా



సంబంధిత పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రోత్సహించాలన్నారు. మానవ తప్పిదాలతోనే పర్యావరణంలో కాలుష్యం పెరుగుతోందని అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ ను నిషేధించడమే కాక వాతావరణానికి హాని కలిగించే అన్ని కారకాలపై కొరడా ఝులిపించాలని ఫలితంగా భవిష్యత్తు తరాల మనుగడకు కృషి చేసిన వారమవుతామన్నారు. వర్షాలు సకాలంలో కురిస్తేనే రైతులు సుభిక్షంగా ఉంటారని, ఫలితంగా అన్ని రంగాలకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా రైతులకు మేలు జరిగేందుకు ఇటీవలే పలువురు ప్రజాప్రతినిధులు కర్ణాటక ముఖ్యమంత్రిని కలిసి ఆల్మట్టి డ్యాం నుంచి జూరాల ప్రాజెక్టుకు మూడు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరినట్లు గుర్తు చేశారు. నడిగడ్డను కరువు జిల్లాగా ప్రకటించాలని, అన్నదాతలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ఆదర్శ రైతులు ప్రకృతి వ్యవసాయం, ఇతర వినూత్న పద్ధతులతో చేస్తున్న పంటల సాగుపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, డీఏవో వీరప్ప, ఆత్మ డిప్యూటీ పీడీ జగ్గు నాయక్, గద్వాల పిఎసిఎస్ చైర్మన్ సుభాన్, ఇతర ప్రజా ప్రతినిధులు, పలువురు శాస్త్రవేత్తలు, అధికారులు, నేతలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి - వేములవాడ వంద పడకల ఆసుపత్రిలో మోకాళ్ల ఆపరేషన్లకు సీ-ఆర్మ్ మిషన్

వినికిడి పరీక్షలు, థెరపీ సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వినియోగంలోకి బేరా యంత్రం - సామూహిక సీమంతాలు, అన్న ప్రాసనలు



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 09

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు చిన్నారుల్లో పోషకాహార లోపం, పుట్టుకతో వచ్చే ఆరోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఏరియా ఆసుపత్రి ఆవరణలో 9వ పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామూహిక సీమంతాలు, అన్న ప్రాసనలు నిర్వహించారు. ఆసుపత్రిలో బేరా యంత్రాన్ని ప్రారంభించారు. డీ ఈ ఐ సీ కేంద్రంలో దాదాపు 18 మంది పిల్లలు ఫిజియోథెరపీ ద్వారా శారీరక ఇబ్బందులు దూరమై ఇప్పుడు నడుస్తున్నారని పలువురు తల్లితండ్రులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పోషణ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, నువ్వులు బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడంతో పాటు ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను తల్లుల మాదిరిగా అంగన్‌వాడీ టీచర్లు సంరక్షిస్తున్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా స్వయం సహాయక సంఘాల స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు సమకూరుస్తున్నారని వెల్లడించారు.

సమస్యలపై ప్రత్యేక దృష్టి

చిన్నారుల్లో వినికిడి లోపం, మాటలు రాకపోవడం, శారీరక ఎదుగుదలలో సమస్యలు వంటి లోపాలను చిన్న వయసులోనే గుర్తించి చికిత్స అందించడం ఎంతో ముఖ్యమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గతంలో గుర్తించిన కొంతమంది చిన్నారులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్, సరోజినీదేవి, ఈఎన్‌టీ వంటి ఆసుపత్రులకు పంపించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పేదరికం కారణంగా వైద్యం పొందలేని పరిస్థితి చిన్నారులకు ఎదురుకాకూడదని అవసరమైన వైద్య పరీక్షలు, ఫిజియోథెరపీ, ఇతర చికిత్సలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందులో భాగంగా వేములవాడ ఆసుపత్రిలోనే ప్రత్యేక థెరపీ సేవలు అందించేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. వినికిడి లోపాన్ని గుర్తించేందుకు ప్రత్యేక పరీక్షల నిర్వహణకు అవసరమైన గదిని ఏర్పాటు చేసి సేవలను ప్రారంభించినట్లు వివరించారు.

మోకాళ్ల ఆపరేషన్లకు సీ-ఆర్మ్ మిషన్

వేములవాడ వంద పడకల ఆసుపత్రిలో పేదలకు ఉచితంగా మోకాళ్లకు సంబంధించిన శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఆపరేషన్ల నిర్వహణలో సీ–ఆర్మ్ మిషన్ అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, తాజాగా మిషన్ అందుబాటులోకి వచ్చిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన పేదలకు ఉచితంగా మోకాళ్లశస్త్రచికిత్సలు అందిస్తున్నామని, వేములవాడ వంద పడకల ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఈ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు విద్యుత్ బిల్లుల భారం లేకుండా ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. చిన్నారుల్లో ఏవైనా ఆరోగ్య సమస్యలు కనిపించిన వెంటనే తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది సంబంధిత వైద్యులకు తెలియజేయాలని కోరారు. అవసరమైన వైద్య సహాయం అందిస్తామని పేర్కొన్నారు.

ప్రతి మంగళవారం 10 నిమిషాలు..

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ, వసతుల పెంపు తదితర అంశాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి నెలా తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని, దీంతో వారి బంగారు భవితకు బాటలు పడతాయని స్పష్టం చేశారు. ప్రతి నెల పిల్లల ఎత్తు, బరువు నమోదు చేయడంతో వారికి అంగన్వాడి కేంద్రంలో బాలామృతంతో పాటు ఇతర పోషక ప్రాంతాలు అందిస్తారని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్ధులు చెపుతారని వివరించారు.

తల్లులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు.

అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలి

5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపాల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. తాను ఆకస్మిక తనిఖీకి వచ్చినప్పుడు బేరా యంత్రం వినియోగంలో లేదని గుర్తు చేశారు. దానికోసం ప్రత్యేక గది, ఇతర ఏర్పాట్లను చేయించి.. వినియోగంలోకి తీసుకు వచ్చామని తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి -తిమ్మాపురం సబ్‌స్టేషన్ వద్ద బీజేపీ కిసాన్ మోర్చా ధర్నా - విద్యుత్ కోతలను నిరసిస్తూ ఆందోళన.. పలువురు బీజేపీ నాయకుల అరెస్ట్

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి
అక్టోబర్ 10 మీడియా టుడే న్యూస్

అధికారంలోకి వస్తే రైతులకు స్వర్గధామం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అన్నదాతలను నట్టేట ముంచిందని బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగానే రాష్ట్రంలో రైతులకు విద్యుత్ కష్టాలు ఎదురవుతున్నాయని ఆరోపించారు.బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీ నరసయ్య, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యక్రమ కన్వీనర్ మల్లాడి తిరుపతిరెడ్డి నేతృత్వంలో, జిల్లా అధ్యక్షులు దండు కిషన్ ఆధ్వర్యంలో తిమ్మాపురం సబ్‌స్టేషన్ వద్ద రైతులు, బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సరైన సమయంలో విద్యుత్ సరఫరా లేక వరి, పత్తి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రివేళల్లో విద్యుత్ కోసం రైతులు పొలాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందని, పాములు, తేళ్ల భయంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. అకాల వర్షాలు, విద్యుత్ కోతలతో నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా సందర్భంగా పోలీసులు బీజేపీ నాయకులు, కార్యకర్తలను అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య వాగ్వాదం



చోటుచేసుకుంది. అనంతరం పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు.ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు మార్తినేని ధర్మారావు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీ మేయర్ డాక్టర్ టి. రాజేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పడమట జగన్మోహన్ రెడ్డి, దేవర శీను, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతనకంటి శ్రీనివాస్ రెడ్డి, గంగారెడ్డి, యాదగిరిరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జలగం రంజిత్ రావు, సిద్ధం నరేష్, ముత్తిరెడ్డి కేశవ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బన్న ప్రభాకర్, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, అమృతరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ యూపీఎస్ నీర్నంలలో బతుకమ్మ సంబరాలు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 09:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట మండలంలోని నీర్నంల ఎంపీ యూపీఎస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి .విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. బతుకమ్మ పండుగ యొక్క తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల గూర్చి ప్రధానోపాధ్యాయులు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రవి,ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, లింగస్వామి, మాధవి,కృపారాణి,నవ్య, నవనీత ఏఎంసీ చైర్మన్, విద్యార్థులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ మండల రైతు వేదికలో వేరుశనగ విత్తనాల పంపిణీ



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా
హుస్నాబాద్ మండల రైతు వేదికలో శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్నీ మండల ప్రత్యేక అధికారి కొండల్ రెడ్డి,వ్యవసాయ అధికారి వేల్పుల పూజ ,మున్సిపల్ చైర్మన్ చైర్మన్ దండి లక్ష్మి గారు,వైస్ చైర్మన్ చిత్తారి పద్మ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని రైతు వేదిక ద్వారా వేరుశనగ విత్తనాల పంపిణీ కొనసాగుతున్నట్లు తెలిపారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్--ఆయిల్ సీడ్స్ (టీవీజూ-హూ) కింద కదిరి లేపాక్షి--1812 రకం వేరుశనగ విత్తనాలను100 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలానికి మొత్తం 120 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు మంజూరైనట్లు తెలిపారు. ఒక సంచి 30 కిలోలు అర్ధ ఎకరాకు, రెండు సంచులు 60 కిలోలు ఒక ఎకరాకు సరిపోతాయని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పలు గ్రామ సర్పంచులు,ఆవీజ డైరెక్టర్లు,రైతులు మడప యాదవరెడ్డి ఎలకంటి మహేందర్ రెడ్డి, మెరుగు రమ, ఏఈఓలు స్వామి, విజయ్, సంగీత తో పాటు పలువురు రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రగతి విద్యాలయం నేరేడుచర్ల సూర్యాపేట జిల్లాబతుకమ్మ సంబరాలు



తెలంగాణ ఆడపడుచుల పండగ అయినటువంటి బతుకమ్మను ప్రగతి విద్యాలయంలో అంగరంగ వైభవంగా, తీరొక్క రంగుల పూలతో బతుకమ్మని పేర్చి విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ తెలంగాణ బతుకమ్మపాటలతో చిన్నారులు ఆడి,పాడి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ కొప్పుల భాస్కర్ రెడ్డి సార్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రగతి విద్యార్థినీ విద్యార్థులచే సహజసిద్ధమైన పూలతో బతుకమ్మలను చిన్నారులతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా వివిధ రంగుల పూల తో మాత్రమే బతుకమ్మలని పేర్చాలని పర్యావరణాన్ని పర్యవేక్షించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కొప్పుల భాస్కర్ రెడ్డి గారు, ప్రగతి ఉపాధ్యాయ బృందం, మరియు ప్రగతి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో విద్యార్థులకు మెరుగైన వైద్య విద్యను అందించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ పట్టణం:(మీడియా టుడే)
అక్టోబర్ 09, 2026

ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పన, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు అవసరమైన ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చినప్పుడే వారి సామర్థ్యాలు పెరుగుతాయని, అలాగే వారు మంచి వైద్యులుగా తీర్చిదిద్దబడతారని పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. వైద్య కళాశాలలోని విద్యార్థుల సంఖ్య, వారి విద్యా సంబంధిత విషయాలను అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు నిర్దేశిత పరీక్షలను నిర్వహిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆయా విభాగాల్లో అవసరమైన వైద్య సేవలను అందించేందుకు కావలసిన పరికరాలన్నీ ప్రాధాన్యత క్రమంలో సమకూర్చుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ రాజేందర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, డిసిహెచ్ఓ కాశీనాథ్, ఇతర అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మలగన్న అమ్మవునువ్వే

(దుర్గామాత పాట)



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 09
రామన్నపేట,ప్రతినిధి

గడ్డం శ్రీను కలం నుండి జాలువారిన మరో అద్భుతమైన ఆణిముత్యపు పాట "అమ్మలగన్న అమ్మవునువ్వే"(దుర్గామాత పాట) దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రెండు రోజుల్లో మీ ముందుకు రాబోతుంది. లిరిక్ రైటర్ గడ్డం శ్రీను,సింగర్స్: మాసంపల్లి పద్మ, చకిలం కవిత,అంతటి రమ్య. మ్యూజిక్ సౌండ్ మిక్సింగ్ చరణ్, సంగీతం: ఎల్ నగర్ రవి మ్యూజిక్ స్టూడియో ఈ పాట అందరికీ నచ్చుతుందని ప్రతి ఒక్కరు ఈ పాటను ఆదరించాలని, ఆశీర్వదించాలని, ఆ దుర్గామాత వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని జి.ఎస్.పి మ్యూజికల్ చానల్ గడ్డం శ్రీను తెలియజేశారు.

భైంసా విద్యార్థికి వైద్య విద్యలో అవకాశం

భైంసా అక్టోబర్ 09 మీడియా టుడే జిల్లా ప్రతినిది



. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని రాహుల్ నగర్‌కు చెందిన జాదవ్ సోమాజీ కుమారుడు అఖిల్ జాదవ్ ఇటీవల నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో 412 మార్కులు సాధించి, సంగారెడ్డిలోని ఎం.ఎన్.ఆర్. వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ వైద్య విద్య అభ్యసించేందుకు సీటు సాధించాడు. ఈ సందర్భంగా అఖిల్‌ను గాలి రాజన్న ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు, మాజీ భీమ్ ఆర్మీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు హౌజేకర్ ప్రకాష్, భైంసా పట్టణ సామాజిక కార్యకర్త సుంకేట శ్రీనివాస్ కలసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.అఖిల్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు వైద్య సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

మిదాని డిపోలోTWUకు మద్దతుగా
కాంగ్రెస్ నాయకుల ప్రచారం

బాణం గుర్తుకు ఓటు వేసిఎఔఖను గెలిపించాలని కార్మికులకు చిగిరింత నర్సింహారెడ్డి విజ్ఞప్తి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 09 న్యూస్

ఎ+ూ=ాజ యూనియన్ గుర్తింపు ఎన్నికల సందర్భంగా మిదాని డిపోలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (ఎఔఖ) అధికారిక గుర్తు అయిన బాణం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్మికులను కోరారు.డిపోలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులతో మాట్లాడిన చిగిరింత నర్సింహారెడ్డి.. కార్మికుల హక్కుల సాధన కోసం ఎఔఖకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులందరూ ఐక్యంగా నిలిచి బాణం గుర్తుకు ఓటు వేయడం ద్వారా యూనియన్‌కు తమ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మిదాని డిపో గౌరవ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

వాణినికేతన్ హైస్కూల్లో ఘనంగా ముందస్తు బతకమ్మ వేడుకలు



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 09

: మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో ముందస్తు బతకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, తల్లులు ఇంటి వద్ద పెర్చుకొని వచ్చిన తీరొక్క పూలతో కూడిన బతుకమ్మలను ఉంచి ఆడి పాడారు. మహిళల కోలాటం, దాండియా నృత్యాలతో సందడి చేశారు. సాంప్రదాయ దుస్తులు ధరించి వచ్చిన విద్యార్థినీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం బతుకమ్మలను గ్రామ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలని అన్నారు. పూలను దేవతగా భావించి పూజించే పండుగే బతుకమ్మ పండుగ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయినీలు సుమంగళి, శోభ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, రేణుక, జలజ, శాంత, పద్మ, స్వాతి, రేణుక, సునీత, ఉష, షమీమా, శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, తిరుపతి, రాజుల తో పాటు విద్యార్థుల తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలన

జింకల బావి కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశాలు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 09 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని సరూర్‌నగర్ డివిజన్, డాక్టర్స్ కాలనీ డివిజన్‌కు సంబంధించిన జింకల బావి కాలనీలో నెలకొన్న ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.కాలనీలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన సమస్యలపై స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.అనంతరం సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, కాలనీలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టి, కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

ఈ పండుగకు అధికారిక గుర్తింపునిచ్చిన ఘనత కెసిఆర్ దే.

ప్రజలందరికీ బతుకమ్మ, శరన్నవరాత్రుల శుభాకాంక్షలు.

మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.



సూర్యాపేట, అక్టోబర్ 09. మీడియా టుడే :

మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులందరికీ మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం పితృ అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు ఆదివారం నుంచి ప్రారంభమయ్యే దేవి శరన్న వరాత్రోత్సవాలు ఐక్యతతో, ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎక్కడా లేనివిదంగా ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో ఖండాంతరాలకు విస్తరించిందని తెలిపారు. పోరాడి సాధించిన తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపునిచ్చి అధికారికంగా నిర్వహించుకునేలా చేసిన ఘనత ఆనాటి మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఆనాటి నుంచే బతుకమ్మ పర్వదినాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. ఎంగిలి పువ్వు తో ప్రారంభమయ్యే బతుకమ్మ, దేవీ నవరాత్రుల పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

భూభారతి లీ సర్వేతో భూ వివాదాలకు చెక్!

సోమవారం నుంచి బీజీ వెంకటాపూర్‌లో సర్వే ప్రారంభం

రైతులు సహకరించాలి: ఆర్డీవో చంద్రకళ



జగదేవ్‌పూర్, అక్టోబర్ 9 (మీడియా టుడే):

ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న భూ వివాదాలకు భూభారతి రీ సర్వేతో పరిష్కారం లభించే అవకాశం ఉందని గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ పేర్కొన్నారు. బీజీ వెంకటాపూర్‌లో సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.గ్రామంలో వచ్చే సోమవారం నుంచి రీ సర్వే ప్రారంభమవుతుందని, మొత్తం 700 ఎకరాల్లో 200 ఎకరాలు ప్రభుత్వ భూమి, 500 ఎకరాలు పట్టా భూమి ఉన్నట్లు తెలిపారు. తొలుత గ్రామ సరిహద్దులు, అనంతరం పట్టా భూముల హద్దులను గుర్తిస్తారని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన రైతులు సైతం సర్వే సమయానికి గ్రామానికి చేరుకోవాలని సూచించారు. భూ వివాదాల పరిష్కారానికి రైతులందరూ రీ సర్వేలో పాల్గొని అధికారులకు సహకరించాలని ఆర్డీవో కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మల, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫాహెద్, ఉప సర్పంచ్ బాబు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచన విరమించుకోవాలి

5420 కోట్ల ట్రూ ఆప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలి-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను డిమాండ్.



నిడమానూరు మండలం, నల్లగొండ జిల్లా, మీడియా టుడే నల్లగొండ బ్యూరో

ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్ సి) ట్రూ ఆఫ్ పేరుతో విద్యుత్ చార్జీలను పెంచే ఆలోచన విరమించుకోవాలని, ట్రూ ఆఫ్ పేరుతో 5,420.23 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. నవంబర్ 15 నుండి 18 వరకు నలగొండలో జరిగే అఖిలభారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల జయప్రదాయాన్ని కోరుతూ శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలతో ప్రజలు ఆర్థిక పరిస్థితి దిగజారి సతమతం అవుతున్నారని మరో పక్క ఎల్ నినో కరువు వెంటాడుతున్న సమయంలో విద్యుత్ ఛార్జీలు పెంచడం మూలిగే నక్కపై తాటిపడ్డ చందంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ శాఖల నుండి 57,336 కోట్ల బకాయిలు వసూలు చేయకుండా ప్రజలపై భారాలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచన విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. కరెంటు కోతలతో పంట పొలాలు ఎండిపోతున్నా యని, రైతులకు 7 గంటలకు రెంట్ కూడా ఇవ్వటం లేదని వచ్చి పోయే కరెంటుతో స్టార్టర్, మోటర్లు కాలిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులకు నిరంతరాయంగా కరెంటు ఇచ్చి పంట పొలాలను కాపాడాలని కోరారు.రైతు సంఘం జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 15న నల్లగొండలో జరిగే బహిరంగ సభకు రైతాంగం ప్రజలు రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.జాతీయ మహాసభల్లో వ్యవసాయ రంగం రక్షణ, రైతుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన ఉద్యమ కార్యచరణలు ఈ మహాసభల్లో చర్చించి రూపొందిస్తామని అన్నారు. ఈ మహాసభల జయప్రదానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య,వింజమూరు శివ,ముత్యాల కేశవులు, కోటేష్ ,యాదయ్య ,సైదమ్మ ,మేరమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ ఆదిల్ అలీ ఏకగ్రీవ ఎన్నిక



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) , అక్టోబర్ 9: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని మహేశ్వరం పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడిగా మహేశ్వరం మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా శుక్రవారం మహేశ్వరంలో నిర్వహించిన కార్యక్రమంలో జామా మసీదు ఇమామ్ సయ్యద్ అహ్మద్ అలీ నూతన కమిటీ కార్యవర్గాన్ని సన్మానించి, బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వక్ఫ్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ సమీర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా హాజరయ్యారు.అలాగే మహేశ్వరం గ్రామపంచాయతీ ఐదో వార్డు సభ్యుడు షేక్ ఆజామ్, మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ జావీద్, కమిటీ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ ఖలీక్, షేక్ అస్లాం బావజీర్, మహమ్మద్ హనీఫ్, మహమ్మద్ గులాం దస్తగిరి హాజీ, మహమ్మద్ సల్మాన్ ఖాన్, మహమ్మద్ అజ్గర్ పాషా, జామా మసీదు మౌజన్ మహమ్మద్ ముస్తాక్ ఖాదిరి పాల్గొన్నారు.గ్రామ పెద్దలు మహమ్మద్ అహ్మద్ పాషా, సయ్యద్ ఉస్మాన్ అలీ, మహమ్మద్ సాజిద్ మీర్జా, సయ్యద్ రషీద్ అలీ, మహమ్మద్ షానవాజ్‌తో పాటు పలువురు ముస్లిం మత పెద్దలు, నాయకులు, స్థానికులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

వృద్ధుల సంరక్షణకు చట్టం పకడ్బందీగా అమలు
డే కేర్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ఐడీఓసీలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

వృద్ధులకు సన్మానం, వృద్ధుల చట్టంపై అవగాహన




రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 09

వయోవృద్ధుల, తల్లితండ్రుల సంరక్షణకు చట్టం పకడ్బందీగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వయో వృద్ధుల, తల్లితండ్రుల సంక్షేమానికి అమలు చేస్తున్న చట్టాలు, పథకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మణాచారి వృద్ధుల సంరక్షణ చట్టాలు, ఉపయోగాలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వృద్ధుల నుంచి గౌరవం, మర్యాద, సంస్కృతి, సంప్రదాయాలు, విశేషమైన అనుభవాలు ఇప్పటి తరం వారు తీసుకోవాలని సూచించారు. వృద్ధులు తాము జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తిని మొత్తం తమ పిల్లల పేరిట చేయవద్దని సూచించారు. ఒకవేళ చేయాల్సి వస్తే తమ సంరక్షణ చూడకపోతే వెనక్కి తీసుకుంటామనే నిబంధన పెట్టి చేయాలని తెలిపారు. వృద్ధ మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. జిల్లాలో 469 సంఘాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. వృద్ధ మహిళలు చేరాలని, సంఘటితంగా ఉండాలని పిలుపు నిచ్చారు. వృద్ధులు తమ మనుమడు, మనుమరాలు కు నీతి కథలు, మంచి అలవాట్లు తెలియజేయాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డే కేర్ సెంటర్ సేవలు ఉన్నాయని తెలిపారు. వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. వృద్ధులు సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలని కోరారు. సంఘాలుగా ఉండాలని సూచించారు.

వృద్ధులు సంప్రదించాలివృద్ధులు తమకు వచ్చిన ఇబ్బందులు తెలియజేసేందుకు పోలీస్ స్టేషన్ కు రావచ్చని ఎస్పీ మహేష్ బి గితె తెలిపారు. పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని వివరించారు. వారికి అండగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మణాచారి, ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సౌమ్య, వృద్ధ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ల ఫోరం నకిరేకల్ నియోజకవర్గ కో-ఇన్‌చార్జిగా చిన్నపాక రమేష్ ఎన్నిక

వార్డు సభ్యులకు నెలకు రూ.3 వేల గౌరవ వేతనం ఇవ్వాలి: రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గనగాని రమేష్



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 09:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట: స్థానిక పట్టణంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన వార్డు మెంబర్ల ఫోరం సమావేశంలో నకిరేకల్ నియోజకవర్గ కో-ఇన్‌చార్జిగా చిన్నపాక రమేష్‌ను నియమించారు. ఈ నియామకాన్ని తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గనగాని రమేష్ ప్రకటించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం కమిటీ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గనగాని రమేష్ మాట్లాడుతూ వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే వార్డు మెంబర్ల ఫోరం ప్రధాన లక్ష్యమని తెలిపారు. వార్డు సభ్యులకు నెలకు కనీసం రూ.3,000 గౌరవ వేతనం అందించాలని, ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి వార్డు సభ్యుడికి హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని,వార్డు సభ్యుడు మరణించిన తదనంతరం వారి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.అలాగే గ్రామస్థాయిలో ఏర్పాటు చేసే శిలాఫలకాలపై వార్డు సభ్యుల పేర్లను నమోదు చేయాలని కోరారు.వార్డు సభ్యులకు తగిన గుర్తింపు,గౌరవం కల్పించడంతో పాటు వారి హక్కుల సాధన కోసం ఫోరం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

మన్సాన్‌పల్లిలో హజ్రత్ సయ్యదిన మహబూబ్ సుభాని ఉర్స్-ఎ-షరీఫ్ ఘనంగా నిర్వహణ



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 09 న్యూస్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మన్సాన్‌పల్లి గ్రామంలో గురువారం (అక్టోబర్ 8) రాత్రి హజ్రత్ సయ్యదిన మహబూబ్ సుభాని రహమతుల్లా అలై ఉర్స్-ఎ-షరీఫ్, గంధోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందరికీ కలగాలని ప్రార్థించారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో, పిల్లాపాపలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ప్రార్థించినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మన్సాన్‌పల్లి గ్రామ ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ నసీర్ పాషా, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, మహేశ్వరం చోటి మసీదు మౌజాన్ సాహెబ్ సయ్యద్ షబాజ్ అలీ పాల్గొన్నారు.అలాగే గ్రామ ముస్లిం పెద్దలు మహమ్మద్ అబ్దుల్ ఘనీ, మహమ్మద్ ఇసాక్ అన్సారీ, మహమ్మద్ వజీర్, మహమ్మద్ గౌస్, మహమ్మద్ అజీజ్, మహమ్మద్ అహ్మద్, ఎండి మహమ్మద్, మహమ్మద్ గఫూర్‌తో పాటు యువకులు మహమ్మద్ ఆబేద్, మహమ్మద్ ఖాజా పాషా, మహమ్మద్ జమీర్, మహమ్మద్ సమీర్, మహమ్మద్ రహమత్, మహమ్మద్ సాదత్, మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాలు అందచేత



నడిగూడెం, అక్టోబర్ 09. మీడియా టుడే;

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఇల్లు లేని నిరు పేదల కు సొంతిశీటిని నిర్మించి ఇవ్వాలి అని ఇందిరమ్మ ఇల్లు పథకం లో భాగంగా కోదాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి ఆదేశానుసారం నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామం లో శుక్రవారం రోజు ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులకు మంజూరి పత్రాలను గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ లు గ్రామ పంచాయతీ కార్యాలయం లో లబ్ధి దారులకు అందచేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరు పేదలకు ఈ పథకం ద్వారా సొంతింటి కలను నిజం చేసుకునే అవకాశం కలుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు పరచి నిరు పేద ప్రజలకు అందగా ఉంటుందిఅని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి, వార్డ్ నెంబర్లు గ్రామ ఫిల్డ్ అసిస్టెంట్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



నడిగూడెం, అక్టోబర్ 09. మీడియా టుడే;

నడిగూడెం మండలం రామాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హరిజనవాడ నందు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అందరూ రకరకాల పూల తోటి బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చి బతుకమ్మల నందు గౌరమ్మ లను నిలిపి, బతుకమ్మ పాటలకు ఆకర్షణీయంగా నృత్యాలను చేస్తూ అలరించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామండ్ల గోపయ్య, సహ ఉపాధ్యాయులు బండ్ల ఏడుకొండలు విద్యార్థులతో కలిసి సంతోషంగా బతుకమ్మ సంబరాలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించడం జరిగింది. వివిధ రకాల పూలతో బతకమ్మలను సహజసిద్ధంగా పూసిన పూలతో బతుకమ్మలను తయారు చేయడం ఆ పూలతో తయారైన గౌరమ్మకు పూజలు చేయడం మన సంస్కృతికి గొప్ప వరం అని వివరించడం జరిగింది. ఈ రోజుల్లో ప్రతి వేడుకలలో ఎక్కడ చూసినా కృత్రిమ రసాయనాలతో పర్యావరణం హాని కలిగిస్తున్నారు. ఎటువంటి కృత్రిమమైన వాటిని వాడకుండా కేవలం సహజ సిద్ధంగా పూసే పువ్వులను వినియోగిస్తూ ప్రకృతిని ఆరాధించడం ఈ పండుగ యొక్క గొప్పతనం అని సహ ఉపాధ్యాయులు బండ్ల ఏడుకొండలు పేర్కొన్నారు.

ఒకే కుటుంబంలో ముగ్గురి మృతి

మనూరు మండలంలో విషాదం



సంగారెడ్డి జిల్లా -- మనూరు మండల్ కేంద్రంలో:సంగారెడ్డి జిల్లా మనూరు గ్రామ శివారులో బట్టలు ఉతకడానికి వెళ్లి నీటిలో మునిగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.మృతులను నరసింహారెడ్డి (45), సంగమేశ్వర్ రెడ్డి (42), కృష్ణవేణి (38)గా గుర్తించారు. గాలింపు చర్యల్లో నరసింహారెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి మృతదేహాలను బయటకు తీశారు. నరసింహారెడ్డి భార్య కృష్ణవేణిని చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.నరసింహారెడ్డి కుమారుడు హర్షవర్ధన్ జరిగిన సంఘటనను గ్రామస్తులకు తెలియజేయడంతో వారు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ఇద్దరు కుమారులతో నరసింహారెడ్డి దంపతులు..నరసింహారెడ్డి, కృష్ణవేణి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మరోవైపు, సంగమేశ్వర్ రెడ్డికి విడాకులు అయినట్లు తెలిసింది. ఆయనకు పిల్లలు లేరు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనతో మనూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

ఉప్పల్‌లో భారత్--వెస్టిండీస్ క్రికెట్ పోరు

హెచ్‌సీఏ భారీ ఏర్పాట్లు -- అక్టోబర్ 14న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో మ్యాచ్

- రూ.750 నుంచి టికెట్ ధరలు.. మెట్రో ప్రయాణానికి సూచన

భద్రత, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 9

: ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో అక్టోబర్ 14, 2026న జరగనున్న భారత్--వెస్టిండీస్ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు మౌలిక సదుపాయాలు, పిచ్ తయారీ, విద్యుద్దీపాలు, అగ్నిమాపక భద్రత, క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు హెచ్‌సీఏ కార్యదర్శి ఎం. జీవన్ రెడ్డి వెల్లడించినట్లు సమాచారం.మ్యాచ్ టికెట్ ధరలు రూ.750 నుంచి ప్రారంభమవుతాయని, టికెట్ల విక్రయాలకు టికెట్ జెనీ అధికారిక భాగస్వామిగా వ్యవహరిస్తోందని నిర్వాహకులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్‌ఈపీ)తోనూ హెచ్‌సీఏ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు.మ్యాచ్ రోజున స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రేక్షకులు హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించాలని నిర్వాహకులు సూచించారు. మ్యాచ్ ప్రారంభానికి కనీసం రెండు గంటల ముందే స్టేడియానికి చేరుకోవాలని కోరారు. భారీ సంఖ్యలో ప్రేక్షకులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, రవాణా ఏర్పాట్లపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

అంగన్వాడి చిన్నారులచే బతుకమ్మ

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 9):



అచ్చంపేట పట్టణంలోని 17వ వార్డులో గల 10వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులు దసరా మహోత్సవాల ప్రారంభ సందర్భంగా బతుకమ్మను ఏర్పాటు చేసి ఆటపాట నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ సంధ్య మాట్లాడుతూ పోషణ మాసం సందర్భంగా ప్రతి ఒక్కరు ఆకుకూరలు, కూరగాయలు, తినాలని కూరగాయలతో బతుకమ్మను ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్య, చిన్నారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

- అక్టోబర్ 10న హేమానగర్ ఫీడర్ పరిధిలో గంటపాటు విద్యుత్ నిలిపివేత

- 33 కేవీ టవర్ ఏర్పాటు పనుల నేపథ్యంలో విద్యుత్ కోత

మీడియా టుడే, చిల్కానగర్, అక్టోబర్ 9

33 కేవీ టవర్ ఏర్పాటు పనుల కారణంగా అక్టోబర్ 10, శనివారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు హేమానగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు చిల్కానగర్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.విద్యుత్ సరఫరా నిలిచిపోయే ప్రాంతాలు: సాయి భవాని నగర్, గాయత్రి హిల్స్, మల్లయ్య నగర్, వాసవి నగర్, సప్తగిరి కాలనీ, నార్త్ బాలాజీ హిల్స్, హేమానగర్, తిరుమల మెడోస్, రెడ్డీస్ కాలనీ.విద్యుత్ అంతరాయం కారణంగా కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లామీడియా టుడే,అక్టోబర్ 09:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థినిలు అందరూ ఉత్సాహంగా, సంతోషంగా సంప్రదాయ వస్త్రధారణతో బతుకమ్మ వేడుకల్లో క్రియాశీలకంగా పాల్గొన్నారు. రంగు రంగుల పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసి,ఉత్సాహంగా ఉల్లాసంగా ఆనందంగా బతుకమ్మ పాటలతో వేడుకలను జరుపుకున్నారు.తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కళాశాలలో ఇలా అందరూ కలిసి వేడుకగా చేసుకోవడం ఎంతో ఆనందదాయకం.ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగదీష్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ అశోక్ కుమార్,అశోక్ రెడ్డి మరియు కళాశాల సిబ్బంది ప్రసూన దేవి,పున్నారావు,మాలే వెంకట్ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి,కిరణ్,నరసింహ రావు,శ్రీకాంత్,నగేష్,నిర్మల,కవిత,రాజేశ్వరి,ఉపేందర్ రావు వి,ఉమారాణి, కరుణ, నాగమణి, పరశురాం,శ్రవణ్ లు పాల్గొన్నారు.

ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



మణుగూరు,అక్టోబర్ 09(మీడియా టుడే):

ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థులు తమ ఇళ్ల నుంచి వివిధ రకాల రంగురంగుల పూలను తీసుకువచ్చి, వాటితో బతుకమ్మలను అందంగా పేర్చారు. బతుకమ్మలపై పసుపుతో తయారు చేసిన గౌరమ్మను ప్రతిష్ఠించి, పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మలను ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు బతుకమ్మల చుట్టూ చేరి కోలాటాలు ఆడుతూ, పాటలు పాడుతూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు.పాఠశాల కరస్పాండెంట్ ఎం.డి. షరీఫ్ మాట్లాడుతూ,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, పండుగల ప్రాముఖ్యతను వారికి వివరించేందుకు ఇటువంటి వేడుకలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలు

చేవెళ్ల, అక్టోబరు 9 (మీడియా టుడే)



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత మార్గదర్శకత్వంలో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వేడుకలను నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ ఆడుతూ సందడి చేశారు. దీంతో కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో తెలంగాణ సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు ఐక్యత, సామాజిక బాధ్యత వంటి విలువలను బలపరుస్తాయని తెలిపారు.కార్యక్రమ సమన్వయకర్తగా శ్రీమతి ఎ. కవిత వ్యవహరించారు. కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు.

ఎండనుండి రక్షణ కల్పించేందుకు వృద్ధురాలికి గొడుగులు వితరణ

భద్రాచలం,అక్టోబర్ 09(మీడియా టుడే):



పట్టణంలోని పాత మార్కెట్ సెంటర్లో రోడ్డు పక్కన ఎండలో వీధి వ్యాపారం చేసుకునే వృద్ధురాలికి రెండు గొడుగులు వితరణ చేయడం జరిగిందని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అన్నారు.గురువారం సాయంత్రం భద్రాచలంలోని పాత కూరగాయల మార్కెట్ సందర్శించిన సమయంలో ఎటువంటి రక్షణ లేకుండా రోడ్డుపై ఎండలో కూరగాయలను అమ్ముతున్న వృద్ధురాలని చూసి ఆమెకు ఎండ నుండి రక్షణ కల్పించడానికి గొడుగులు అందించానని తెలిపారు. వీధిలో కూరగాయల వ్యాపారం చేసుకునే వారు తగిన రక్షణ సౌకర్యాలు కల్పించుకొని వ్యాపారాలు చేసుకోవాలని ఎండన బారిన పడి అనారోగ్యానికి గురి కావద్దని ఆయన అన్నారు.

పెర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో అంగరంగ వైభవంగా ముందస్తు సద్దుల బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబంగా వేడుకలు

బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో సందడి చేసిన ఉపాధ్యాయురాలు విద్యార్థినులు




మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 9

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని పెరిక పల్లి హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సద్దుల బతుకమ్మ వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినుల సందడి, బతుకమ్మ పాటలు, వాయిద్యాలతో పాఠశాల ప్రాంగణము మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే ఉమాదేవి ప్రతిభ ప్రభావతి లక్ష్మి సౌమ్య విద్యార్థినుల సమక్షంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో రంగురంగుల పూలతో బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం బతుకమ్మకు పూజలు నిర్వహించి, సద్దులను నైవేద్యంగా సమర్పించారు.సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినుల సందడిబతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకుని విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారుల ఆటపాటలు, ఉత్సాహభరితమైన నృత్యాలతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది.డప్పు వాయిద్యాలతో ఉత్సాహంబతుకమ్మ పాటలకు అనుగుణంగా వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డిజె సౌండ్ మోతకు విద్యార్థులు, విద్యార్థినులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయినులు, తల్లిదండ్రులు సైతం విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం ఆద్యంతం సందడిగా సాగింది.విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిపై అవగాహనఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని గౌరవించే గొప్ప సంప్రదాయం బతుకమ్మలో అంతర్లీనంగా ఉందన్నారు. విద్యార్థులకు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యతను కూడా తెలియజేయాల్సిన బాధ్యత విద్యాసంస్థలపై ఉందని తెలిపారు.పండుగల ద్వారా సంప్రదాయాల పరిరక్షణప్రస్తుత ఆధునిక కాలంలో పాశ్చాత్య సంస్కృతి ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో మన ప్రాంతీయ పండుగలు, జానపద సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు పరిచయం చేయడం ఎంతో అవసరమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. అందులో భాగంగానే విద్యార్థుల భాగస్వామ్యంతో బతుకమ్మ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి పట్ల గౌరవం, సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు.తల్లిదండ్రుల భాగస్వామ్యంతో మరింత ఘనంగాఈ వేడుకల్లో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం విశేషంగా నిలిచింది. తమ పిల్లలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థుల ప్రతిభను, సాంస్కృతిక ఆసక్తిని వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.బతుకమ్మలతో విద్యార్థినులు చేసిన సంప్రదాయ నృత్యాలు, పాటలు, డప్పు వాయిద్యాల నడుమ సాగిన వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమం చివరి వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే ఉమాదేవి, ఉపాధ్యాయులు ప్రభావతి గోదాదేవి, ప్రతిభ, లక్ష్మి ,సౌమ్య, అంగన్వాడి టీచర్లు సమత, మమత, శ్రీలత, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

డఫోడిల్స్ హైస్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ చింతల నరేందర్



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి పాలడుగుల రవి అక్టోబర్ 10 మీడియా టుడే న్యూస్

నర్సంపేట డఫోడిల్స్ హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వివిధ రకాల పూలను తీసుకువచ్చి అందంగా బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి ఆటలు, పాటలతో సందడి చేస్తూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులు తెలుసుకోవడం అభినందనీయమన్నారు.విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలకు ఘనంగా ముగింపు పలికారు.

పేర్కపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 9

సైదాపూర్ మండలం పెరిక పల్లి అంగన్వాడి రెండో కేంద్రంలో అంగన్వాడీ టీచర్ తిప్పని మమత ఆధ్వర్యంలో బతుకమ్మ ను రంగు రంగుల పూలతో పేర్చి సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని సంబరాలను అంబరాన్నంటేలా జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థుల తల్లి లు పాల్గొన్నారు

వల్లంపట్ల గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఘన సన్మానం

దాచారం గ్రామంలో ఆశావర్కర్ల కు సన్మానం

ఇల్లంతకుంట మండల రిపోర్టర్

మీడియా టుడే , అక్టోబర్ 09





ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలను భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా సీనియర్ నాయకురాలు కొలనూరు ముత్తవ్వ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య, రాజు శ్రీశైలం, చీమలగొట్టు శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొలనూరు ముత్తవ్వ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని అన్నారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, మహిళల సంక్షేమం కోసం అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని పేర్కొన్నారు.

దాచారం గ్రామంలో ఆశా వర్కర్ల కు సన్మానం

గ్రామీణ ప్రజారోగ్య పరిరక్షణలో ఆశా కార్యకర్తల సేవలు అభినందనీయం అని మండల బిజెపి మహిళామోర్చ అధ్యక్షురాలు మారవేణి దివ్య అన్నారు గ్రామానికి చెందిన ఆశా కార్యకర్తలు కట్కూరి కస్తూరి, గజ్జల అరుణ లను భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మారవేణి దివ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని అన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఆశా కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలను గుర్తించి తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ కొడుముంజ అరుణ దూర్మిట్ల ముత్తవ్వ అంగన్వాడి ఆయా నరికే గౌరవ్వ బీజేపీ మండల నాయకురాలు అలవాల భారతి భారతీయ జనతా పార్టీ 279 దాచారం గ్రామ శాఖ అధ్యక్షులు మారవేణి రాజు సీనియర్ నాయకులు నరికే మహేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణకు సమష్టి కృషి అవసరం

- పరిశ్రమలు, శాస్త్రవేత్తలు, ప్రభుత్వ సంస్థల సమన్వయం కీలకం

- చెరువుల పునరుద్ధరణలో ప్రజల భాగస్వామ్యం అవసరం



మీడియా టుడే, హబ్సిగూడ, అక్టోబర్ 08:

పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి వనరుల పునరుద్ధరణకు పరిశ్రమలు, శాస్త్రవేత్తలు, ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఎకోరెస్--2026 సదస్సులో నిపుణులు సూచించారు. ఆధునిక సాంకేతికతతో పర్యావరణ వ్యవస్థలను కాపాడాలని పేర్కొన్నారు.సీఎస్ఐఆర్--నీరి డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకట మోహన్ సదస్సుకు స్వాగతం పలికారు. సీఎస్ఐఆర్--ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస రెడ్డి పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ పరిశోధనల ప్రాధాన్యాన్ని వివరించారు. సదస్సు అతిథి ఎస్.ఎన్. శాస్త్రి పరిశ్రమల్లో పర్యావరణహిత విధానాలను ప్రోత్సహించాలని సూచించారు.హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెరువుల పునరుద్ధరణకు హైడ్రా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. పద్మశ్రీ డాక్టర్ ఏకలవ్య శర్మ హిమాలయ పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ పద్ధతులు, ఆధునిక సాంకేతికతతో పాటు స్థానిక ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, శాస్త్రవేత్తలు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని నిపుణులు పిలుపునిచ్చారు. ప్రకృతి వనరుల సంరక్షణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టినప్పుడే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఘనంగా బతుకమ్మ సంబరాలు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 09:రామన్నపేట,ప్రతినిధి



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీనియర్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ పండుగను దృష్టిలో ఉంచుకొని కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగయని, వర్ణ వర్గ విభేదం లేకుండా అందరూ జరుపుకోవడం సమైక్యభావాన్ని చాటి చెబుతుందని అన్నారు. సాహిత్య సాంస్కృతిక విభాగం కన్వీనర్ డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ ప్రతి పువ్వును పరమాత్మగా భావించి పూజించే అరుదైన సంప్రదాయం తెలంగాణలోనే ఉందని,బతుకమ్మను ఆరాధించడం అంటే ప్రకృతిని ఆరాధించడమని, స్త్రీని గౌరవించడమే అని అన్నారు. బతుకమ్మ ఆరాధనలో ప్రకృతి పట్ల గౌరవభావాన్ని కలిగి ఉండడమన్న పరమార్థం దాగి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్. రత్న మంజుల,అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. కిషన్,ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.లక్ష్మీ నీలిమ, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్ జె.చిన్న బాబు,జి. సునీత,మహిళా సాధికారత విభాగం కన్వీనర్ ఎం.అనితతో పాటు అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దసరాకు సీఎం స్వగ్రామానికి వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 9):



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత గ్రామమైన నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోదసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు వస్తున్న సంద ర్భంగా శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు అధికారుల తో కలిసి విస్తృతమైన ఏర్పాట్లు పై సమీక్షా సమావేశం నిర్వహించారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటనను పురస్కరించుకుని గ్రామం మరియు మండల వ్యాప్తంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, బందోబస్తు, మరియు ఉత్సవాల నిర్వహణపై డివిజన్,మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

ఉత్సవాల ఏర్పాట్లు ద భద్రత.: ఆలయాల అలంకరణ: ముఖ్యమంత్రి పూజలు నిర్వహించే స్థానిక ఆంజనేయస్వామి ఆలయం, శివాలయం, మరియు కోటమైసమ్మ ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు, శోభాయమాన అలంకరణలు చేయాలని అధికారులను ఆదేశించారు.

పోలీస్ బందోబస్తు:: ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు మరియు ట్రాఫిక్ నియంత్రణపై ఉన్నత పోలీస్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.ముఖ్యమంత్రి హోదాలో తన సొంత ఊరి ప్రజలతో కలిసి పండుగ జరుపుకోవడానికి వస్తున్న సందర్భంగా రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికేలా, మరియు పర్యటన అత్యంత విజయవంతం అయ్యేలా చూడాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డి , డివిజన్ మరియు వంగూరు మండల అధికారులు స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్‌నీనో... సాకుతో ధరల మోత!

కరువు భయంతో నిత్యవసరాలు ధరలకు రెక్కలు. - పేద మధ్యతరగతి కుటుంబాలపై తిరుగుతున్న భారం.

తనిఖీలు చేపట్టే ధరలను నియంత్రించాలని ప్రజల కోరుతున్నారు.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 9):



ఎల్‌ఈనో షాక్ తో ధరలు ఆకాశాన్నంటాయి.కరువు భయంతో నిత్యవసరల ధరలకు రెక్కలు వచ్చాయి. పేదలపై పెనుబారం పడి పేద మద్ద తరగతి కుటుంబాలు లబోదిబోమంటున్నాయి.వ్యాపారుల నిల్వలపై తనిఖీలు చేపట్టి ధరలు నియంత్రించాలని ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు.కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందనే ప్రచారం నేపథ్యంలో నాగర్ కర్నూలు జిల్లా లో మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగు తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై ధరల పెరుగుదల మరింత భారంగా మారుతోంది.న్న బియ్యం 24 కిలోల ప్యాకెట్ సుమారు రూ.1,800 వరకు విక్రయిస్తున్న కృత్రిమ కొరత ఏర్పడి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోదాములు, దుకాణాల్లో ఉన్న నిత్యావసర సరుకుల నిల్వలపై సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. ప్రజలపై అనవసరమైన ధరల భారం పడకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశంపై విజిలెన్స్, పౌర సరఫరాల అధికారులు తనిఖీలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సరుకులను నిల్వ ఉంచడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలు గుర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గద్వాల పట్టణంలోని అనేక ప్రాంతాలలో రిటైల్ గా బియ్యం జొన్నలు రాగులు గోధుమలు తదితర నిత్యావసర వస్తువులను అధిక రేట్లకు విక్రయించే షాపులపై అధికారులు దాడులు చేస్తే సామాన్యుడికి తక్కువ రేట్లకు లభిస్తాయని పలువురు కోరుతున్నారు.“ఏది కొనాలన్నా ధరలు పెరిగిపోతే పేద కుటుంబాలు ఎలా బతకాలి? ప్రభుత్వం స్పందించి నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి, పేదలకు ఉపశమనం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

నాతాళ్లగూడెం, పులిగిల్ల గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి

మీడియా టూడే వలిగొండ అక్టోబర్ : 09



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జలంధర్ రెడ్డి నాతాళ్లగూడెం గ్రామ పంచాయతీని సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తుది విడత ఆర్థిక సహాయం పొందాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో జలంధర్ రెడ్డి హౌసింగ్ ఏఈ కిరణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదులుతో కలిసి పులిగిల్ల గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి, నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ తుది విడత ఆర్థిక సహాయం పొందేందుకు అవసరమైన భాద్యతలు తీసుకోవాలని ప్రోత్సహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులకు మార్గనిర్దేశం చేయడం, నిర్మాణాల పురోగతిని పర్యవేక్షించడం తమ విధుల్లో భాగమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

సర్వాయిపేట పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలకు హాజరైన సర్పంచ్ స్వరూప

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 9



సైదాపూర్ మండలం సర్వాయిపేట మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ పోలు స్వరూప ప్రవీణ్ పంచాయతీ కార్యదర్శి తిరుమల ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి ప్రసాదాలు తయారు చేసి అమ్మ వారుకు సమర్పించారు. మాట్లాడుతూ గ్రామ సర్పంచి స్వరూప మాట్లాడుతూతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, అడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ ప్రత్యేకమని అన్నారు. తెలంగాణ మహిళల ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుమల పాఠశాల అధ్యాపకులు సుప్రియ సరిత అంగన్వాడీ టీచర్ రాణి జయప్రద గ్రామస్తులు మహిళలు విద్యార్థినులు పాల్గొన్నారు.

నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఆకట్టుకున్న ముందస్తు బతుకమ్మ వేడుకలు

నడిగూడెం, అక్టోబర్ 09. మీడియా టుడే;



బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి వివిధ ఆకృతుల్లో రంగురంగుల పువ్వులతో విద్యార్థులు ఉల్లాసంగా బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహేష్ ప్రిన్సిపాల్ బుస సులోచన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ బోనాలు గుర్తింపు తెచ్చాయని విద్యార్థులకు 9 రోజులు నిర్వహించే బతకమ్మ ప్రాసస్తాన్ని వివరించారు. విద్యార్థులు స్వయంగా 100కు పైగా బతుకమ్మలను పేర్చి సందడి చేశారు అనంతరం స్థానిక చౌదరి చెరువు లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి రజియా భవాని జ్యోతి,మల్లిక , వీరకుమారి సాజిదా విజయ స్వప్న నాగమణి రాంబాబు సైదులు నాగరాజు సిరాజ్ పాల్గొన్నారు

జూలూరుపాడు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి.



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 9 (మీడియా టుడే):

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా జూలూరుపాడు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.యూఐ, గ్రేవ్, ప్రాపర్టీ కేసులను సమీక్షించిన ఎస్పీ.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. క్రైమ్ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ, సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య, నాట్‌గ్రిడ్, గాండీవ వంటి సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు.ఈ తనిఖీలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సీఐ శ్రీలక్ష్మి, ఎస్సైలు జీనత్ కుమార్, మనీషా, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో ఉపాధి హామీ పనులు అమలు చేయాలి

రోజు కూలీ రూ.800 ఇవ్వాలి.-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. మల్లేష్.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 9):

అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు మల్లేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని 20 వార్డుల కూలీలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ వివిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలన్నారు. ప్రతి గ్రామంలో కూలీలకు రోజు కూలీ రూ 800/- ఇవ్వాలని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రత్యేకంగా ఫీల్డ్ అసిస్టెంట్ ను, టెక్నికల్ అసిస్టెంట్ ను నియమించి ఉపాధి హామీ పనులు అమలు చేయాలన్నారు. సంవత్సరానికి 200 రోజులు పని దినాలు పెంచాలన్నారు. ఉదయం , మధ్యాహ్నం కూలీల కండ్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలన్నారు. పనులు కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలన్నారు. పట్టణంలో ఉపాధి అమలు చేయకపోతే మరో 15 రోజులలో కూలీల అందరినీ ఐకన్ చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి రాములు మండల కార్యదర్శి సైదులు సిఐటియు నాయకులు పర్వతాలు కూలీలు కల్పన , సరిత, పెంటమ్మ ,శోభ, పార్వతమ్మ, కాశమ్మ ,వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

పూల పండుగకు విద్యార్థుల కళా నీరాజనం

బతుకమ్మ పాటలు, కోలాటాలతో బిర్లా పాఠశాలలో సందడి

బిర్లా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 9

వరంగల్ ని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు తెలంగాణ పూల పండుగ వైభవాన్ని చాటిచెప్పాయి. రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, చిన్నారుల నృత్యాలు, విద్యార్థుల కళా ప్రదర్శనలు, సంప్రదాయ ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా పాల్గొనడంతో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. బిర్లా విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, కళారూపాలు, నాట్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. చిన్నారులు తమ ప్రతిభను వేదికపై ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల సృజనాత్మకతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి అద్భుతమైన ప్రతీక అని అన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ జరుపుకునే ఈ పండుగ మన సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం మన ప్రాంతీయ గుర్తింపును చాటిచెబుతుందని అన్నారు. పాఠశాలల్లో పండుగలను నిర్వహించడం వల్ల విద్యార్థులకు పుస్తకాల ద్వారా లభించే జ్ఞానంతో పాటు ప్రత్యక్ష అనుభవం కూడా కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు చక్కని వేదికగా నిలుస్తాయని, ఇలాంటి వేడుకలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు కళలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బతుకమ్మ సంబరాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ పాటలు, కోలాటాలు, ఆటపాటలతో వేడుకలు మరింత కళకళలాడాయి. విద్యార్థుల ప్రదర్శనలను తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు. పాఠశాల వేదికగా విద్యార్థులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు ఒకచోట చేరి పండుగను జరుపుకోవడం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదాన



కార్యక్రమంలో బతుకమ్మ వేడుకల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు చైర్మన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారి ప్రతిభకు తగిన గుర్తింపు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శనలు చేయడానికి ప్రేరణ లభిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.తెలంగాణ సంప్రదాయాల పరిమళాన్ని విద్యార్థుల కళా ప్రదర్శనలతో మేళవించిన బతుకమ్మ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నింపాయి. సంస్కృతిని గౌరవిస్తూ, సంప్రదాయాలను భావితరాలకు చేరవేసే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

బ్రిడ్జి నిర్మాణ పనులో మరింత వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 09

గంభీరావు పేట - లింగన్నపేట మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఆర్ అండ్ బీ ఆధ్వర్యంలో గంభీరావు పేట - లింగన్నపేట మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనుల కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు కార్మికుల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. 160 మీటర్ల మేర బ్రిడ్జి, రెండు వైపులా కలిపి 300 మీటర్ల మేర అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను నాలుగు నెలల్లో పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. వారం రోజుల్లో బ్రిడ్జి పక్క నుంచి అప్రోచ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి రాకపోకలు పునరుద్ధరించాలని సూచించారు ఆర్ అండ్ బీ అధికారులు పనులను పరిశీలించాలని ఆదేశించారు. పరిశీలనలో ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, డీఈ శాంతయ్య, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో ప్రారంభమైన ఆర్టీసీ ఎన్నికలు

డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల సందడి.

ఓటు హక్కు వినియోగించుకున్న ఆర్టీసీ కార్మికులు.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 9):




ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో గత వారం రోజులుగా గుర్తింపు పొందిన యూనియన్లు జిల్లాలోని పలు డిపోల్లో ప్రచారాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్టీసీ సంఘాల ఎన్నికలకు పోలింగ్ అధికారులు నిర్వహించారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో నీ ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల సందడి నెలకొంది. ఆర్టీసీ కార్మికులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. గుర్తింపు పొందన యూనియన్ సంఘాలు గెలుపు పై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పి. లక్ష్మారెడ్డి హుస్నాబాద్ ఎస్ ఐ



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అక్టోబర్ 9 :

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని హుస్నాబాద్ ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి సూచించారు. డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవాలని, గుర్తుతెలియని లింకులు, ఫోన్‌కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.హుస్నాబాద్‌లోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ వేముల గణేష్ ఆధ్వర్యంలో ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నూతన విద్యార్థుల స్వాగత వేడుకలకు ఎస్ఐ లక్ష్మారెడ్డి, ప్రభుత్వ గైనకాలజిస్ట్ డాక్టర్ రమాదేవి, ఎస్టీ బాలుర వసతిగృహ వార్డెన్ విజయ్‌కుమార్, బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మోహన్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం కళాశాల టాపర్ ఆరె మాధవికి అతిథులు నగదు బహుమతి అందజేసి అభినందించారు. విద్యతోపాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, స్నేహభావం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేముల అంజయ్య, అంబేద్కర్ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లు మహిళా సర్పంచ్ గా పనిచేసిన మారని జీవన విధానం

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 9):



అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామానికి చెందిన వెంకటమ్మ ఐదేళ్లు గా మహిళ సర్పంచ్ గా గ్రామ ప్రజలకు సేవలు అందించారు. తదనంతరం ఆమె జీవన విధానంలో మార్పు రాలేదు. మళ్లీ తమ కులవృత్తి అయిన ఎరుకల వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఎరుకల స్త్రీలు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ప్రజలకు భవిష్యత్తు గురించి వారి అదృష్టాన్ని గురించి సోది చెప్పడం వంటి కార్యక్రమాలు జీవన్ కొనసాగిస్తుంటారు. అందులో భాగంగానే సర్పంచ్ గా పనిచేసిన వెంకటమ్మ తమ కుల వృత్తిని నమ్ముకుంటూ సోది చెప్పుకుంటూ కూటగడుపుకుంటుంది.

రాయిలపూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



మీడియా టుడే అక్టోబర్ 9

కౌడిపల్లి: కౌడిపల్లి మండలం రాయిలపూర్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు విద్యార్థులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు, విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ, సందడి చేశారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి, ఉపాధ్యాయురాలు కవిత, కృష్ణవేణి, లక్ష్మి, సరిత, దీపిక, ఉపాధ్యాయులు అనిల్ ప్రసాద్ రెడ్డి, జగదీష్, కృష్ణమూర్తి, పిఈటి కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కోసం కూలీల ఆందోళన

మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 9):

ఉపాధి కల్పించాలంటూ కూలీలు శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. కూలీలకు ఉపాధి హామీ చట్టం కింద పనులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఎలినో ప్రభావంతో వర్షాలు కురవక పొలం పనుల్లో కూలీలకు పనులు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అని కూలీలకు వెంటనే ఉపాధి హామీ పథకం కింద మున్సిపల్ అధికారులు పనులు కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు మల్లేష్ పట్టణంలోని పలు కాలనీలకు చెందిన వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు!

మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్

యాచారం, అక్టోబర్ 9(మీడియా టుడే)



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి బస్సులో ప్రయాణిస్తూ ప్రజలతో మాట్లాడిన దృశ్యాలను వక్రీకరించి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం సరికాదని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ అన్నారు. బొంగ్లూర్ గేటు వద్ద ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ ఎమ్మెల్యే ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నారని తెలిపారు. ఈ ఘటనను రాజకీయంగా వక్రీకరించి ట్రోలింగ్ చేయడం తగదన్నారు. విమర్శలు చేయాలనుకుంటే ప్రజా సమస్యలు, అభివృద్ధిపై మాట్లాడాలని హితవు పలికారు. తమ నాయకుడిపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ప్రతిపక్ష నాయకులను హెచ్చరించారు.

భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసిన మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్
అక్టోబర్ 9:



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి సర్వే నెం. 21లో గ్రామ ప్రజలకు ఎంతో అవసరమైన శ్మశానవాటిక స్థలం, సహజ నాలా ఆక్రమణలపై మరియు ప్రభుత్వ భూమిలో ఆకృతి కన్స్ట్రక్షన్ అనే నిర్మాణ సంస్థ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న విషయమై కఠిన చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి శేరిలింగంపల్లి ఎమ్మార్వోకు మహిపాల్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు, శ్మశానవాటికలు వంటి ప్రజా అవసరాలకు సంబంధించిన స్థలాలను పరిరక్షించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వం ప్రభుత్వ భూములు, జలవనరుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆక్రమణలపై ఫిర్యాదులు రావడం ఆందోళనకరమని అన్నారు.గ్రామ ప్రజలకు అత్యంత అవసరమైన శ్మశానవాటిక స్థలం అనేది కేవలం ప్రభుత్వ భూమి మాత్రమే కాదని, అది గ్రామ ప్రజల సామాజిక, సాంస్కృతిక అవసరాలతో ముడిపడిన ముఖ్యమైన ప్రజా స్థలమని గంగాధర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించుకునే అవకాశం ఉండాలని, అలాంటి అవసరానికి సంబంధించిన స్థలాలు ఆక్రమణలకు గురికావడం వల్ల భవిష్యత్తులో గ్రామ ప్రజలు తీవ్ర నాలా ఆక్రమణలతో భవిష్యత్తులో వరద ముప్పుసర్వే నంబర్ 21లోని ప్రభుత్వ భూమిలో నాలా ఆక్రమణకు గురై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తమకు అందిన సమాచారం. ఫిర్యాదుల ఆధారంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చామని గంగాధర్ రెడ్డి తెలిపారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు.సహజ నాలాల ప్రవాహ మార్గాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే భారీ వర్షాల సమయంలో వరద నీరు సక్రమంగా ప్రవహించక పరిసర ప్రాంతాలు, కాలనీలు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో సర్వే నిర్వహించి, సర్వే నంబర్ 21లోని ప్రభుత్వ భూమి హద్దులు, శ్మశానవాటిక విస్తీర్ణం, నాలా అసలు మార్గం, ప్రస్తుత పరిస్థితులను అధికారిక రికార్డుల ఆధారంగా నిర్ధారించాలని మాజీ కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డి కోరారు.

దిశ కమిటీ సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మీడియా టుడే, మేడ్చల్, అక్టోబర్ 09



: మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మనూ చౌదరి అధ్యక్షతన నిర్వహించిన దిశ కమిటీ సమీక్ష సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. దిశ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి సమావేశానికి హాజరయ్యారు.జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సేవలపై సమీక్షించారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చర్చించారు.

టీఎస్ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మాజీ కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 9:



తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల సందర్భంగా హెచ్సీయూ డిపోలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని అధ్యక్షులు, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సందర్శించారు .ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించి, యూనియన్ నాయకులు, కార్మికులతో మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని, కార్మికుల ఐక్యతే యూనియన్ బలమని తెలిపారు.అనంతరం డిపోలో కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా కార్మికులకు, సిబ్బందికి ఆహారాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ టి. మనోహర్, డిపో సెక్రటరీ వై.ఎస్. బసప్ప, తెలంగాణ ఆర్.టీ.సీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, చీఫ్ అడ్వైసర్ లు మహేష్ గౌడ్, ప్రసాద్, ట్రెజరర్ రవి కుమార్, కమిటీ మెంబర్స్ రవి, మల్లేశం, ఏం శ్రీశైలం, నర్సింలు, శ్రీశైలం, అనిల్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేఆర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌కు తుది అనుమతుల కోసం వినతి

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 09:



బీజేఆర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తుది విడత అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షుడు ఎస్.ఏ. రహీం జిల్లా కలెక్టర్ మనూ చౌదరికి వినతిపత్రం అందజేశారు.కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే కాలనీవాసులకు వివాహాలు, శుభకార్యాలు, సమావేశాలు, ఇతర సామాజిక కార్యక్రమాల నిర్వహణకు సౌకర్యం కలగనుంది. ఈ నేపథ్యంలో అనుమతుల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ పనులు ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కంపసాగర్ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ

ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ కొండ రామాదేవి భాస్కర్



త్రిపురారం అక్టోబర్ 9 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం మండలంలోని కంపసాగర్ గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాల విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందించిన షూస్‌ను గురువారం గ్రామ సర్పంచ్ కొండ రామాదేవి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అంజికుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్, షూస్ తదితర సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సిపిఐ సినీయర్ నేత వలువొజు సుదర్శన్ మరణం సిపిఐకి తీరనిలోటు

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్.



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ మండలం పోట్లపల్లి చెందిన సిపిఐ సినియర్ నేత మాజీ మండల కార్యదర్శి జిల్లా కౌన్సిల్ సభ్యులు, తాలుక ఆఫిస్ కార్యదర్శిగా సుధీర్ఘ కాలం పని చేసిన వలువొజు సుదర్శన్ చారి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఇటివల హైదరాబాద్ ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి తుది శ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు.శుక్రవారం నాడు సుదర్శన్ చారి భౌతిక కాయాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ సందర్శించి సుదర్శన్ చారికి ఎర్ర జెండా కప్పి పుల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన సుదర్శన్ చారి కుల వృత్తిని చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటు తన కుమారులను ఉన్నత చదువులు చదివించి వృద్ధిలోకి తెచ్చేందుకు విశేషంగా కృషి చేసారని గడిపె మల్లేశ్ గుర్తు చేశారు.చిన్న తనం నుంచే గ్రామంలో పటెల్ పట్వారీ దొరల అగడాలను ఎండగట్టుటకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఎర్ర జెండా నిడకింద పిడికిలి బిగించి అన్యాయంపై పోరాడిన గొప్ప నాయకుడ సుదర్శన్ చారి అంటు ఆనాటి పోరాట స్మృతులను, గ్రామ అభివృద్ధికి సుదర్శన్ చారి చేసిన సేవలను గుర్తు చేసి గడిపె మల్లేశ్ కొనియాడారు.ఆయన ఆశయాల సాధనకు నేటి యువతి యువకులకు పిడికిలేత్తి పేదల అభివృద్ధికి కృషి చేయాలని అప్పుడే సుదర్శన్ చారి ఆశయం నెరవేరుతుందని గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్,సిపిఐ గ్రామా శాఖ కార్యదర్శి మోటం బాలయ్య, సిపిఐ మండల నాయకులు బొయిని ఎల్లయ్య, సిపిఐ నాయకులు వలువోజు మల్లయ్య,కురుమెల్లి రాములు, వలువొజు సుదర్శన్ చారి కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య నియమాలు పాటిస్తూ ఆసుపత్రులకు దూరంగా ఉండాలి


నిమ్స్ డైరెక్టర్ ఇన్‌చార్జి మార్త రమేష్

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా
హుస్నాబాద్ మండలం

ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం, ఆహారపు అలవాట్లలో మార్పుల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతోపాటు సమాజసేవ, సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలనే ఉద్దేశంతో హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ శివభక్త మార్కండేయ దేవాలయ ప్రాంగణంలో హుస్నాబాద్ పద్మశాలి కుల బంధువుల ఆత్మీయ సమావేశంలో నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ ఇన్‌చార్జి మార్త రమేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలని, వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చికిత్స కంటే వ్యాధుల నివారణే ముఖ్యమని, ఆహారపు అలవాట్లు, దైనందిన జీవనశైలిలో తగిన మార్పులు చేసుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. వ్యక్తిగత ఆరోగ్యంతోపాటు సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సేవాభావానికి ఘన సన్మానం...

వైద్య వృత్తిలో కొనసాగుతూ సామాజిక సేవ పట్ల ప్రత్యేక ఆసక్తి కనబరిచిన మార్త రమేష్ వివిధ రంగాల్లో అందించిన సేవలను ఈ సందర్భంగా హుస్నాబాద్ పద్మశాలి సంఘం నాయకులు కొనియాడారు. నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, పోపా రాష్ట్ర అధ్యక్షుడిగా, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సలహాదారుగా, హెల్త్ అండ్ ఎన్విరాన్‌మెంట్ లీడర్‌షిప్ ప్లాట్‌ఫామ్ అధ్యక్షుడిగా, నిమ్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా ఆయన నిర్వహించిన బాధ్యతలను గుర్తుచేశారు. వైద్య సేవలతోపాటు సామాజిక, సంస్థాగత రంగాల్లో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు బూర్ల రాజయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ సతీష్, పట్టణ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరమణ ,పద్మశాలి సేవా సంఘం నాయకులు వడ్డేపల్లి అరుణ, పంతం కన్యాకుమారి, వడ్డేపల్లి లక్ష్మయ్య, చింతకింది శ్రీనివాస్, బాలయ్య, వెంకట్ నారాయణ, సత్యనారాయణ, కనకయ్య, నాగభూషణం, మల్లేశం, భాస్కర్, కోమటి నారాయణ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

రంగురంగుల పూలతో బతుకమ్మలు.. ఆటపాటలతో చిన్నారుల సందడి



త్రిపురారం అక్టోబర్ 9 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం మండల కేంద్రంలో లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రంగురంగుల పూలతో వివిధ రకాల బతుకమ్మలను అందంగా తయారు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేసి అందరినీ అలరించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కందిమల్ల దామోదర్, కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు మహేష్, వెంకట్, నరేష్, మొయినుద్దీన్, పరమేష్, ఇంద్రారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో రాజస్థాన్ యువకుని మృతి


నేలకొండపల్లి అక్టోబర్9 మీడియా టుడే ప్రతినిధి



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై రాజస్థాన్ కు చెందిన ఓ యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జరిగింది. వివరాల ప్రకారం రాజస్థాన్ కు చెందిన సునీల్ బిస్నోయి (21) ఉపాధి నిమిత్తం తెలంగాణకు వచ్చి కోదాడ పట్టణంలో నివాసం ఉంటూ స్టీల్ రైలింగ్ ఫిట్టింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జరుగుతున్న భవన నిర్మాణ పనులను కోదాడ పట్టణానికి చెందిన ఓ కాంట్రాక్టర్కు అప్పగించింది. కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో సునీల్ శుక్రవారం పాఠశాల భవనంపై రైలింగ్ రాట్లను అమర్చే పనిలో నిమగ్నమయ్యాడు. స్టీల్ రైలింగ్ రాడ్ ను చేతితో పట్టుకొని పైకి లేపి అమర్చే క్రమంలో సమీపంలో ఉన్న విద్యుత్తు లైనుకు ఆ రాడ్ ప్రమాదవశాత్తు తగిలింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్కుకు గురై సునీల్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన తోటి కార్మికులు, పాఠశాల సిబ్బంది వెంటనే సునీల్ ను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన సునీల్ కు వైద్య చికిత్సలు చేస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతుని మార్చురీకి తరలించారు. జరిగిన ఘటనపై మరింత దర్యాప్తు చేస్తున్నారు.

ఆగి ఉన్న లారీలలో డిజిల్ దొంగతనం చేసిన నిందితుడుని రిమాండ్ : సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి

మీడియా టూడే వలిగొండ అక్టోబర్ : 09



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, వలిగొండ సబ్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీకాంత్ రెడ్డిలు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి డిజిల్ దొంగతనం చేసిన వ్యక్తిని అతని వివరాలు తెలిపారు. వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 21వ తేదీన అదేవిధంగా సెప్టెంబర్ 29వ తేదీన పెట్రోల్ బంకుల వద్ద ఆగి ఉన్న లారీలలో డీజిల్ దొంగతనం జరిగిన విషయం సెప్టెంబర్, 21న లారీ యజమానులు వలిగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. లారీ యజమానులు చేసిన ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీసులు పెట్రోలింగ్ వాహనం లో తనిఖీలు ముమ్మరం చేశారు. నాగారం హెచ్ పి పెట్రోల్ పంపు వద్ద గురువారం తెల్లవారుజామున ఆగి ఉన్న బెలినో కారును చూసి వలిగొండ పెట్రోలింగ్ పోలీసులు పెట్రోలింగ్ వాహనాన్ని ఆపి వ్యక్తిని విచారించగా సరియైన సమాధానం చెప్పకపోవడంతో బెలినో కారులో చూడగా 16 కాలి క్యాన్లు, ఒక రాడు, నాలుగు పైపులు తదితర సామాన్లు గుర్తించి అతనిని వలిగొండ పోలీస్ స్టేషన్లు తీసుకొచ్చి విచారించగా అతడు దొంగతనాన్ని ఒప్పుకొని ఈ విధంగా తెలిపాడు. డిజిల్ దొంగతనం చేసిన నిందితుడు సయ్యద్ సోహెల్ ఏ పప్పు సోహెల్ తండ్రి ఉస్మాన్ వయస్సు 24 సంవత్సరాలు వృత్తి డ్రైవర్ న్యూ అల్లాపూర్ కాలనీ బోరబండ రంగారెడ్డి జిల్లా వ్యక్తిగా తెలిపాడు. అభిబాగ్ ఎల్లారెడ్డిగూడా ఖైరతాబాద్ నుండి బెలినో కారులో ఐరన్ రాడ్ డీజిల్ తీసే పైపులు 16 డీజిల్ క్యాన్లు నగదు 1,70,000/- రూపాయల క్యాష్ తో పాటు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎస్సై ఏ శ్రీకాంత్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ శంకర్ పోలీసులు ఉన్నారు. ఈ డీజిల్ దొంగను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులకు అభినందిస్తూ పై అధికారులకు సిఫారసు చేసి రివార్డుతోపాటు గుర్తింపు పత్రాన్ని అందజేస్తామని ఈ సందర్భంగా రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి తెలిపారు.

త్రిపురారంలో స్మార్ట్ కార్డుల పంపిణీ



త్రిపురారం అక్టోబర్ 9 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం: మండలంలోని త్రిపురారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ, ఉపసర్పంచ్ అనుముల నాగమణి పాపిరెడ్డి పాల్గొని స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి నాయకులు, స్థానిక వార్డ్ నెంబర్లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు గురుకులంలో ఘనంగా

ముందస్తు బతుకమ్మ వేడుకలు

పూల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక -విద్యార్థులు పండుగలను, పరీక్షలను సమానంగా చూడాలి: తహశీల్దార్ కోమి

ప్రిన్సిపల్ రౌత్ అజయ్ కుమార్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వేలేరు, అక్టోబర్ 09

మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ కోమి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్ కోమి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు విశిష్టమైన స్థానం ఉందన్నారు. ప్రకృతిని, పూలను దైవ స్వరూపంగా భావించి పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణలో ఉందని కొనియాడారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకల ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. పండుగలను ఆనందంగా జరుపుకున్నట్లే పరీక్షలను కూడా సహజంగా స్వీకరించాలని, పరీక్షలంటే భయపడకుండా ఒత్తిడికి గురికాకుండా చదువుకోవాలని హితవు పలికారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం

కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. గురుకుల విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్నారని నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, సహకారంతో విద్యార్థులు విద్యా, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసాపత్రాలు, బహుమతులతో సత్కరించి అభినందించారు.

బతుకమ్మ ఆటపాటలతో సందడి

అనంతరం విద్యార్థుల తల్లులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ జానపద గీతాలు, బతుకమ్మ పాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఉపాధ్యాయినులు, విద్యార్థుల తల్లులు కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సంబరాలను పంచుకున్నారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించడంతోపాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయతను మరింత బలోపేతం చేశాయి.తల్లిదండ్రుల కోసం వివిధ ఆటల పోటీలను కూడా నిర్వహించారు. కబడ్డీ, ముగ్గుల పోటీలు, కుర్చీల ఆట వంటి పోటీల్లో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.విద్యార్థుల అభ్యున్నతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో చాటిచెప్పేలా ఈ కార్యక్రమం సాగింది.విద్యార్థులకు విద్యాబోధనతోపాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. సంప్రదాయ బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.


పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రౌత్ అజయ్ కుమార్, ఏటీపీ స్వజని, డిప్యూటీ వార్డెన్ నర్సయ్య, ఉపాధ్యాయులు మానస, సుమలత, యమున, సుష్మ, సునీత, నాగజ్యోతి, నిర్మల, హారిక, జయశ్రీ, నిహారికతోపాటు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బోరుకు రూ.10 వేల లంచం
అడుగుతున్నారంటూ ఫిర్యాదు

గిరిజన రైతులను వేధిస్తున్నారంటూ సిసిఎఫ్ కు కాంగ్రెస్ నేత లక్ష్మణ్ నాయక్ ఫిర్యాదు

నర్సంపేట, అక్టోబర్ 9 మీడియాటుడే న్యూస్



నర్సంపేట ఫారెస్ట్ డివిజన్ పరిధిలో గిరిజన రైతుల నుంచి బోర్లు వేసుకునేందుకు ఒక్కో బోరుకు రూ.10 వేల చొప్పున లంచం డిమాండ్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ నేత బానోతు లక్ష్మణ్ నాయక్ అటవీశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిజఖీకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.తమకు =ాఖీ= హక్కు పత్రాలు ఉన్నాయని, గత 40 ఏళ్లుగా భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులు వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లక్ష్మణ్ నాయక్ తెలిపారు. పంటలను కాపాడుకునేందుకు బోర్లు వేసుకునే విషయంలో అక్టోబర్ 4, 5 తేదీల్లో సంబంధిత ఉన్నతాధికారులు అనుమతులు మంజూరు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో కొందరు అటవీశాఖ అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.బోరు వేయాలంటే రూ.10 వేల లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకపోతే బోరు బండ్లను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, కొందరు సిబ్బందితో కుమ్మక్కై తమకు అనుకూలమైన బోరు బండ్లకే అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై ప్రశ్నించినందుకు సెప్టెంబర్ 30న తనను, తన తమ్ముడు బానోతు రామును ఫారెస్ట్ కార్యాలయంలో దూషించారని, కులం పేరుతో అవమానించారని లక్ష్మణ్ నాయక్ ఆరోపించారు. తమపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించారని పేర్కొన్నారు.ఈ ఆరోపణలపై నర్సంపేట ఖీ=ా నరేష్, ఇట్కాలపల్లి సెక్షన్ ఆఫీసర్ రవి, అసరవెల్లి సెక్షన్ ఆఫీసర్‌తో పాటు సంబంధిత సిబ్బంది పాత్రపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన జజఖీను కోరారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అటవీశాఖ అధికారుల వివరణ వెలువడాల్సి ఉంది.

ప్రభుత్వ ఉద్యోగాలసాధన పోటీ పరీక్షలకుసిద్ధమవుతున్న నిరుద్యోగ
యువతీ యువకులకు డిజిటల్ లైబ్రరీ ఎంతో ఉపయోగకరం

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే అక్టోబర్ 9:ప్రభుత్వ ఉద్యోగాల సాధన పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు డిజిటల్ లైబ్రరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనిజిల్లాగ్రంథాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని స్థానిక ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతోకలిసిమంత్రిప్రారంభించారు.ఈ సందర్భంగా డిజిటల్ లైబ్రరీలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులతో మంత్రి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధారణ గ్రంథాలయాల్లో అందుబాటులో లేని పుస్తకాలను సైతం ఈ-లైబ్రరీ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా చదివే అవకాశం ఉంటుందని తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన నాణ్యమైన అధ్యయన సామగ్రిని డిజిటల్ రూపంలో పొందవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగ నియామకాలు చేపడుతున్న నేపథ్యంలో నిరుద్యోగ యువతకు డిజిటల్ లైబ్రరీఎంతగానోతోడ్పడుతుందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు.జిల్లాలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకొని, 10 కంప్యూటర్లు, అవసరమైన ఫర్నిచర్ సమకూర్చిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మంత్రి అభినందించారు. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, గ్రంథాలయ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, లైబ్రేరియన్ శారద, ప్రజాప్రతినిధులు, పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రయత్నంలో గ్రాండ్ మాస్టర్ డా. గోపీ కృష్ణ ప్రతిభ

కేవలం 20 నిమిషాల్లో 40 సార్లు కరాటే కటా ప్రదర్శన



గోపీ కృష్ణ ను అభినందించిన సీఐ విజయ్ కుమార్

కూకట్ పల్లి, అక్టోబర్ 09 (మీడియా టుడే ప్రతినిధి):

శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డుకు చెందిన కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ డా. టి. గోపీ కృష్ణ మార్షల్ ఆర్ట్స్ రంగంలో తన ప్రతిభను చాటుకున్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక రికార్డు ప్రయత్నంలో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు.2026 ఏప్రిల్ 26న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్స్ విభాగంలో కేవలం 20 నిమిషాల్లో 40 సార్లు కరాటే కటాను ప్రదర్శించారు. ఈ రికార్డు ప్రయత్నానికి సంబంధించిన సర్టిఫికెట్, పతకాన్ని సెప్టెంబర్ నాలుగో వారంలో అందుకున్నారు.ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ డా. టి. గోపీ కృష్ణ కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. విజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక రికార్డు ప్రయత్నానికి సంబంధించిన సర్టిఫికెట్, పతకాన్ని ఆయనకు చూపించారు. డా. గోపీ కృష్ణ సాధించిన ఈ ఘనతను సీఐ విజయ్ కుమార్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మార్షల్ ఆర్ట్స్ రంగంలో ఆయన అందిస్తున్న సేవలు, రికార్డు ప్రయత్నంలో కనబరిచిన ప్రతిభ యువతకు, మార్షల్ ఆర్ట్స్ అభ్యాసకులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కఠోర సాధన, పట్టుదల, క్రమశిక్షణతో లక్ష్యాలను చేరుకోవచ్చని డా. గోపీ కృష్ణ ప్రయాణం నిరూపిస్తోందని కొనియాడారు.

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

విస్డమ్ హైస్కూల్లో అంగరంగ వైభవంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు...

ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు..



చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే, అక్టోబర్ 09

తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను విస్డమ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శుక్రవారం ముందస్తుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పాఠశాలవిద్యార్థినులు సాంప్రదాయ దుస్తులలో హాజరై,రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరెస్పాండెంట్ కంది సంధ్యారాణి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జీవన విధానంలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని వివరించారు.ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి మనదని,ఇలాంటి పండుగలు విద్యార్థులలో నైతిక విలువలను, సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని ఆమె పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ మోర సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏటా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి,మన సంస్కృతిని భావితరాలకు అందించడానికి పాఠశాల తరపున ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం విద్యార్థినులు, ఉపాధ్యాయ బృందం కలిసి సాంప్రదాయక పాటలకు అనుగుణంగా కోలాటాలు ఆడుతూ,బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు.ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చెరువులో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టాలి

మీర్‌పేట్ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

పెండింగ్‌లో ఉన్న సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.. అధికారులకు ఆదేశాలు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 9:

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ చెరువును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, చెరువు ప్రస్తుత పరిస్థితులను పరిశీలించారు. చెరువులోకి మురుగునీరు చేరుతుండటంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా తక్షణ చర్యలు చేపట్టాలని హైడ్రా అధికారులకు సూచించారు. డ్రైనేజీ లైన్ల నుంచి వచ్చే మురుగునీరు, ఓవర్‌ఫ్లో కారణంగా చెరువు కలుషితం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఇందుకోసం జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.అలాగే చెరువు సుందరీకరణలో భాగంగా ఇంకా పూర్తికాని అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.చెరువు పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. చెరువుల పరిరక్షణ, సుందరీకరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో కర్యూలం లో
ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

గిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 9



జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో కర్యూలం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి..పాఠశాల ఒకటి మరియు రెండవ బ్రాంచ్ విద్యార్థినీలు ఉపాధ్యాయులు వేడుకలలో పాల్గొన్నారు. .విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి బతకమ్మను చేతబట్టి ఆటపాటలతోఆలరించారు.

.కార్యక్రమానంతరం ప్రిన్సిపాల్ సారిక మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంప్రదాయాలను గౌరవించాలనిగౌరీదేవిని పూల రూపంలో పూజించడమే ఈ బతుకమ్మ ..ఆ తల్లి ఆశీస్సులు మనందరిపై ఉండాలని అన్నారు కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రాజు బ్రాంచ్ వన్ ప్రిన్సిపాల్ కిరణ్, బ్రాంచ్ 2 ప్రిన్సిపల్ సారిక, ఇన్చార్జులు స్వాతి, ప్రదీప్ ,వనిత, శిరీష, తదితరులు పాల్గొన్నారు

సిపిఐ సినీయర్ నేత వలువొజు సుదర్శన్ మరణం సిపిఐకి తీరనిలోటు

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్.

చిగురుమామిడి మండల రిపోర్టర్

మీడియా టుడే , అక్టోబర్ 09



హుస్నాబాద్ మండలం పోట్లపల్లి చెందిన సిపిఐ సినియర్ నేత మాజీ మండల కార్యదర్శి జిల్లా కౌన్సిల్ సభ్యులు, తాలుక ఆఫిస్ కార్యదర్శిగా సుధీర్ఘ కాలం పని చేసిన వలువొజు సుదర్శన్ చారి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఇటివల హైదరాబాద్ ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి తుది శ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు.శుక్రవారం నాడు సుదర్శన్ చారి భౌతిక కాయాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ సందర్శించి సుదర్శన్ చారికి ఎర్ర జెండా కప్పి పుల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన సుదర్శన్ చారి కుల వృత్తిని చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటు తన కుమారులను ఉన్నత చదువులు చదివించి వృద్ధిలోకి తెచ్చేందుకు విశేషంగా కృషి చేసారని గడిపె మల్లేశ్ గుర్తు చేశారు.చిన్న తనం నుంచే గ్రామంలో పటెల్ పట్వారీ దొరల అగడాలను ఎండగట్టుటకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఎర్ర జెండా నిడకింద పిడికిలి బిగించి అన్యాయంపై పోరాడిన గొప్ప నాయకుడ సుదర్శన్ చారి అంటు ఆనాటి పోరాట స్మృతులను, గ్రామ అభివృద్ధికి సుదర్శన్ చారి చేసిన సేవలను గుర్తు చేసి గడిపె మల్లేశ్ కొనియాడారు.ఆయన ఆశయాల సాధనకు నేటి యువతి యువకులకు పిడికిలెత్తి పేదల అభివృద్ధికి కృషి చేయాలని అప్పుడే సుదర్శన్ చారి ఆశయం నెరవేరుతుందని గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్,సిపిఐ గ్రామా శాఖ కార్యదర్శి మౌటం బాలయ్య, సిపిఐ మండల నాయకులు బొయిని ఎల్లయ్య, సిపిఐ నాయకులు వలువోజు మల్లయ్య,కురుమెల్లి రాములు, వలువొజు సుదర్శన్ చారి కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు పద్మశాలి బజార్ లో ఘనంగా బొడ్డెమ్మ సంబరాలు.

తొర్రూరు, అక్టోబర్ 09(మీడియా టుడే)



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని 11వ వార్డు పద్మశాలి బజార్ లో బొడ్డెమ్మ వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలందరూ సామూహికంగా బొడ్డెమ్మను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొడ్డెమ్మకు నైవేద్యాలు సమర్పించి, ప్రసాదాలను పంపిణీ చేశారు.పూజా కార్యక్రమాల అనంతరం మహిళలు సంప్రదాయ కొలాటాలు ఆడుతూ, పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో బొడ్డెమ్మ వేడుకలలో పాల్గొనడంతో పద్మశాలి బజార్ లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. పద్మశాలి బజార్ లో మహిళలమందరం ప్రతి సంవత్సరం బొడ్డెమ్మ వేడుకలు ఐకమత్యంగా కలిసి మెలిసి ఒకేచోట చేరి ఆట, పాటలతో స్నేహ భావంతో, భక్తి భావం తో సంబరాలు చేసుకుంటామన్నారు.బొడ్డెమ్మ పండుగను ప్రతి ఏడాది పది రోజుల పాటు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పండుగ రోజులలో ప్రతిరోజూ బొడ్డెమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలను సమర్పించి, సామూహికంగా కొలాటాలు ఆడుతూ భక్తిశ్రద్ధలతో వేడుకలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బొడ్డెమ్మ పండుగను భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది ఉత్సాహంగా నిర్వహిస్తున్నామని మహిళలు తెలిపారు. ఈ వేడుకల్లో మహిళలు, చిన్నారులు, పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయాలను చాటిచెప్పారు.

సమాచార హక్కు చట్టంబి
2025ను పకడ్బందీగా అమలు చేయాలి
రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల



భూపాలపల్లి మీడియా టుడే అక్టోబర్ 9:

ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందిస్తూ, ప్రభుత్వ శాఖల పనితీరులో జవాబుదారీతనాన్ని బలోపేతం చేసేలా సమాచార హక్కు చట్టం--2005ను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సూచించారు.సమాచార హక్కు చట్టం వారోత్సవాలు--2026ను పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ఐడీఓసీ సమావేశపు హాలు నుండి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పాలనకు సంబంధించిన సమాచారాన్ని అందించడం ద్వారా పరిపాలనలో పారదర్శకత, అధికారుల పనితీరులో జవాబుదారీతనం పెరుగుతాయని పేర్కొన్నారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు, పౌర సమాజంపై ఉందన్నారు. చట్ట నిబంధనలకు అనుగుణంగా సమాచార దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా సమాధానాలు అందించాలని అధికారులకు సూచించారు.జిల్లా స్థాయిలోనూ సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని గవర్నర్ సూచించారు.అనంతరం సమాచార హక్కు చట్టం--2005ను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలు చేస్తూ, ప్రజలకు చట్టబద్ధంగా అందించాల్సిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందిస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ శాఖల్లో సమాచార నిర్వహణను మెరుగుపరచడం, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం, చట్టంపై ప్రజల్లో అవగాహనపెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ సేవలు, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించిన అంశాలను వివరించే సమాచార దర్పణం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి అవార్డులు ప్రదానం చేశారు.అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంతో పాటు ప్రభుత్వ శాఖల కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం--2005 కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు సమగ్ర అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రజలకు అందించే సేవలు, ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించిన సమాచారాన్ని పొందేందుకుఅనుసరించాల్సిన విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చట్ట నిబంధనలకు అనుగుణంగా సమాచార దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా సమాధానాలు అందిస్తూ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 5 నుంచి 12వ తేదీ వరకుఅవగాహనకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందే విధానాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార నిర్వహణనుమెరుగుపరచడంతో పాటు, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి శాఖ కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎర్రుపాలెం పశు వైద్యుని తక్షణమే మార్చాలి

ప్రశ్నించిన రైతులపై అక్రమ కేసులు పెడుతున్న పశు వైద్యుడు

పశు వైద్యానికి వెళ్లాలంటే భయపడుతున్న పాడి రైతులు

మీడియా టుడే ఎర్రుపాలెం:



విధులు ఎడల నిర్లక్ష్యం వహిస్తూ పశు వైద్యశాలకు పశువుల తోలుకొచ్చిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తున్నందున విసిగి వేసారిపోయిన రైతులు ప్రజా పాలనలో డాక్టర్ ఎన్ శివకుమార్ పై ఖమ్మం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ కు పాడి రైతులు ఫిర్యాదు చేశారు.ప్రజా పాలనలో గ్రామ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పై మరియు కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎర్రుపాలెం ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బోడెపుడి పురంధర్ దర్శించి పరిశీలించారు. పశు వైద్య డాక్టరు ఎన్ శివకుమార్ ప్రతినిత్యం మహబూబాద్ నుంచి రైల్లో ఎర్రుపాలెం 12 గంటలకు వచ్చి అర కొరవిధులు నిర్వహించి మరల మధ్యాహ్నం రెండు గంటలు కు కృష్ణ ఎక్స్రెస్కు వెళుతున్నాడని సమయపాలన పాటించకపోవడం వలన అసలు డాక్టర్ ఎప్పుడు వస్తాడో, పోతాడో తెలియని దుస్థితి నెలకొని ఉందని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ రైతుల ఎడల అమర్యాదగా ప్రవర్తిస్తున్నాడని విచారణ అధికారి ముందు ఆవేదన వెలుబుచ్చారు. చరవాణి ద్వారా ప్రయత్నిస్తే నిర్లక్ష్య సమాధానం చెబుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి డాక్టర్ వలన పశువులు, మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన చెందారు. ఇటీవల వేల్పుల పోతయ్య వ్యవసాయ ఎద్దు సకాలంలోవైద్యం అందక మృత్యువాత చెందిందని జీవనాధారమైన ఎద్దు మరణించడం వలన కుటుంబ పోషణ కరువైందని ఆవేదన చెందారు. రైతులపై కేసులు పెట్టడం ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు, తక్షణమే శివకుమార్ అనే వైద్యుడు పై చర్యలు తీసుకొని పూర్తి సమయం సమయపాలన పాటించే పశు వైద్యుడిని నియమించాలని అప్పుడే మా పశువులు మేము చల్లగా ఉంటామని వేడుకున్నారు. ఈపశు వైద్య కేంద్రం 15 గ్రామ ప్రజలకు కేంద్ర బిందువుగా ఉందని తక్షణమే ఈ వైద్యుని తప్పించి సమర్థవంతమైన వైద్యుడిని నియమించాలని చేతులు జోడించి వేడుకున్నారు. విచారణకు వచ్చిన అధికారి అందరి ఆవేదనను ఫిర్యాదులను విన్న జెడి తక్షణమే వైద్యున్ని మార్చి అందరికి ఆమోదయోగ్యమైన వైద్యుడు నియమిస్తామని హామీ ఇచ్చారు. అందుకు రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పగిడిపల్లి స్వామి,దేవరకొండ అనిల్ కుమార్ ,డి గోపి, మేరీ, జమలమ్మ, బుర్ర వెంకటనారాయణ, నండ్రు రవి ,సాదు గోపిరెడ్డి, ముంగి వేణుగోపాల్ ,బట్ట వినోద్ కుమార్ ,మొగిలి కృష్ణమూర్తి ,శ్రీపాల శెట్టి బాలకృష్ణ, బత్తిన వీరస్వామి, శ్రీ పాలచెట్టి రాజేష్, బత్తిన శ్రీను, మొగిలి కృష్ణ ,జి పుల్లయ్య ,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ సందర్భంగా తగిన ఏర్పాట్లు చేయిస్తున్న. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల అక్టోబర్ 9 (మీడియా టుడే -:)



నర్సింహా పురం గ్రామ పంచాయతీ లో గ్రామం లో రేపటి నుంచి జరిగే. ఎంగిలి పువ్వు బతుకమ్మ. కార్యక్రమం.నుంచి సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామం లో ఉన్న. శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మంటపం ప్రాంగణం వద్ద. ఐమ్యాక్స్ లైటింగ్. వెలుగులు. అలాగే. శ్రీ కోదండరామ స్వామి దేవాలయం పక్కన ఉన్న కోనేరు లో. నిమజ్జనం. చేసే. ప్రాంతంలో. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి మరియు మండల అధికారుల ఆదేశాల మేరకు నేడు ఆ ప్రాంగణం లో. చెత్త పిచ్చి మొక్కలు. కంప చెట్లను తొలగించి. అక్కడ నిమజ్జనం సాజావుగా. చేసే విధంగా. శుభ్రం చేయించినట్లు గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. తమ గ్రామంలో దాదాపుగా 60 సంవత్సరాలకు పైగా క్రమం తప్పకుండా. మహిళలు పెద్ద ఎత్తున ఈ బతుకమ్మ పండుగను నిర్వహించడం జరుగుతుందని. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఇంకా ప్రాధాన్యత. పెరిగి గ్రామంలో. అన్ని వర్గాల కు చెందిన మహిళలందరూ ఒకే చోట గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మంటపం ప్రాంగణంలో. బతుకమ్మ ఆడి. తదనంతరం గ్రామంలో దేవాలయం పక్కన ఉన్న కోనేరులో నిమజ్జనం చేస్తారని. సాంప్రదాయ పద్ధతిలో పాటలు పాడుతూ అక్కడ బతుకమ్మలు. ఆడే వద్ద శుభ్రం చేయించి లైటింగ్ ఏర్పాటు చేసి అలాగే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించడమే కాకుండా నిమజ్జనం చేసే కోనేరు వద్ద కూడా తగిన లైటింగ్ . మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకుంటామని అలాగే గ్రామంలో ఉన్న. ప్రతి మహిళ ఈ బతుకమ్మ సంబరాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్ 09



భూపాలపల్లి టౌన్ ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన నిరసనపై పోలీసుల చర్యలను ఖండిస్తూ, ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదని పేర్కొన్నారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 13న జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు పర్యటన

జాటోత్ హుస్సేన్ నాయక్

భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే అక్టోబర్ 9:

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఈ నెల 13వ తేదీన జిల్లాలో పర్యటించనున్నందున అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.
శుక్రవారం అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన వివరాల కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమాచారాన్ని సిద్ధం చేయాలన్నారు.అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని వీలైనంత త్వరగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి సమర్పించాలని ఆదేశించారు. వివిధ శాఖల నుంచి అందిన సమాచారాన్ని క్రోడీకరించి, జిల్లా స్థాయి సమగ్ర నివేదికను రూపొందించాలని గిరిజన సంక్షేమశాఖ అధికారిని ఆదేశించారు.ఎన్‌సీఎస్టీ సభ్యుల పర్యటనకు సంబంధించిన అంశం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, అధికారులు అత్యవసరంగా పరిగణించి నిర్ణీత సమయంలో సమాచారాన్ని అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, ఎఎస్పి నరేశ్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి యువజన సంఘం జిల్లా కమిటీకి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా అధ్యక్షులు గాడిపల్లి అనూప్

గజ్వేల్ అక్టోబర్ 9 మీడియా టుడే



సిద్దిపేట జిల్లా పద్మశాలి యువజన సంఘం పూర్తిస్థాయి జిల్లా కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు గాడిపల్లి అనూప్ తెలిపారు.తేదీ 11-10-2026 ఆదివారం వరకు ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పట్టణాలు మండలాలగ్రామాల నుండి పద్మశాలి యువతకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.సంఘ బలోపేతం యువత సమస్యల పరిష్కారం సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించేందుకు ఆసక్తి ఉన్న యువత దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జిల్లా నలుమూలల నుండి యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి కమిటీలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పందికుంట పల్లె దవాఖానకు తాళం!

మధ్యాహ్నానికే సిబ్బంది మాయం? వారంలో రెండు, మూడు రోజులు ఆసుపత్రి మూతపడుతోందని ఆరోపణలు

ప్రజారోగ్యంపై పర్యవేక్షణ ఏది? వైద్యశాఖ అధికారులు స్పందించేదెప్పుడు?

మల్లంపల్లి అక్టోబర్ 9 (మీడియా టుడే)



గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన పందికుంట పల్లె దవాఖాన పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రి మధ్యాహ్నం దాటిన తర్వాత తాళం వేసి కనిపిస్తోందని, వారంలో రెండు, మూడు రోజులు అసలు తెరవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.

వైద్యం కోసం వస్తే తాళమే దర్శనం!

గ్రామస్థాయిలోనే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పల్లె దవాఖానలను ఏర్పాటు చేసింది. అయితే పందికుంటలో మాత్రం నిర్దేశిత పని వేళల్లో వైద్య సేవలు అందుతున్నాయా? లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమయపాలన పాటిస్తున్నారా? గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అవసరమైన ఆరోగ్య సేవలు సక్రమంగా అందుతున్నాయా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

పర్యవేక్షణాధికారులు ఏం చేస్తున్నట్లు

సిబ్బంది హాజరు, ఆసుపత్రి పని వేళలు, వైద్య సేవల నిర్వహణను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉంటుంది. అయినప్పటికీ ఆసుపత్రి తరచూ మూతపడుతోందన్న ఆరోపణలు రావడం పర్యవేక్షణ తీరుపై అనుమానాలకు తావిస్తోంది. చిన్నపాటి అనారోగ్యానికి సైతం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడితే గ్రామీణ ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉంది.

క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలి

పందికుంట పల్లె దవాఖానపై వస్తున్న ఆరోపణలపై వైద్యశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రికార్డులు, విధుల నిర్వహణ, వైద్య సేవల వివరాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణల్లో వాస్తవాలు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ వైద్య సేవలు నిర్లక్ష్యానికి గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. లిపందికుంట పల్లె దవాఖాన పనితీరుపై వైద్యశాఖ ఉన్నతాధికారులు ఎప్పుడు స్పందిస్తారు? ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటారా?లి అన్నది వేచి చూడాలి.

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభం

విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి -సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 09




గణపురం రాష్ట్రంలోని విద్యార్థుల సంక్షేమం విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు.ఇందులో భాగంగా శుక్రవారం గణపురంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించి బతుకమ్మ వేడుకలను పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై ఏకాగ్రత, విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మధ్యాహ్న భోజన పథకం దోహదపడుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు దూరం కాకుండా, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు తోడ్పడతాయని తెలిపారు

ఆఫ్రికా అంతర్జాతీయ ఆర్ట్ పోటీల్లో మంథని చిన్నారుల ప్రతిభ

త్రీడీ ఆర్టిస్ట్ శివరామకృష్ణ శిక్షణలో 83 మందికి ప్రశంసా పత్రాలు

మంథని అక్టోబర్ 09 (మీడియా టుడే):



ఆఫ్రికాలో నిర్వహించిన అంతర్జాతీయ ఆర్ట్ పోటీల్లో ప్రముఖ త్రీడీ ఆర్టిస్ట్ సింగారపు శివరామకృష్ణ శిక్షణలో 83 మంది పాల్గొని అంతర్జాతీయ ప్రశంసా పత్రాలు సాధించారు. వీరిలో ఆయన కుమార్తె హిమానితో పాటు మంథనికి చెందిన 35 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. శివరామకృష్ణ స్థాపించిన ఎస్ఎస్ఆర్కే అకాడమీ, గ్లోబల్ ప్లాట్‌ఫామ్ ఫర్ ఆర్ట్స్ ద్వారా విద్యార్థులకు శిక్షణ అందించారు. 'యుద్ధం వద్దు.. శాంతి మాత్రమే కావాలి' అనే సందేశంతో రూపొందించిన చిత్రాలను పోటీ నిర్వాహకులకు పంపించారు. మంథనిలోని కాకతీయ, కృష్ణవేణి పాఠశాలల విద్యార్థులతో పాటు వివిధ రాష్ట్రాలు, అమెరికా, దుబాయ్, కువైట్, యూకే, స్వీడన్ తదితర ప్రాంతాలకు చెందిన చిన్నారులు, పెద్దలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల నిర్వహణలో సహకరించిన నాజీ బెనాజీకి శివరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశాలు కల్పించి, ప్రపంచస్థాయిలో వారి కళా నైపుణ్యాన్ని పరిచయం చేయడమే తన లక్ష్యమని శివరామకృష్ణ పేర్కొన్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులు అభినందించారు.

ఈనెల 13న జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు పర్యటన

జాటోత్ హుస్సేన్ నాయక్

భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే అక్టోబర్ 9:



జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఈ నెల 13వ తేదీన జిల్లాలో పర్యటించనున్నందున అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.శుక్రవారం అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన వివరాల కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమాచారాన్ని సిద్ధం చేయాలన్నారు.అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని వీలైనంత త్వరగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి సమర్పించాలని ఆదేశించారు. వివిధ శాఖల నుంచి అందిన సమాచారాన్ని క్రోడీకరించి, జిల్లా స్థాయి సమగ్ర నివేదికను రూపొందించాలని గిరిజన సంక్షేమశాఖ అధికారిని ఆదేశించారు.ఎన్‌సీఎస్టీ సభ్యుల పర్యటనకు సంబంధించిన అంశం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, అధికారులు అత్యవసరంగా పరిగణించి నిర్ణీత సమయంలో సమాచారాన్ని అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, ఎఎస్పి నరేశ్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్లో ఘనంగా 'ముందస్తు బతుకమ్మ సంబరాలు'

మర్కుక్, అక్టోబర్ 9, మీడియా టుడే



?తెలంగాణ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 'ముందస్తు బతుకమ్మ పండుగ'ను అత్యంత వైభవంగా, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా రంగురంగుల పూలతో, విద్యార్థుల కోలాటాలు, ఆటపాటలతో పండుగ వాతావరణం సంతరించుకుంది.?ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటేశం మాట్లాడుతూ... "భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా, కేవలం పువ్వులనే దైవంగా భావించి పూజించే ఏకైక విశిష్ట పండుగ బతుకమ్మ. ఇటువంటి అరుదైన సంస్కృతి సాంప్రదాయాలు తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే పరిమితం కావడం మనందరికీ గర్వకారణం. నేటి తరం విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాలు మరియు ప్రకృతి ప్రాధాన్యతను తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. విద్యార్థులు ఎంతో సృజనాత్మకతతో, అందంగా పేర్చిన బతుకమ్మలను, వారి సాంస్కృతిక ఆటపాటలను చూసి ఆయన విద్యార్థులను అభినందించారు.?ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ కోలాటం ఆడారు.?ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీవిద్య, కృష్ణవేణి, సుజాత, ఓంకార్, రాధాకృష్ణ, భూపతిరెడ్డి, ప్రత్యూష,తుమ్మ కుమార్, సంధ్యారాణి, సంతోష్ కుమారి, విజయ కుమారి, శ్రీకాంత్, అనూష, సంధ్య, రమ్య, ప్రియాంకల, రేణుక, స్వప్న ,భవాని ,ఆర్ మౌనిక, డి మౌనిక, ధనలక్ష్మి తో పాటు ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.?ప్రధానోపాధ్యాయులు

విద్యార్థులకు షూ, బెల్టులు, సాక్సులు పంపిణీ

మర్కుక్ అక్టోబర్ 09మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన షూ బెల్టులు సాక్సులను అందజేశారు. అలాగే గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి సహకారంతో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటరమణ, మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కాసుల గోవర్ధన్ రెడ్డి, ఏపీసీ చైర్మన్ నాగమణి, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కనకయ్య, వార్డు సభ్యులు రాము శ్రీను వెంకటేష్ పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ. బాలకిషన్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేయడం పట్ల పాఠశాల వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయి.విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు క్రీడల్లోనూ వారు రాణించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి: సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి

మర్కుక్, అక్టోబర్, 09 మీడియా టుడే



ఎర్రవల్లి: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రవల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన బూట్లు, సాక్సులు, బెల్టులను ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా నర్సరీ స్థాయి నుంచే ఆంగ్ల మాధ్యమ విద్యను అందించే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, కనకారావు నాయకులు ఎర్రవల్లి బిక్షపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్పీ అదేశాలతో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు

మల్లంపల్లిలో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించిన ఎస్సై చంద్ర శేఖర్

మల్లంపల్లి మండల ప్రతినిధి అక్టోబర్ 9 (మీడియా టుడే)



మల్లంపల్లి మండలం శ్రీనగర్ క్రాస్ వద్ద జాతీయ రహదారిపై ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు పోలీసులు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఆదేశాలతో ఇసుక లారీల అతివేగం,డ్రైవర్ల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయడం లో భాగంగా ముమ్మర తనిఖీలు చేపట్టామని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.మల్లంపల్లి శ్రీనగర్ ప్రధాన రహదారిపై వెళ్తున్న ఇసుక లారీలను ఆపి తనిఖీ చేశారు.స్పీడ్ లిమిట్ దాటి వెళ్తున్న లారీలను గుర్తించి కేసులు నమోదు చేయడంతో పాటు,కొంతమంది లారీ డ్రైవర్లు మద్యం సేవించి,అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రజల ప్రాణాలకు ఆటంకం కలిగేలా ప్రవర్తిస్తున్న తీర్పు అడ్డుకట్ట వేసే ఉద్దేశంలో భాగంలోనే వాహణ తనిఖీలు చేపట్టామని తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ఇసుక లారీల అతివేగమేనని,ఇకపై స్పీడ్ లిమిట్ దాటితే లారీలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.లారీలకు తప్పనిసరిగా స్పీడ్ లాక్ ఉండాలని, డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.ప్రతిరోజూ తనిఖీలు కొనసాగుతాయని, ప్రజల భద్రతే తమ లక్ష్యమని ఎస్ ఐ చంద్ర శేఖర్ తెలిపారు.

ప్రొహిబిషన్ మరియుఎక్సైజ్ స్టేషన్, పాలకుర్తి సిబ్బంది ఆకస్మిక తనిఖీలు



జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే అక్టోబర్ 09:

కొడకండ్ల గ్రామానికి చెందిన బొమ్మెర బోయిన యాకయ్య తండ్రి సోమయ్య వయస్సు(43) కులం బిసి వృత్తి కిరాణం షాపు, కొడకండ్ల గ్రామానికి చెందిన వ్యక్తి నిర్వహిస్తున్న కిరాణం దుకాణంలో అనుమానాస్పదంగా ఉన్న 160 కేజీల బెల్లం మరియు 20 కేజీల పటికను స్వాధీనం చేసుకున్నారు. విచారించగా, అధిక లాభాల కోసం వరంగల్ నుండి బెల్లం మరియు పటికను తెప్పించి, ఎక్కువ ధరకు అమ్ముతూ గుడుంబా తయారీకి సహకరిస్తున్నట్లు ఒప్పుకోవడం జరిగింది.అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ తనిఖీ లో సి.ఐ. బాలాజీ నాయక్,ఎస్.ఐ. అఖిల్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ వీరయ్య,కానిస్టేబుల్స్ నాగరాజు, సురేష్, కరుణాకర్, నాగమ్మ పాల్గొన్నారు.

బియ్యం, అవాలతో బతుకమ్మను చిత్రించిన రామకోటి రామరాజు

30 ఏళ్ల కళా ప్రస్థానంలో మరో అద్భుత సృష్టి

తెలంగాణ ఆడపడుచులకు అంకితమిచ్చిన రామకోటి

గజ్వేల్ అక్టోబర్ 09మీడియా టూ డే



పండుగలు పర్వదినాలను పురస్కరించుకుని గత 30 సంవత్సరాలుగా వివిధ రకాల వినూత్న చిత్రాలను రూపొందిస్తూ ప్రజలకు సందేశాలు అందిస్తున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ మరో సరికొత్త కళా ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. బతుకమ్మ పండుగ ప్రారంభం సందర్భంగా వంటింట్లో ఉపయోగించే బియ్యం ఆవాలను ఉపయోగించి శుక్రవారం నాడు అత్య అద్భుతంగా బతుకమ్మ చిత్రాన్ని రూపొందించి తెలంగాణ ఆడపడుచులకు అంకితం చేశారు. సాంప్రదాయ కళకు వినూత్న ఆలోచనను జోడిస్తూ బియ్యం ఆవాలతోనే బతుకమ్మ ఆకృతిని కళాత్మకంగా తీర్చిదిద్దడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ సాధారణంగా దేవతలను పూలతో పూజిస్తారు, కానీ పూలనే దేవతగా పూజించే గొప్ప సంస్కృతి బతుకమ్మదే అన్నారు. ఇది తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రకృతితో మనిషికి ఉన్న అవినాభావ సంబంధానికి ప్రతీక. గత 30 సంవత్సరాలుగా వివిధ వస్తువులతో వినూత్న చిత్రాలను రూపొందిస్తూ సామాజిక ఆధ్యాత్మిక సందేశాలను అందిస్తున్నామని సంప్రదాయాన్ని కాపాడుతూ సృజనాత్మకతను ప్రోత్సహించడమే మా లక్ష్యం అని రామకోటి రామరాజు అన్నారు.

దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు హరీశ్‌రావుకు ఆహ్వానం

సిద్దిపేటలో మాజీ మంత్రిని కలిసిన సూర్యవంశ ఆరెకటిక సంఘం సభ్యులు

గజ్వేల్ అక్టోబర్ 09 మీడియా టూ డే



గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో సూర్యవంశ ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ సంఘం సభ్యులు శుక్రవారం సిద్దిపేటలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్సవాల వివరాలను ఆయనకు తెలియజేసి,ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్కార్ పద్మబాయి నర్సింగ్‌రావు,మాజీ కౌన్సిలర్ కళ్యాణ్కార్ శ్రీనివాస్‌తో పాటు సూర్యవంశ ఆరెకటిక సంఘం సభ్యులు జమాల్‌పూర్ విఠల్, కళ్యాణ్కార్ మహేష్, జమాల్‌పూర్ ప్రదీప్, సాయి మహేష్,ఎర్రవాడ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి పండుగ కానుకలు

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,చెన్నారావుపేట, అక్టోబర్ 09



బతుకమ్మ, విజయదశమి పండుగలను పురస్కరించుకుని పాత ముగ్దంపురం గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉపసర్పంచ్ అల్వాల శ్రీనివాస్ నూతన వస్త్రాలను అందజేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రావణి కుమారితో పాటు సిబ్బందికి వస్త్రాలు అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పాలనలో సిబ్బంది సేవలు కీలకమని, సమన్వయంతో పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొయ్యల స్వప్న భాస్కర్, నాంపెల్లి సంపత్, కాట్టూరి లక్ష్మణ చారి, ధోనికల భార్గవ్, జన్ను రమేష్, మదాసి అనిత, షేక్ ఆశీనా, పంచాయతీ సిబ్బంది కల్వచర్ల సాంబయ్య, నాంపెల్లి కుమారస్వామి, నాంపెల్లి ఐలుమల్లు, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు రూ.లక్ష ప్రమాద బీమా

నేతాజీ సర్వీస్ టీమ్ వినూత్న ముందడుగు

పుట్టినరోజున 27వసారి రక్తదానం చేసిన సంస్థ అధ్యక్షుడు మొగసాని శంకర్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్,అక్టోబర్ 09

అత్యవసర సమయాల్లో రక్తం అందక ఏ ఒక్కరి ప్రాణం కూడా ప్రమాదంలో పడకూడదనే సంకల్పంతో నేతాజీ సర్వీస్ టీమ్ మరో వినూత్న సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్వచ్ఛంద రక్తదాతలను ప్రోత్సహించడంతోపాటు వారి సేవలకు భరోసా కల్పించే ఉద్దేశంతో, సంస్థ ద్వారా రక్తదానం చేసే అర్హులైన దాతలకు ఏడాది పాటు రూ.లక్ష ప్రమాద బీమా సదుపాయం కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రమాద బీమా ప్రయోజనాలు సంబంధిత పాలసీ నిబంధనలకు లోబడి వర్తిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

రక్తదానమే లక్ష్యంగా సామాజిక సేవ

2013లో నేతాజీ సర్వీస్ టీమ్‌ను స్థాపించిన సంస్థ అధ్యక్షుడు మొగసాని శంకర్ అప్పటి నుంచి రక్తదానంతోపాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. రక్తం అవసరమైన వారికి సకాలంలో అందించేందుకు రక్తదాతలను సమన్వయం చేస్తూ ఇప్పటివరకు 5,000 మందికి పైగా రక్తం అందేలా సహకరించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

రక్తం కోసం ఆసుపత్రుల్లో ఇబ్బందులు పడుతున్న రోగులకు అండగా నిలవడం, అత్యవసర సమయాల్లో రక్తదాతలను అందుబాటులోకి తీసుకురావడం వంటి కార్యక్రమాల ద్వారా సంస్థ తన సేవలను కొనసాగిస్తోంది. రక్తదాతలకు ప్రమాద బీమా సదుపాయం కల్పించాలనే ఆలోచనతో ముందుకు రావడం స్వచ్ఛంద రక్తదానాన్ని మరింత ప్రోత్సహించే ప్రయత్నంగా నిలుస్తోంది.

పుట్టినరోజున 27వసారి రక్తదానం

తన పుట్టినరోజును పురస్కరించుకుని మొగసాని శంకర్ వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రి రక్తనిధి కేంద్రంలో 27వసారి ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంతో జరుపుకోవడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ఇతర వైద్య అవసరాల సమయంలో రక్తం ఎంతో కీలకమని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానంపై అపోహలను వీడి, ప్రాణాలను కాపాడే ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

విద్య, వైద్యం, పేదలకు సేవ

రక్తదాన కార్యక్రమాలకే పరిమితం కాకుండా నేతాజీ సర్వీస్ టీమ్ సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతి కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గిరిజన ప్రాంతాల్లో విద్యపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యా సామగ్రిని అందించడం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలను చేపడుతోంది.సేవాభావంతో యువత ముందుకు వస్తే సమాజంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపవచ్చని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తం అవసరమైన సమయంలో దాతలు అందుబాటులో ఉండేలా సమన్వయం చేయడం, యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

బీమా పాలసీ ఆవిష్కరణ

నేతాజీ సర్వీస్ టీమ్ చేపట్టిన రక్తదాతల ప్రమాద బీమా కార్యక్రమానికి సంబంధించిన పాలసీని ఎంజీఎం ఆసుపత్రి రక్తనిధి కేంద్రం ఇన్‌చార్జి సంయుక్త ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె రక్తదాన ప్రాధాన్యతను వివరించడంతోపాటు, రక్తదాతలను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాల అవసరాన్ని ప్రస్తావించారు.నేతాజీ సర్వీస్ టీమ్ కార్యదర్శి బరుపటి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. రక్తదాతలను ప్రోత్సహించడంతోపాటు వారికి ప్రమాద బీమా సదుపాయం కల్పించే ప్రయత్నం అభినందనీయమన్నారు. రక్తదానం పట్ల యువతలో మరింత అవగాహన పెంచేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.సంస్థ ఉపాధ్యక్షుడు చెల్పూరి హరీష్ మాట్లాడుతూ.. రక్తం కొరత కారణంగా రోగులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా రక్తదాతల వివరాలను సమన్వయం చేస్తూ సేవలందిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిట్ల శివ, మండ సాయి, విజయ్, పవర్ శివాజీ, రక్తనిధి కేంద్ర సిబ్బంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.“రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి” అనే నినాదంతో ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందిస్తూ, రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్వీకరించేలా కృషి చేస్తామని నేతాజీ సర్వీస్ టీమ్ ప్రతినిధులు బరుపటి అనిల్ కుమార్, చెల్పూరి హరీష్ తెలిపారు.

సంఘం ఐక్యతకు వనభోజనాలు దోహదం



అనంతగిరి అక్టోబర్ 9 మీడియా టుడే –:

ఖానాపురం: గ్రామంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ర్యాలీగా తరలివెళ్లి ఆటపాటలతో సందడి చేశారు. సంఘం అధ్యక్షుడు కొలిచలం వెంకటేశ్వర్లు (చిన్ని) మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు సంఘ సభ్యుల మధ్య ఐక్యత, ఆత్మీయతను పెంపొందిస్తాయని తెలిపారు. అందరూ కలిసిమెలిసి ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్



మర్కుక్ అక్టోబర్ 09 మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ప్రధాన ఉపాధ్యాయుడు లతీ సైదా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్ హాజరయ్యారు .పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు.విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడి సందడి చేశారు.బతుకమ్మ పండుగ విశిష్టత,తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లతీ సైదా,ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు.పండుగల ద్వారా విద్యార్థుల్లో సంస్కృతిపై మమకారం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్‌గా రేండ్ల సంతోష్ పటేల్



ములుగు అక్టోబర్ 9 (మీడియా టుడే):

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్‌గా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన రేండ్ల సంతోష్ పటేల్ నియమితులయ్యారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆయన చేసిన క్రియాశీల సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు రాష్ట్ర చైర్మన్ గుడిమల్ల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ పటేల్ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, బాధ్యతాయుతంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుడికాల భాస్కర్, జినుకల లక్ష్మణరావు పటేల్, వ్యాసబట్టు మధుసూదన్ రాజు, పంచగిరి రమేష్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి వివేకానంద హైస్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ పాటలు, ఆటలతో సందడిగా వేడుకలు



మల్లంపల్లి మండల ప్రతినిధి అక్టోబర్ 9 (మీడియా టుడే)

ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.పాఠశాల కరస్పాండెంట్ కొమ్మెర సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రేమలత విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ములుగులో జూనియర్ డాక్టర్ల నిరసన

పెండింగ్ స్టైఫండ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

అక్టోబర్ 14లోగా పరిష్కరించకపోతే డీఎంఈ కార్యాలయం వద్ద ఆందోళన



ములుగు, అక్టోబర్ 9 (మీడియా టుడే):

పెండింగ్ స్టైఫండ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద జూనియర్ డాక్టర్లు నిరసన చేపట్టారు. నెలకు చెల్లించాల్సిన రూ.29,792కు బదులుగా కేవలం రూ.5,000 మాత్రమే ఇస్తున్నారని, ఆ మొత్తాన్ని కూడా సక్రమంగా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.బకాయిలు పేరుకుపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అక్టోబర్ 14లోగా పెండింగ్ స్టైఫండ్ సమస్యను పరిష్కరించి, పూర్తి మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. గడువులోగా ప్రభుత్వం స్పందించకపోతే వైద్య విద్యా సంచాలకుల (డీఎంఈ) కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని జూనియర్ డాక్టర్లు కోరారు.

దేవనగర్‌లో ఉపాధి పనుల వద్ద బతుకమ్మ సంబరాలు

కోలాటాలు, ఆటపాటలతో సందడిగా వేడుకలు



మల్లంపల్లి మండల ప్రతినిధి అక్టోబర్ 9 (మీడియా టుడే)

దేవనగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎదీ+–ూవీ+ పథకం కింద పనులు జరుగుతున్న ప్రదేశంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మ ఆటలు, కోలాటాలతో సందడి చేస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పారు. పనిప్రదేశంలో పండుగ వాతావరణం నెలకొనగా, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవనగర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి, ఎదీ+–ూవీ+ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీసీ ఉద్యమ నేత గుజ్జ సత్యంకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలి

బీసీ హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం.. విద్యా, వైద్య రంగాల్లో రెండు దశాబ్దాల సేవలు

తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో డిమాండ్

ములుగు, అక్టోబర్ 9 (మీడియా టుడే):

బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ, విద్యా, వైద్య రంగాల్లో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న బీసీ ఉద్యమ నేత గుజ్జ సత్యం (గుజ్జ సత్యనారాయణ)కు తెలంగాణ శాసనమండలిలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా, బీసీ జేఏసీ రాష్ట్ర సమన్వయకర్తగా గుజ్జ సత్యం బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, కులగణన, విద్యా, ఉద్యోగ అవకాశాలు, రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల వంటి అంశాలపై పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించడంతో పాటు హోమియోపతి వైద్య సేవల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు.పద్మశాలి, చేనేత వర్గాల సమస్యల పరిష్కారం, సంప్రదాయ వృత్తుల పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషిని గుర్తించాలని శ్రీకాంత్ గౌడ్ కోరారు. బీసీల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్న గుజ్జ సత్యంకు శాసనమండలిలో ప్రాతినిధ్యం కల్పిస్తే బీసీల సమస్యలను చట్టసభలో మరింత బలంగా వినిపించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుజ్జ సత్యం సేవలను పరిగణనలోకి తీసుకుని, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవికి ఆయన పేరును సిఫారసు చేయాలని తోటకూరి శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి చేశారు

భూభారతి భూ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా నాగారం గ్రామం ఎంపిక

భూ హద్దుల నిర్ధారణ.. భూ రికార్డుల సరిచూడటంపై రైతులకు అవగాహన

భూ సమస్యల పరిష్కారానికి సర్వే కీలకం

పిట్టల క్రాంతి కుమార్

మీడియా టుడే సిద్దిపేట జిల్లా



భూభారతి భూ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా హుస్నాబాద్ మండలంలోని నాగారం గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామంలో రైతులకు భూభారతి భూ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇజ్జగిరి సంపత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా భూ సర్వే ప్రాముఖ్యత, భూముల హద్దుల నిర్ధారణ, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, రెవెన్యూ రికార్డుల పరిశీలన వంటి అంశాలపై రైతులకు వివరించారు. భూములకు సంబంధించిన రికార్డుల్లో ఏవైనా తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించుకోవాలని, భూమి హక్కులకు సంబంధించిన పత్రాలను భద్రపరుచుకోవాలని సూచించారు. సర్వే సమయంలో రైతులు తమ భూముల వివరాలను అధికారులకు స్పష్టంగా తెలియజేయాలని, భూ హద్దులకు సంబంధించి సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని వివరించారు. భూముల వివరాల్లో పారదర్శకత పెంపొందించడం, భూ రికార్డుల్లోని వ్యత్యాసాలను గుర్తించడం, భవిష్యత్తులో భూ వివాదాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలకు తోడ్పడటమే భూ సర్వే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా నాగారం గ్రామం ఎంపిక కావడంతో సర్వే ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు భూభారతి భూ సర్వే విధానంపై అవగాహన కల్పించారు.

బీసీ ఉద్యమ నేత గుజ్జ సత్యంకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలి

బీసీ హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం.. విద్యా, వైద్య రంగాల్లో రెండు దశాబ్దాల సేవలు

తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో డిమాండ్


ములుగు, అక్టోబర్ 9 (మీడియా టుడే):



బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ, విద్యా, వైద్య రంగాల్లో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న బీసీ ఉద్యమ నేత గుజ్జ సత్యం (గుజ్జ సత్యనారాయణ)కు తెలంగాణ శాసనమండలిలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా, బీసీ జేఏసీ రాష్ట్ర సమన్వయకర్తగా గుజ్జ సత్యం బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, కులగణన, విద్యా, ఉద్యోగ అవకాశాలు, రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల వంటి అంశాలపై పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించడంతో పాటు హోమియోపతి వైద్య సేవల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు.పద్మశాలి, చేనేత వర్గాల సమస్యల పరిష్కారం, సంప్రదాయ వృత్తుల పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషిని గుర్తించాలని శ్రీకాంత్ గౌడ్ కోరారు. బీసీల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్న గుజ్జ సత్యంకు శాసనమండలిలో ప్రాతినిధ్యం కల్పిస్తే బీసీల సమస్యలను చట్టసభలో మరింత బలంగా వినిపించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుజ్జ సత్యం సేవలను పరిగణనలోకి తీసుకుని, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవికి ఆయన పేరును సిఫారసు చేయాలని తోటకూరి శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

ఎక్సలెంట్ భాషా హైస్కూల్లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

- బయ్యారం క్రాస్ రోడ్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



పినపాక అక్టోంబర్ 09(మీడియా టుడే)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ భాషా హైస్కూల్ నందు శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాన్ని ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. రకరకాల పూలను కోసి తెచ్చి ‘బతుకు అమ్మ’ అని పూలను దైవంగా పూజించడమే బతుకమ్మ పండుగ అని అన్నారు. ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు.అనంతరం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు తీసుకొచ్చిన తంగేడు, తామర, బంతి మొదలగు పూలను ఒకచోట చేర్చి ఉపాధ్యాయినులు బంగారు బతుకమ్మను అందంగా పేర్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి బతుకమ్మల చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేశారు. డీజే పాటలతో పాఠశాల వాతావరణం కోలాహలంగా మారి పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్, డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్, ముక్కు సరసారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపల్ అంకం సురేష్, ఉపాధ్యాయినీ, పాల్గొన్నారు.

రాజకీయాల్లో యువత ముందంజలో ఉండాలి

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హర్ష్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, చెన్నారావు పేట, అక్టోబర్ 09

రాజకీయాల్లో యువకులు ముందుండాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ అన్నారు...యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ఆధ్వర్యంలో ఎల్లాయ గూడెం గ్రామంలో ఈ రోజు యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ రానున్న రోజుల్లో యువత రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు.యువత హక్కుల కోసం పోరాడాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేయాలని గ్రామాల అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవాలని యువ నాయకత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ కమిటీ 1)అధ్యక్షులు..బొమ్మరబోయిన కుమారస్వామి 2)ఉపాధ్యక్షులు..గుర్రాల వీరేష్ 3)ప్రధాన కార్యదర్శి...భాషబోయిన మహేష్ 4)సోషల్ మీడియా....మంచాల అమరేష్ గా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ జినుకల కనుకమల్లు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భాషబోయిన రమేష్ ఉప సర్పంచ్ పానిగంటి కొమురయ్య మాజీ ఎంపీటీసీ భాషబోయిన వెంకన్న మంచాల సదయ్య వార్డ్ మెంబర్ ఎదురబోయిన భద్రయ్య భాషబోయిన బిక్షపతి కర్రె రాజకుమార్ బత్తిని వీరన్న పానిగంటి ప్రభాకర్ పుటికల రాజు భాషబోయిన మహేందర్ నూకల ముత్తయ్య టేకుల బాబు భాషబోయిన జనార్దన్ కర్రె శ్రీను పోతరాజు దిలీప్ భాషబోయిన జైహింద్ భాషపాక అర్జున్ అరకాల భరత్ తదితరులు పాల్గొన్నారు..

మంచినీళ్లపల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

పూల బతుకమ్మలతో విద్యార్థుల సందడి.. తెలంగాణ సంస్కృతిపై అవగాహన

మల్లంపల్లి, అక్టోబర్ 9 (మీడియా టుడే):

మల్లంపల్లి మండలం మంచినీళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బాలికలు, బాలురు సంప్రదాయ ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దాని ప్రాముఖ్యతను వివరించారు. పూల పండుగగా పేరొందిన బతుకమ్మ మహిళల ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దిలీప్ వి., ఉమాశంకర్, అంగన్‌వాడీ టీచర్ రజిత పాల్గొన్నారు.